WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం


# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
మంగళవారం, 18 ఫిబ్రవరి
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 38
పేజీలు: 08 | వెల: రూ.2:00



## కుల సంఘాలకు హైకోర్టు షాక్

ఆయా భూముల్లో నిర్మాణాలకు బ్రేక్

మధ్యంతర ఉత్తర్వులు జారీచేసిన ధర్మాసనం

హైదరాబాద్,ఫిబ్రవరి17(సాక్ష్యం): కెసిఆర్ హయాంలో వివిధ కులసంఘాలకు కేటాయించిన భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లిలో కమ్మ, వెలమ, విశ్వబలిజ

మిగతా 2 లో..



## చైనాను శత్రుదేశంగా చూడరాదన్న శామ్ పిట్రోడా

శామ్ వ్యాఖ్యలతో కాంగ్రెస్‌లో తీవ్ర కలకలం

బిజెపి నుంచి విమర్శల పరంపర

కాంగ్రెస్‌కు సంబంధం లేదన్న జైరామ్ రమేశ్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి17(సాక్ష్యం): చైనా మనకు శత్రువు కాదు' అన్న పార్టీ సీనియర్ నేత శామ్ పిట్రోడా వ్యాఖ్యతో తమకు సంబంధం లేదని కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసింది. పిట్రోడా అభిప్రాయాలు పార్టీ వైఖరిని ప్రతిబింబించవని కాంగ్రెస్

మిగతా 2 లో..



# ఇసుక అక్రమ దందాపై కఠినచర్యలు

## అక్రమార్కులపై చర్యలకు ఆదేశం

- ఇసుక అక్రమాలపై సీఎం రేవంత్ సమీక్ష
- వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు
- క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించాలి
- ప్రణాళికంగా నీటిని విడుదల చేయాలి
- అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు

హైదరాబాద్,ఫిబ్రవరి17(సాక్ష్యం): ఇసుక అక్రమ రవాణాపై కొరడా ఝుళిపించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అక్రమార్కులను వదిలేది లేదని హెచ్చరించారు. అక్రమదందాకు పాల్పడుతున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశంచారు. సోమవారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, ఈ సమస్యపై సమగ్రంగా చర్చించారు. అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అణచివేయాలని సంబంధిత శాఖల అధికారులను సీఎం ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లకు ఉచితంగా ఇసుక సరఫరా అందించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందుకు తగినంత ఇసుక కావాంటే ముందుగా అక్రమార్కులపై కొరడా ఝుళిపించాలని సీఎం సూచించారు. ఇదిలా ఉ ండగా ఇందిరమ్మ పథకం కింద లబ్దిదారులకు

మిగతా 2 లో..

ఇసుక అక్రమ రవాణాపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుకను అక్రమంగా రవాణా చేసే వారిపై ఉక్కుపాదం మోపాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు ఇసుక రీచ్‌లను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టకుండా చూడాలని సూచించారు. ఓవర్ లోడ్, అక్రమ రవాణాపై విజిలెన్స్ దాడులు చేపట్టాలన్నారు. కాగా, ఇందిరమ్మ ఇళ్లకు ఇసుకను ఉ చితంగా సరఫరా చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే.

## కొత్త రేషన్‌కార్డుల జారీకి సీఎం ఆదేశం

ఎన్నికల కోడ్ అమల్లో లేని జిల్లాల్లో సత్వర చర్యలు

అధికారులతో సమీక్షించిన సీఎం రేవంత్

హైదరాబాద్,ఫిబ్రవరి17(సాక్ష్యం): ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోలేని జిల్లాలో వెంటనే కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని అధికారులను సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సోమవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో పౌరసరఫరాల శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. రేషన్ కార్డులపై సన్న బియ్యం పంపిణీ, కొత్త కార్డుల జారీపై అధికారులతో చర్చించారు. అలాగే.. ప్రభుత్వం జారీ చేయనున్న కొత్త రేషన్ కార్డులకు సంబంధించి పలు డిజైన్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అర్హులందరికి రేషన్ కార్డులు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. అలాగే.. వచ్చే ఉగాది నుంచి రేషన్ కార్డులపై సన్న బియ్యం పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఒకసారి రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీమళ్లీ దరఖాస్తు చేసుకోవద్దని.. ఈ మేరకు ప్రజలకు అవగాహన కల్పించాలని

మిగతా 2 లో..

## నీ వారసత్వానికి అర్హులుగా ఉంటానికి ప్రతిక్షణం

# కృషిచేస్తా

కారణజన్ముడు కేసీఆర్ కొడుకుగా పుట్టడం నా అదృష్టం

కేసీఆర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్

కేసీఆర్ అంటే ఉద్వేగం.. ఉద్రేకం

తెలంగాణ స్వాభిమానమని హరీశ్‌రావు ట్వీట్

కేసీఆర్‌కు మాజీ మంత్రి హరీశ్‌రావు జన్మదిన శుభాకాంక్షలు

కేసీఆర్‌కు సీఎం రేవంత్ పుట్టినరోజు శుభాకాంక్షలు

హైదరాబాద్,ఫిబ్రవరి17(సాక్ష్యం): మీ వారసత్వానికి అర్హులుగా ఉంటానికి ప్రతీ క్షణం కృషిచేస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మాజీ సీఎం కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ట్వీటర్‌లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు

మిగతా 3 లో..



## ఎటుచూసినా జనసంద్రం

ప్రారంభమైన పెద్దగట్టు జాతర

సూర్యాపేట,ఫిబ్రవరి17(సాక్ష్యం): శ్రీ లింగమంతులస్వామి (పెద్దగట్టు) జాతర ప్రారంభమైంది. ఆదివారం అర్ధరాత్రి దేవరపెట్టె చేరుకోవడంతో దురాజ్ పల్లి పెద్దగట్టు జాతర ప్రారంభమైంది. 'ఓ లింగ ఓ లింగా' నామస్మరణతో

మిగతా 2 లో..



## ఢిల్లీ పరిసరాల్లో స్వల్ప ప్రకంపనలు

రిక్టర్ స్కేల్ పై భూకంపం తీవ్రత 4.0 గా నమోదు

అప్రమత్తంగా ఉండాలని ప్రధాని మోడీ హెచ్చరిక

న్యూఢిల్లీ,ఫిబ్రవరి17(సాక్ష్యం): దేశ రాజధాని న్యూఢిల్లీతో పాటు పలు పరిసర ప్రాంతాల్లో సోమవారం భూకంపం సంభవించింది. తెల్లవారుజామున 5.30 గంటల ప్రాంతంలో ప్రకంపనలు చోటుచేసుకోవడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. తెల్లవారుజాము కొద్ది సెకన్ల పాటు భూమి కంపించింది. దీంతో భయాందోళనలకు గురైన ప్రజలు భయంతో రోడ్లపైకి పరుగులు తీశారు. రిక్టర్ స్కేల్ పై భూకంపం

మిగతా 3 లో..



# కొత్త సీఈసీగా జ్ఞానేష్ కుమార్?

కొత్త సీఈసీ ఎంపికపై ప్రధాని అధ్యక్షతన కమిటీ భేటీ

రాష్ట్రపతికి పేరును సిఫారసు చేసిన ప్రభుత్వం

సమావేశం వాయిదాకు కాంగ్రెస్ పట్టు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి17(సాక్ష్యం): కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ గా జ్ఞానేశ్వర్ నియామకం ఖరారైనట్లు సమాచారం. ప్రస్తుత సిఇసి రాజీవ్ కుమార్ పదవి కాలం మంగళవారంతో ముగియనుంది. ఈ నేపథ్యంలో కొత్త సీఈసీని ఎంపిక చేసేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. కొత్త సీఈసీగా జ్ఞానేష్ కుమార్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ పదవి కోసం కేంద్రం ఓ జాబితాను సిద్ధం చేయగా.. అందులో జ్ఞానేష్ కుమార్ పేరు ముందు ఉ న్నట్లు తెలుస్తోంది. 1988 బ్యాచ్‌కి చెందిన కేరళ కేడర్ ఐఏఎస్ అధికారి అయిన ఈ జ్ఞానేష్ కుమార్ వయస్సు 61 సంవత్సరాలు. సిఇసి ఎంపికపై ప్రధాని మోదీ నేతృత్వంలో న్నత స్థాయి కమిటీ భేటీ నిర్వహించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, విపక్ష నేత రాహుల్ గాంధీలు పాల్గొన్న ఈ సమావేశంలో తదుపరి సీఈసీ పేరును ఎంపిక చేసి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు సిఫార్సు



చేసినట్లు సమాచారం. రాష్ట్రపతి ఆమోదం తరవాత కొత్త సీఈసీకి సంబంధించి ఓ ప్రకటన వెలువడే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుత సీఈసీ రాజీవ్ కుమార్ పదవీకాలం ఫిబ్రవరి 18తో ముగియనుండడంతో ఎంపిక కమిటీ సమావేశమైంది. అయితే కొత్త సీఈసీ ఎంపికను వాయిదా వేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. సీఈసీ ఎంపిక పక్రియను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను ఫిబ్రవరి 19న సుప్రీం కోర్టు విచారించనున్నందున దీన్ని వాయిదా వేయాలని కాంగ్రెస్ నేత అభిషేక్ మనుసింఘ్వీ కోరారు. సీఈసీ సెలక్షన్ కమిటీ మార్గదర్శకాల్లో కొన్ని సవరణలతో ప్రభుత్వం నియంత్రణ కోరుకుంటున్న విషయం అర్థమవుతోందన్నారు. అయితే, ఈ భేటీకి రాహుల్ గాంధీ హాజరయ్యారని చెప్పినప్పటికీ.. అందులో ఏం మాట్లాడారనే విషయాన్ని మాత్రం సింఘ్వీ వెల్లడించలేదు.

## పదేళ్లల్లో రూ.10 లక్షల కోట్లు ఖర్చు చేశాం

కేంద్రం నుంచి భారీగా తెలంగాణకు నిధులు

రైల్వే ప్రాజెక్టులతోపాటు విభజన హామీలు నేరవేర్చాం

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,ఫిబ్రవరి17(సాక్ష్యం): కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం రూ. 10 లక్షల కోట్లు ఖర్చు చేసిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించారు. రైల్వే ప్రాజెక్టులతోపాటు విభజన హామీలు నిలబెట్టుకున్నట్లు వెల్లడించారు.

మిగతా 2 లో..

## డోజ్ నివేదిక పూర్తిగా అబద్ధం

అలాంటిదేదీ ఎన్నికల సంఘం కుదుర్చుకోలేదు

మాజీ మాజీ సీఈసీ ఖురేషి స్పస్టీకరణ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి17(సాక్ష్యం): భారత్ ఎన్నికల్లో అమెరికా జోక్యం ఉందన్న వార్తలను మాజీ సిఇసి ఖురేషి తోసిపుచ్చారు. భారత్‌లో ఓటింగ్ పెంచేందుకు ఉద్దేశించిన నిధులను నిలిపివేస్తున్నట్లు అమెరికాకు చెందిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిసెన్సీ డోజ్ సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసింది. అమెరికా వివిధ దేశాలకు, సంస్థలకు అందిస్తున్న 486 మిలియన్

మిగతా 2 లో..

## ఎక్కువ రోజులు రేవంత్ రెడ్డి సీఎం కుర్చీలో

# ఉండడు

కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందో ఊడుతుందో తెలియదు

కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు

కులగణన కొరివితో తలగోక్కున్న కాంగ్రెస్

ముస్లింలను తొలగిస్తేనే బీజేపీ ఆమోదిస్తుంది

కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టీకరణ



హైదరాబాద్,ఫిబ్రవరి17(సాక్ష్యం): కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ రోజులు అధికారంలో ఉండేటట్టు లేదని.. ఉ ంటుందో ఊడుతుందో తెలియని పరిస్థితి' అని కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన ప్రకటన చేశారు. ఐఏఎస్ అధికారులపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బండి సంజయ్ తప్పుబట్టారు. ముఖ్యమంత్రిగా ఉంటూ ఐఏఎస్ అధికారులను ఒక్క తప్పు చేయాలని అంటారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినీతి చేయొద్దు.. తప్పులు చేయకుండా చూడాల్సిన ముఖ్యమంత్రే దిగజారి మాట్లాడతారా? అని మండిపడ్డారు. కరీంనగర్‌లో బీజేపీ మండల అధ్యక్షులతో సోమవారం టీచర్ ఎమ్మెల్సీ సమావేశం నిర్వహించగా.. బండి సంజయ్ కుమార్ పాల్గొని

మిగతా 2 లో..

# సంపాదకీయం

## కులగణన సర్వేతో ప్రభుత్వం అభాసుపాలు !

ప్రధాని మోడీ బిసి కాదు..ఆయన కులం తరవాత బిసిలో చేరింది...అందుకే మోడీ బిసి అయ్యారు. అందువల్ల ముందునుంచీ ప్రధాని మోడీ బిసి కాదు...ఈ విసయాన్ని ఇటీవల సిఎం రేవంత్ రెడ్డి ప్రస్తావిస్తూ.. అసలు మోడీ బిసియే కాదని సెలవిచ్చారు. ఇప్పుడు మోడీ బిసి అయినంత మాత్రన ఒరిగేదేమీ లేదు. కానందువల్ల వచ్చే నష్టం కూడా లేదు. బిసి కులగణన సందర్భంగా జరుగుతన్న విమర్శలకు సమాధానం ఇచ్చే క్రమంలో తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. నిజానికి రాజకీయాల్లో ఇలాంటి వ్యాఖ్యలే అస్థిరతకు కారణం అవుతాయి. తనకు రాజకీయల లబ్ది జరుగుతుందని భావించే సిఎం రేవం÷– ఈ వ్యాఖ్యలు చేశారు. ఇందులో సందేహం లేదు. దీనిని బిజెపి నేతలు సభజంగానే తిప్పికొట్టారు. సిఎం రేవంత్‌పైనా విరుచుకు పడ్డారు. రాహుల్ కులమేంటో చెప్పాలన్న డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు ప్రజలకు మేలుచేసేవి ఎంతమాత్రం కాదు. రెచ్చొగట్టే వ్యాఖ్యలతో రాజకీయాలను కలుషితం చేయరాదు. రాజకీయ నాయకులు అసలు విషయం మరచి, పాలనను మరచి ఇలాంటి వ్యాఖ్యలతో కాలక్షేపం చేస్తూ ఉంటారు. నిజానికి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 మాసాలు అవుతోంది. ఈ కాలంలో ఎన్ని మంచి పనులు చేశామో, ఎన్ని చేయలేకపోయామో ఆత్మవిమర్శల చేసు కోవాల్సి ఉంది. అలాగే కులగణనతో జరిగే లాభం అంతకన్నా లేదు. ఎందుకంటే కులగణనతో బిసి రిజర్వేషన్లు ఇచ్చే అధికారం ప్రభుత్వానికి లేదు. అసెంబ్లీలో కులగణన సర్వే ప్రవేశ పెట్టిన ప్రభుత్వం ఓ రకంగా అభాసు పాలయ్యింది. అందుకే మరోమారు రీ సర్వేకు ఆదేశించింది. తొందరపడి సర్వే చేపట్టడం కేవలం రాహుల్‌ను సంతృప్తి పరచే రాజకీయ విన్యాసం తప్ప మరోటి కాదు. రాహుల్ ఆదేశాలను పాటించేందుకే ఉన్నానని సిఎం రేవంత్ రెడ్డి చెప్పారు..కనుక ఈ తతంగం అంతా అందుకోసమే అని వేరుగా చెప్పనక్కరలేదు. ఈ క్రమంలోనే తీవ్ర విమర్శలు రావడంతో కలుగణన రీసర్వే మొదలైంది. ఈనెల 28 వరకు కులగణనలో నమోదు చేసేందుకు ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం అవకాశం కల్పించింది. ప్రజలు మూడంచెల విధానంలో రెండోసారి సర్వే చేస్తోంది సర్కార్. మరోవైపు రీసర్వేపైనా వి విపక్షాలు మర్శలు గుప్పిస్తున్నాయి. చిత్తశుద్ధిలేని సర్వేలు ఎన్నిసార్లు చేసిన బూడిదలో పోసిన పన్నీరే అంటున్నాయి. తెలంగాణలో కులగణన తప్పుల తడక అంటూ విపక్షాలు, బీసీ , ఎస్సీ ఎస్టీ సంఘాల నుంచి విమర్శలు రావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రీ సర్వే చేపట్టింది. కులగణనలో వివరాలు నమోదు చేసుకోనివారంతా ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరుతున్నారు. రెండోసారి సర్వేకోసం మూడంచెల విధానాన్ని అధికారులు అమలు చేస్తున్నారు. ఆన్‌లైన్ తో పాటు ఆఫ్ లైన్‌లోనూ వివరాలు సేకరిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తుందని తెలిపారు. ఫోన్ చేసిన వారి ఇళ్లకి వెళ్లి ఎన్యుమరేటర్లు వివరాలు నమోదు చేసుకుంటున్నారు. కులగణనపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏకంగా బీసీ కమిషన్ రంగంలోకి దిగింది. గతంలో నిర్వహించిన సర్వేలో మొత్తం కోటి 15లక్షల కుటుంబాలకు గాను కోటి12 లక్షల కుటుంబాలు సర్వేలో పాల్గొన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో వెల్లడించింది. కులగణనలో పాల్గనని 3లక్షల 56వేల మంది కోసం రెండోసారి సర్వేకు అవకాశం కల్పించింది. మొత్తంగా సర్వే అభాసు పాలయ్యింది. పరస్పర విమర్శలు మిగిలాయి. మోడీ కులంతో పాటు, రాహుల్ కులం గురించి కూడా విమర్శలు రావడం చూస్తున్నాం. ఇకపోతే పాలనా పగ్గాలు చేపట్టిన తరవాత కాంగ్రెస్ పెద్దలను ప్రసన్నం చేసుకోవడంలోనే రేవంత్ రెడ్డి కాలం గడిచి పోతోంది. ఢిల్లీ ప్రదక్షిణలకే సమయం సరిపోవడం లేదు. ఢిల్లీ నేతలు కూడా తరచూ తిప్పించుకునే పనిని మానడం లేదు. ఇకపోతే మంత్రులు ఎవరికి వారు యమునాతీరే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. సిఎం రేవంత్ రెడ్డి పరిస్థితి దినదినగండంగా ఉంది. స్పష్టమైన పనులు చేపట్టలేదు. పాలనలో దూకుడు కనిపించడం లేదు. అందుకే ప్రజల్లో ప్రభుత్వం పట్ల అసంతృప్తి మెల్లగా వ్యాపిస్తోంది. ఇందుకు అనేక కారణాలు ఉన్నాయి. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ముద్ర పాలనపై ఇంకా పడలేదు. ఎందుకంటే కాంగ్రెస్ 15 నెలల పాలనలో ఏం జరిగిందో చెప్పడానికి పెద్దగా ఏమీ లేదు. కనీసం రేషన్ కార్డుల సంస్కరణలు జరగేలదు. కిలో బియ్యం ధరలను పెంచలేదు. ఖర్చులను తగ్గించుకోవడం లేదు. రాజకీయ విమర్శలు, ప్రతి విమర్శలతో ప్రజలను ఎంతోకాలం నమ్మించలేమని కాంగ్రెస్ నేతలు తెలుసుకుంటే మంచిది. బిసి కులగణన లాంటిది హడావిడిగా అమలు చేయడం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం అభాసుపాలవుతోంది. రైతురుణ మాఫీ వల్ల లాభం కన్నా విమర్శలే ఎక్కువగా ఉన్నాయి. దాదాపు రూ.25వేల కోట్ల మేర రుణమాఫీ చేసినా ఆశించిన రాజకీయ ప్రయోజనం నెరవేరలేదు. రైతు రుణ మాఫీ చేసి కూడా విమర్శలు ఎదుర్కొంటున్నారు. రైతులు కూడా సంతృప్తిగా లేరు. రేషన్ కార్డుల పంపిణీ వ్యవహారంలో, ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు స్వీకరణలో కూడా సరైన కసరత్తు సక్రమంగా జరగలేదు. ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని నిర్మించాలనే విషయంలో కూడా నేతల్లో స్పష్టత లేదు. దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలంటే సాధ్యమా అన్నది ఆలోచన చేయడం లేదు. పేదలకే రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు అన్న ధృడవైఖరి కొరవడింది..మొత్తం మీద రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆశించిన మేర పనిచేయడం లేదన్న అభిప్రాయం వ్యాపిస్తోంది. ఈ వ్యతిరేక భావనను మొగ్గలోనే తొలగించని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరింత అప్రతిష్ఠపాలవుతుంది. కేంద్రంలోని కాంగ్రెస్ అధిష్టానం కూడా స్పష్టమైన నిర్ణయాలు ప్రకటించాలి. అదేపనిగా నేతలను ఢిల్లీకి పిలించుకుని కాలక్షేపం చేసే ప్రయత్నాలు మానుకోవాలి. లేకుంటు కాంగ్రెస్ మారదన్న ధృడవైరికి ప్రజలు రాగలరు.

## ఎటుచూసినా జనసంద్రం

మొదటిపేజీ తరువాయి..

పెద్దగట్టు మారుమ్రోగుతోంది. గుట్ట చుట్టూ వాహనాలు చేరి.. జాతర భక్త జనసంద్రంగా మారింది. సోమవారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి లింగమంతుల స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక అర్ధరాత్రికి దురాజ్‌పల్లిలోని పెద్దగట్టుకు చేర్చారు. దీంతో జాతర ప్రారంభమైనట్లు నిర్వాహకులు ప్రకటించారు. కేసారంలోని మెంతబోయిన వంశస్తులకు చెందిన దేవరగుడిలో దేవరపెట్టెకు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో మున్నా, గొర్ల, కులస్తులతోపాటు సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీషరెడ్డి, తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేషరెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఇక, పెద్దగట్టు జాతర



పూజలు నిర్వహిస్తారు. జాతర సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలకు జిల్లా కలెక్టర్ సెలవులు ప్రకటించారు. గా తెలంగాణలో సమ్మక్క సారలమ్మ జాతర తరువాత రెండో అతిపెద్ద జాతరగా పేరొందిన సూర్యాపేట శ్రీ లింగమంతులస్వామి (పెద్దగట్టు) జాతర ఆదివారం రాత్రి ప్రారంభమైంది. జాతరలో కీలకమైన దేవరపెట్టె (అందెనపు చౌడమ్మ, లింగమంతుల స్వామి ఉత్సవ మూర్తులు)కు ఆనవాయితీ ప్రకారం కేసారం గ్రామంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవరపెట్టెను ఊరేగింపుగా ఆదివారం నేపథ్యంలో హైదరాబాద్– విజయవాడ మార్గంలో ట్రాఫిక్ మళ్లింపు చేస్తున్నామని కోదాడ డీఎస్పీ ఎం. శ్రీధర్‌రెడ్డి తెలిపారు. విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు కోదాడ సమీపంలోని బాలాజీనగర్ ఫ్లైఓవర్ వద్ద ట్రాఫిక్‌ను మళ్లించి, హుజుర్‌నగర్, మిర్యాలగూడ, నల్లగొండ, నార్కెట్‌పల్లి మీదుగా హైదరాబాద్‌కు పంపుతారు. హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లే వాహనాలను కూడా అదే మార్గంలో కోదాడ వద్ద జాతీయ రహదారితో కలవనున్నాయి. ఈ నెల 20వ తేదీ వరకు ఈ ట్రాఫిక్ మళ్లింపు ఉంటుంది.

# ఇసుక అక్రమ దందాపై కఠినచర్యలు

మొదటిపేజీ తరువాయి..

రూ. 5 లక్షలు అందించనున్నారు. వాళ్ల ఖర్చును తగ్గించేందుకు ఇసుకను ఉచితంగా అందించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంది. ఇందిరమ్మ ఇండ్ల



పథకాన్ని విజయవంతంగా అమలు చేయడానికి అక్రమ రవాణా అడ్డుకట్ట తప్పనిసరి అని సీఎం పేర్కొన్నారు. అందుకే, అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపడంతోపాటు, ప్రభుత్వ పథకాలకు అవసరమైన ఇసుక సరఫరా నిరాటంకంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో ఎక్కడా మంచినీటి సమస్యరాకుండా చూడాలని సాగు,తాగునీటిపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు జారీచేశారు. ఎండాకాలంలో ఎక్కడా తాగు,సాగునీటి సమస్య రావొద్దని..ప్రణాళిక ప్రకారం అధికారులు ముందుకెళ్లాలని ఆదేశించారు. ఎండలు పెరిగే కొద్దీ గడ్డు పరిస్థితులు తలెత్తుతాయి..రాబోయే 3 నెలలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు క్షేత్ర స్థాయికెళ్లి పరిస్థితులను అంచనా వేయాలని చెప్పారు. పంటలు ఎండిపోకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు సీఎం రేవంత్. కొత్త రేషన్ కార్డులు జారీ, తాగు, సాగునీరు, ఇసుక అక్రమ రవాణాపై సీఎం రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.రాష్ట్రంలోని జలాశయాల్లో నీటి నిల్వలపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు.ప్రాజెక్టుల్లో నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాల వారీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.శ్రీశైలం,నాగార్జున సాగర్ వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు రేవంత్. నిర్ణీత కోటా కంటే ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా చూడాలి.. దీని టెలిమెట్రీ విధానం అమలు చేయాలని ఆదేశించారు. టెలిమెట్రీ విధానానికి అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందన్నారు. రాష్ట్రంలోని ఇసుక రీచ్‌లలో వెంటనే తనిఖీలు చేపట్టాలని సీఎం రేవంత్.. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని సంబంధిత శాఖ అధికారులకు చెప్పారు. ఓవర్ లోడ్, అక్రమ రవాణాపై విజిలెన్స్ దాడులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## కొత్త రేషన్‌కార్డుల జారీకి సీఎం ఆదేశం

మొదటిపేజీ తరువాయి..

అధికారులకు సూచించారు. జనవరి 26న కొత్త రేషన్ కార్డుల జారీ పక్రియను తెలంగాణ ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. అయితే, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో కొత్త రేషన్ కార్డుల జారీ పక్రియ ఆగిపోయింది. కొందరికి రేషన్ కార్డులు జారీ చేసి.. మరికొందరికి ఇవ్వకపోవడంతో దరఖాస్తుదారుల్లో అయోమయం నెలకొంది. దీంతో అప్రమత్తమైన సీఎం రేవంత్.. రేషన్ కార్డుల జారీపై కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎమెల్సీ కోడ్ అమల్లో లేని జిల్లాలో వెంటనే రేషన్ కార్డులు జారీ చేయాలని ఆదేశించారు. ఉమ్మడి జిల్లాల వారీగా చూస్తే.. ఖమ్మం, నల్లగొండ, వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలో మాత్రం ఎన్నికల కోడ్ అమల్లో లేదు. సీఎం ఆదేశాలతో ఈ మూడు జిల్లాల్లో రేషన్ కార్డుల జారీ పక్రియ షురూ కానుంది. తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించి కమిషనర్ శాసనాలు ఇవ్వడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. రేషన్ కార్డుల జారీ పక్రియ అర్హులందరికీ అందుబాటులోకి రానివ్వాలని, ఈ పక్రియ త్వరగా ప్రారంభించమని ఆయన్ని కోరారు. ఈ సమీక్షలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి , ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్న జిల్లా కేంద్రాలు మినహాయించి మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ వంటి జిల్లాల్లో కొత్త రేషన్ కార్డుల జారీ పక్రియను ప్రారంభించనున్నారు. రేషన్ కార్డుల తొలగింపు విధానంలో ఎన్నికల కోడ్ ఉనికి చాలా సమయానికి మలచేందుకు గమనించి, మొదటి సారి ఎంపిక చేయడానికి ప్రత్యుత్తరంగా జారీ లో తిరుగుబాటు పనిలో దీర్ఘ కార్యక్రమాలు ఉండాయి.

## ఎక్కువ రోజులు రేవంత్ రెడ్డి సీఎం కుర్చీలో ఉండడు

మొదటిపేజీ తరువాయి..

కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు. 'కొందరు మంత్రులు ప్రతి పనికి 15 శాతం కమీషన్ దండుకుంటున్నారు. మంత్రుల్లో, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మధ్య చీలిక వచ్చింది' అని ఆరోపించారు. కుల గణనతో కాంగ్రెస్ కొరివితో తలగొక్కోంటోందని తెలిపారు. బీసీ జాబితాలో ముస్లింలను చేర్చి బిల్లు పంపతామంటే ఆమోదించడానికి మేమేమైనా ఎడ్డోళ్లమా? అని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.'ముస్లింలను బీసీ జాబితా నుండి తొలగించకుంటే కేంద్రం ఆమోదించే ప్రసక్తే లేదు. ముస్లింలను తొలగించి బీసీ జాబితా పంపితే కేంద్రాన్ని ఒప్పించే బాధ్యత మాదే' అని బండి సంజయ్ ప్రకటించారు. రేవంత్ రెడ్డి బాకీలు మోపుతూ ప్రజలను తీవ్ర అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్సీ ఎన్నికల తరువాత తెలంగాణలో అధికారంలోకి వచ్చేదాకా ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించేది బీజేపీ అని పేర్కొన్నారు. క్రైస్తవుల్లో చాలా మంది ఎస్సీ సర్టిఫికెట్లు తీసుకుంటూ ఎస్సీలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. బీసీల్లో ముస్లింలను చేర్చి బీసీలను మోసం చేస్తున్నారని చెప్పారు. ఇంత జరుగుతుంటే సంఘాలు ఎందుకు స్పందించడం లేదు? అని రేవంత్ రెడ్డిని బండి సంజయ్‌ప ప్రశ్నించారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి కొమ్ముకాయడమే కుల సంఘాల పనా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థులను పరిచయం చేశారు. కులగణనతో కాంగ్రెస్ కొరివితో తలగొక్కోంటోందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. బీసీ జాబితాలో ముస్లింలను చేర్చి బిల్లు పంపతామంటే ఆమోదించడానికి మేమేమైనా ఎడ్డోళ్లమా? అని ఆయన వ్యాఖ్యానించారు. ముస్లింలను బీసీ జాబితా నుండి తొలగించకుంటే కేంద్రం ఆమోదించే ప్రసక్తే లేదని, ముస్లింలను తొలగించి బీసీ జాబితా పంపితే కేంద్రాన్ని ఒప్పించే బాధ్యత మాదే అని బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందో ఊడుతుందో.. తెలియదని, ఐఏఎస్ లను తప్పు చేయాలని ముఖ్యమంత్రే అంటారా అని బండి సంజయ్ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర కేబినెట్ మంత్రుల్లో, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మధ్య చీలిక వచ్చిందని, కొందరు మంత్రులు ప్రతి పనికి 15 శాతం కమిషన్ దండుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ అంటేనే బాకీల సర్కార్.. మేధావులారా?. బాకీల సర్కార్ ను బండకేసి బాదండి.. 3 ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ గెలవబోతోందని ఆయన అన్నారు. అంతేకాకుండా..'ఇకపై ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించేది బీజేపీనే.. ఓట్లు అడిగే బీజేపీకే ఉంది.. ఉద్యోగులు, నిరుద్యోగుల పక్షాన నిరంతరం కొట్లాడి జైలుకు వెళ్లింది బీజేపీ కార్యకర్తలే.. ఏనాడైనా టీచర్లు, నిరుద్యోగుల పక్షాన కాంగ్రెస్ కొట్లాడిందా అని అన్నారు. ..బీఆర్ఎస్ పనైపోయింది.

## పదేళ్లల్లో రూ.10 లక్షల కోట్లు ఖర్చు చేశాం

మొదటిపేజీ తరువాయి..



కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింట్లో విఫలమైందని.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అందరూ బీజేపీ అభ్యర్థులకు ఓటలు వేసి గెలిపించాలని కేంద్ర మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఓటర్లకు కీలక సూచన చేశారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా హనుమకొండలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలకు పదేళ్ల తర్వాత వ్యతిరేకత వచ్చిందని.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాకముందే వ్యతిరేకత ఏర్పడిందని చెప్పారు. మోదీ ప్రభుత్వ కేంద్రంలో అధికారంలోకి వచ్చాక తెలంగాణలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు చాలా ఉన్నాయని వెల్లడించారు.కేంద్ర ప్రభుత్వం తెలంగాణ కోసం రూ. 10 లక్షల కోట్లు ఖర్చు చేసిందని కిషన్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీపై సంచలన ప్రకటన చేశారు. ఉక్కు ఫ్యాక్టరీపై కేంద్రం ప్రకటన చేయలేదని చెప్పారు. తామే ఏర్పాటు చేస్తామని 2018లో కేసీఆర్, కేటీఆర్, హరీశ్ వెల్లడించారని వివరించారు. ఈ నెల 27న జరిగే మూడు ఎమ్మెల్సీ స్థానాల్లోనూ బీజేపీ పోటీ చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ మూడు స్థానాల్లోనూ బీజేపీ గెలుస్తుందని చెప్పారు.బీ'ఆర్ ఎస్ పట్ల వ్యతిరేకతతో గతంలో ప్రజలు మార్పు కావాలని కోరుకున్నారు. రేవంత్ రెడ్డి, రాహుల్ తమతమ ప్రసంగాలతో ఓటర్లను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారన్నారు. కానీ ఆ పార్టీ అధికారంలోకి వచ్చాక గ్యారెంటీలు, హామీలు అమలు చేయడంలో విఫలం కావడంతో ప్రజల్లో వ్యతిరేకత పెరిగింది' అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. శాసనమండలి ప్రాధాన్య తగ్గించేలా బీఆర్ఎస్, కాంగ్రెస్ లు ప్రయత్నిస్తున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. 'ప్రతీవారం ఢిల్లీకి వెళ్లడమే సీఎం రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నారు. అక్కడి రాహుల్ మాటలను ఇక్కడకు మోసుకువచ్చి మోదీ, బీజేపీలపై విమర్శలు చేయడం తప్ప రేవంత్ రెడ్డి చేపట్టే పర్యటనల్లో మర్మం ఏమీ లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో దయనీయ పరిస్థితిలో ఈ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఏ ఒక్క బీసీ సంఘమైన కాంగ్రెస్ చేసిన సర్వేకు ఆమోదం తెలిపారా?అని ప్రశ్నించారు. బీజేపీ కులగణనను సమర్థిస్తుందన్నారు. బీజేపీ ఎప్పుడైనా బీఆర్ఎస్ తో కలిసిందా? అని అడిగారు. తాము కుంభకోణాలు, అవినీతిని ఎప్పటికీ సహించబోమన్నారు.

## కుల సంఘాలకు హైకోర్టు షాక్

మొదటిపేజీ తరువాయి..

కాపు సంఘాలకు కేటాయించిన భూముల్లో ఇకపై ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఒకవేళ ఇప్పటికే నిర్మాణాలు చేపట్టి ఉన్నట్లయితే అవి తుది తీర్పునకు లోబడి ఉంటాయని గతంలోనే ఉత్తర్వులున్నాయనీ.. వీటితోపాటు ఇకపై ఎలాంటి నిర్మాణాలు, చేపట్టరాదని వెలమ, కమ్మ, విశ్వబలిజ కాపు సంఘాలకు ఆదేశాలు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్‌లో కమ్మ, వెలమ సంఘాల కమ్యూనిటీ భవనాలకు ఐదెకరాలు, విశ్వ బలిజ కాపు సంఘం కమ్యూనిటీ భవనానికి ఆరెకరాలకు పైగా భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం వేర్వేరు జీవోలు జారీ చేసింది. ఈ జీవోలపై రిటైర్డ్ ప్రొఫెసర్ వినాయక్ రెడ్డి, న్యాయవాది సుంకర నరేష్ వేర్వేరుగా ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు. దీనిపై తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్, జస్టిస్ రేణుక యారాలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ప్రభుత్వం కుల సంఘాలకు నామమాత్రపు ధరకే భూమిని కేటాయించిందన్నారు. ఇందులో నిర్మాణాలు జరగకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని, ఆ జీవోలను కొట్టివేయాలని కోరారు. వాదనలను విన్న ధర్మాసనం ప్రభుత్వ వివరణ కోరుతూ విచారణను మార్చి 7కు వాయిదా వేసింది.

## చైనాను శతృదేశంగా చూడరాదన్న శామ్ పిట్రోడా

మొదటిపేజీ తరువాయి..

ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ 'ఎక్స్' పోస్ట్‌లో తెలియజేశారు. తొలి నుంచి చైనాతో భారత్ అనుసరిస్తున్న వైఖరి ఇరు దేశాల మధ్య శత్రుత్వం పెంచుతుందని కాంగ్రెస్ సీనియర్ నేత శామ్ పిట్రోడా తెలిపారు. చైనాను భారత్ శత్రువుగా చూడవద్దని పేర్కొన్నారు. సోమవారం శామ్ మీడియాతో మాట్లాడారు. ఆ దేశం నుంచి వచ్చే ముప్ప ఊహకు అందని విధంగా ఉంటుందని హెచ్చరించారు. చైనాను గుర్తించడంతో పాటు గౌరవించాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఇప్పటి నుంచి భారత్ తన వైఖరి మార్చుకొని చైనాను శత్రువులా చూడాటం మానుకోవాలని శామ్ సలహా ఇచ్చారు. 'చైనాపై శామ్ పిట్రోడా వ్యక్తం చేసినట్లుగా పేర్కొంటున్న అభిప్రాయాలు కచ్చితంగా భారత జాతీయ కాంగ్రెస్‌వి కావు. చైనా మన అతిపెద్ద విదేశాంగ విధానం, బాహ్య భద్రత, ఆర్థికపరమైన సవాల్‌గా కొనసాగుతుంది' అని రమేష్ తన పోస్ట్‌లో స్పష్టం చేశారు. పిట్రోడా తరచు చేసే వ్యాఖ్యలు ఆ పార్టీని వివాదాల్లోకి నెడుతుంటాయి. భారత్ దృక్పథం మారవలసిన అవసరం ఉందని, చైనాను శత్రువుగా భావించడాన్ని న్యూఢిల్లీ నిలిపివేయాలని పిట్రోడా ఇటీవల ఒక ఇంటర్వ్యూలో సూచించారు. చైనా మొదటి నుంచి శత్రువు అనే భావనను మార్చుకోవలసిన అవసరం ఉందని అనుకుంటున్నాను. అది కేవలం చైనాకు కాదు, కానీ ప్రతి ఒక్కరికీ/ చైనా నుంచి ఏమి ముప్ప ఉందో నాకు తెలియదు. యుఎస్‌కు ఒక శత్రువును నిర్వచించే అలవాటు ఉన్న కారణంగా ఈ అంశాన్ని అతి చేశారని భావిస్తున్నాను' అని పిట్రోడా 'ఐఎఎన్ఎస్' వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. దేశ భిన్నత్వంపై పిట్రోడా గతంలో చేసిన వ్యాఖ్యలు పెద్ద ఎత్తున వివాదాస్పదం అయిన నేపథ్యంలో ఆయనను నిరుడు ఒక నెలపైగా ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ (ఐఒసి) చైర్మన్ పదవి నుంచి తొలగించిన విషయం విదితమే.ఆ వ్యాఖ్యలు జాతి వివక్ష,



వలసవాద మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తాయి. తన వ్యాఖ్యల నేపథ్యాన్ని, బిజెపి తన వ్యాఖ్యలను దురుద్దేశంతో తప్పగా అన్వయించిందని ఆరోపించిన తరువాత పిట్రోడాను ఐఒసి చైర్మన్‌గా నిరుడు జూన్‌లో తిరిగి నియమించారు. ఆ సమయంలో తాను భవిష్యత్తులో ఎటువంటి వివాదానికీ తావు ఇవ్వబోనని పిట్రోడా 'హామీ ఇచ్చారు' అని జైరామ్ రమేష్ తెలిపారు, అయితే, పిట్రోడా ఆ మాటలను నిర్ద్వంద్వంగా ఖండించారు. అదిరమేష్ వ్యక్తిగత అభిప్రాయమని పిట్రోడా అన్నారు. కాగా, పిట్రోడా వ్యాఖ్యలను బిజెపి తీవ్రంగా ఆక్షేపించింది. పిట్రోడా వ్యాఖ్యలు చైనాకు మద్దతుగా కాంగ్రెస్ నాయకులు చేసే ప్రకటనలకు అనుగుణంగా ఉన్నాయని బిజెపి అధికార ప్రతినిధి సుధాంశు త్రివేది విలేకరుల గోష్ఠిలో ఆరోపించారు. పిట్రోడా అభిప్రాయాలు కాంగ్రెస్ మనస్తత్వానికి ప్రతీక అని త్రివేది అన్నారు.

## డోజ్ నివేదిక పూర్తిగా అబద్ధం

మొదటిపేజీ తరువాయి..

డాలర్లలో భారత్‌కు 21 మిలియన్ డాలర్లను కోత విధిస్తున్నట్లు ఈ డోజ్ నివేదిక తెలిపింది. తాజాగా ఈ డోజ్ నివేదికను మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎస్.వై ఖురేషీ తిరస్కరించారు. అమెరికా ఏజెన్సీ చెప్పింది వాస్తవం కాదని, ఆ నివేదిక ఆయన తోసిపుచ్చారు. 'వాస్తవానికి నేను చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌గా ఉన్న సమయంలో 2012లో ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఫర్ ఎలక్టోరల్ సిస్టమ్స్ (ఐఎఫ్ఇఎస్) అవగాహన ఒప్పందం కుదిరింది. ఇతర ఏజెన్సీలు, ఎన్నికల నిర్వహణ సంస్థలు ఇసిఐ శిక్షణను కోరుకునే దేశాలకు శిక్షణను సులభతరం చేయడానికి ఇండియా ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ (ఐఐఐడిఇఎం) ఒప్పందం కుదుర్చుకుంది. అయితే ఆర్థిక విషయాలకు సంబంధించి ఎలాంటి ఒప్పందం కుదుర్చుకోలేదు. ఈ ఒప్పందంలో ÷నాన్స్‌కు ఆస్కారం లేదు' అని ఆయన స్పష్టం చేశారు.

## ఆర్టీసీ ప్రయాణికులకు మరో గుడ్‌న్యూస్

### తెలంగాణ టు బెంగుళూరుకు 10శాతం రాయితీ

హైదరాబాద్,ఫిబ్రవరి17(సాక్ష్యం): తెలంగాణ ఆర్టీసీ ప్రయాణికులకు కాంగ్రెస్ ప్రభుత్వం మరోగుడ్‌న్యూస్ చెప్పింది. ఇప్పటికే తెలంగాణలో మహాలక్ష్మీ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా ఆధార్ కార్డ్ ఉన్న ప్రతి మహిళకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న విషయం తెలిసిందే. ప్రయాణ ఛార్జీలో ఏకంగా 10 శాతం రాయితీని ప్రకటించింది. అయితే ఇది అన్ని రూట్లలో కాదు. తెలంగాణ నుంచి బెంగళూరుకు ప్రయాణించే వారికి టిక్కెట్ ధరలో పది శాతం రాయితీ కల్పిస్తున్న ప్రకటించింది. బెంగళూరు రూట్‌లో నడిచే అన్ని సర్వీసుల్లోనూ రానుపోనూ ఈ రాయితీ వర్తించనుంది. ఈ రాయితీ వల్ల ఒక్కొక్కరికి రూ.100 నుంచి రూ.160 వరకూ ఆదా అవుతుందని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ రూట్ లో టికెట్ల ముందస్తు రిజర్వేషన్ కోసం వెబ్ సైట్‌ని సంప్రదించాల్సింది సూచించారు. అయితే తెలంగాణ నుంచి చాలా మంది బెంగళూరు సిటీకి వెళ్తుంటారు. వ్యాపార పనులపై, అలాగే ఉద్యోగ రిత్యా అక్కడ పనిచేసే వారు కూడా తరచూ బెంగళూరుకు రాకపోకలు సాగిస్తూ ఉంటారు. ఇలాంటి వారికి ఇప్పుడు టీజీఎస్ ఆర్టీస్ ప్రకటించిన ఈ రాయితీ ఎంతో మేలు కూరుతుంది.

## కులగణనను పక్కదారి పట్టించే యత్నాలు

### రాహుల్ కులం పేరుతో బిజెపి వ్యర్థ రాజకీయం
### బండి వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి సీతక్క

హైదరాబాద్,ఫిబ్రవరి17(సాక్ష్యం): లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యల పట్ల మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి జనాభా ప్రాతిపదికన సంక్షేమ ఫలాలు, రిజర్వేషన్లు కల్పించాలన్నదే రాహుల్ గాంధీ అభిమతమని స్పష్టం చేశారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్ది న్యాయం చేయాలని రాహుల్ గాంధీ కులగణన కోసం డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ..రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా బీసీ కులగణన కోసం పట్టుబడుతున్నారన్నారు. కులగణన అంశాన్ని పక్కదారి పట్టించేందుకు రాహుల్ గాంధీని బీజేపీ నేతలు టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ విజన్ ఉన్న నాయకుడని తెలిపారు. 30 సంవత్సరాలుగా ఎలాంటి మంత్రి పదవుల్లో లేకుండా దేశం కోసం పనిచేస్తున్నారని చెప్పుకొచ్చారు. అందుకే గ్రామ స్థాయి నుంచి ప్రధాని వరకు రాహుల్ గాంధీని టా÷-గ్గ÷ట్ చేస్తూ కించపరిచే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. విద్వేష, విధ్వంసమే బీజేపీ విధానమని వ్యాఖ్యలు చేశారు. ప్రేమ, శాంతి, సమానత్వం కోసం రాహుల్ గాంధీ పనిచేస్తున్నారని చెప్పారు. బీజేపీ విద్వేష విధ్వంసాలు కావాలో.. కాంగ్రెస్ శాంతి, సమానత్వం, అభివృద్ధి కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. కుల గణన



అంశాన్ని డైవర్ట్ చేయడం కోసమే రాహుల్ మతంపై చర్చ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లుగా దేశం కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం బీజేపీ చేసింది ఏమీ లేదన్నారు. విభజన రాజకీయాలతో పదవులు పొందటం బీజేపీ నేతల నైజమని వ్యాఖ్యలు చేశారు. రాహుల్ పదవుల కోసం పాకులాడే మనిషి కాదన్నారు. త్యాగాల వారసత్వంతో సమాజ అభివృద్ధి కోసం, సమసమాజ లక్ష్యం కోసం రాహుల్ పోరాటం చేస్తున్నారని వెల్లడించారు. ఆదాని ఆస్తుల పెంపకం కోసం రాహుల్ పనిచేయటం లేదని తెలిపారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అంతరాలు లేని సమాజమే రాహుల్ గాంధీ లక్ష్యమని స్పష్టం చేశారు. బీజేపీ విద్వేష రాజకీయాలతో సమాజం వెనుకబాటుకు లోనవుతోంద న్నారు. తొలి ప్రధాని నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు చేపట్టిన సంస్కరణలే ఈరోజు దేశాన్ని నిలబెడుతున్నాయని తెలిపారు. రాజ్యాంగ మీద ప్రమాణం చేసి కేంద్ర మంత్రి అయిన బండి సంజయ్ నిర్దేశ ప్రసంగాలు చేస్తూ రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారన్నారు. అణగారిన వర్గాలు, పేద ప్రజలంటే బీజేపీకి పట్టదని.. ప్రజలంతా బీజేపీ నైజాన్ని గ్రహించాలని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## ప్రాణాలకు తెగించి పోయినా ఫలితం దక్కలేదు

### దంకీ మార్గంలో అమెరికా వెళ్లి పట్టబడ్డ భారతీయలు

చండీగఢ్,ఫిబ్రవరి17(సాక్ష్యం): దంకీ మార్గంలో ప్రాణాలకు తెగించి, అమెరికా చేరినా..తిరుగు టపా కట్టక తప్పలేదని వలసదారులు ఆవేదన చెందారు. దీఇకితోడు ఏజెంట్ మోసంతో లక్షలు పోగొట్టుకున్నామని అన్నారు. అమెరికా నుంచి అక్రమ వలసదారులను వెనక్కు పంపడంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏమాత్రం వెనుకాడడం లేదు. ప్రత్యేక విమానాల్లో వారిని తిప్పి పంపిస్తున్నారు. ఫిబ్రవరి 5న అమెరికా నుంచి మొదటి విమానంలో 104 మంది భారత్‌కు చేరుకోగా, శనివారం నాడు రెండో బ్యాచ్‌లో 116 మంది వచ్చారు., ఆదివారం రాత్రి మూడో బ్యాచ్‌లో 112 మంది అమెరికా నుంచి అమృత్‌సర్‌కు చేరుకున్నారు. అలాంటివారిలో ఒకరైన పంజాబ్ వాసీ 38 ఏళ్ల మణ్‌దీప్ తాను అక్రమ మార్గమైన దంకీరూట్‌లో ఎన్నికష్టాలు ఎదుర్కొని ప్రాణాలకు తెగించి ఎలా అమెరికాకు చేరుకుని అరెస్ట్ అయినదీ తన బాధలన్నీ వివరించాడు. చట్టపరంగా తనను అమెరికాకు తీసుకెళ్తానని ఏజెంట్ నమ్మించి రూ. 40 లక్షలు వసూలు చేశాడని, చివరకు తనను ప్రమాదకరమైన దంకీ రూటులో తీసుకెళ్లాడని వివరించాడు. అత్యంత ప్రమాదకరమైన ఈ దంకీ రూటులో ప్రయాణానికి సంబంధించి అనేక వీడియోలు పాత్రికేయులకు చూపించాడు. తన ట్రావెల్ ఏజెంట్, సబ్ ఏజెంట్లు తనను నరక కూపం లోకి నెట్టివేశారని వాపోయాడు. పాములు, మొసళ్లను దాటుకుని తాను చేసిన ప్రయణాన్ని తలచుకుని ఉద్వేగానికి లోనయ్యాడు. మన్‌దీప్ లానే పంజాబ్‌కు చెందిన మిగతా బందీలు కూడా తమ కష్టాలను వివరించారు. మొదట అమృత్‌సర్ నుంచి విమానంలో ఢిల్లీకి తీసుకెళ్లారు. అక్కడ నుంచి ముంబై , నైరోబీ, అమ్‌స్టర్‌డామ్ మీదుగా సురినామ్ చేరకున్నామని వివరించాడు. అక్కడ నుంచి ఓ చిన్న ఇరుకైన వాహనంలో తనలాంటి మరికొంతమందిని ఎక్కించి గయానాకు తీసుకెళ్లారని చెప్పాడు. ఆ మార్గంలో రోజుల తరబడి ఆహారం లేకుండా , పనామా అడవుల్లో కాలువల్లో ప్రమాదకర పాములు, మొసళ్లను దాటుకుంటూ తమ ప్రయాణం సాగిందని పేర్కొన్నాడు. ఇదంతా ఏమిటి ? అని ప్రశ్నిస్తే చంపేస్తామని ఏజెంట్ బెదిరించారన్నాడు. అలా రోజుకు 12 గంటలు నడుస్తూనే ఉండేవాళ్ల మని తెలిపాడు. కెన్యా, నెదర్లాండ్, గయానా, సురినామ్ , కొలంబియా, పనామా, నికరగ్వా, దేశాల మీదుగా అమెరికా చేరుకున్నట్టు తెలిపాడు. ఇలా ఎన్నో కష్టాలను దాటుకుని ఈ ఏడాది జనవరి 27న మెక్సికో లోని టిజువానాకు చేరుకొన్నామన్నాడు. అక్కడ నుంచి అమెరికా లోకి వెళ్లడానికి ప్రయత్నిస్తుండగా, బోర్డర్ పెట్రోల్ అధికారులు తనను అరెస్టు చేశారని చెప్పాడు. అనంతరం విమానంలో తిప్పి పంపినట్టు చెప్పాడు. దీంతో అగ్రరాజ్యంలో స్థిరపడి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని తాను కన్న కలలు పేకమేడలా కూలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశాడు. ' పనామా అడవుల్లోంచి ప్రయాణించడం అత్యంత ప్రమాదకరమని గురుదాస్‌పూర్ జిల్లాకు చెందిన లవ్‌ప్రీత్ సింగ్ తన అనుభవాన్ని పేర్కొన్నాడు. పాములు, మొసళ్లు, ఇతర జంతవుల నుంచి ఎలాగోలా తమను తాము రక్షించుకుంటూ బతికి బయటపడ్డామని వాపోయాడు. ఒక్కోసారి ఏజెంట్లు తమను కొట్టేవారని, కనీసం దైనందిన కృత్యాలు తీర్చుకోడానికి కూడా పంపేవారు కాదని చెప్పాడు. అమృత్‌సర్ జిల్లాకు చెందిన జస్నూర్ సింగ్ కుటుంబం కూడా జస్నూర్‌ను అమెరికాకు పంపించడానికి రూ. 55 లక్షలు ఖర్చు చేసినట్టు చెప్పారు.

## ఢిల్లీ పరిసరాల్లో స్వల్ప ప్రకంపనలు

మొదటిపేజీ తరువాయి..

తీవ్రత 4.0 గా నమోదు అయింది. ఢిల్లీతోపాటు నోయిడా, గురుగాం ప్రాంతాల్లో భూప్రకంపనలు సంభవించాయి.దేశ రాజధాని ఢిల్లీలో స్వల్ప భూప్రంకపనలు వచ్చాయని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ ఎక్స్ వేదికగా తెలిపింది. భూకంప కేంద్రం లోతు కేవలం 5 కిలోమీటర్లు మాత్రమేనని స్పష్టం చేసింది. కొన్ని సెకన్ల పాటు మాత్రమే భూమి కంపించడంతో భయాందోళనలకు గురైన జనం ఇళ్లలోంచి బయటకు పరుగులు తీశారు. మంచం నుండి కిటికీ వరకు ప్రతిదీ కిలోమీటర్ల భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రకంపనలు సంభవించిన సమయంలో భారీ శబ్దం వినిపించడంతో ప్రజలు భయభ్రాంతులకు లోనయ్యారు. ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఇప్పటివరకు ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు. ఢిల్లీలో సంభవించిన భూకంపంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. మళ్లీ భూప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని... అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో ప్రకంపనలు చోటుచేసుకున్నాయని, ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. భద్రతా చర్యలు పాటించాలని, పరిస్థితులను అధికారులు సునిశితంగా పరిశీలిస్తున్నారని ప్రధాని మోదీ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. 'దిల్లీ, పరిసర ప్రాంతాల్లో ప్రకంపనలు



కదలడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. దిల్లీ, నోయిడా, గురుగ్రామ్ ప్రాంతాల్లో కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 4.0గా నమోదైంది. ధౌలా కాన్‌లోని దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ కాలేజీ సమీపంలో 5 చోటుచేసుకున్నాయి. ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలి. భద్రతా చర్యలు పాటించాలి. మళ్లీ ప్రకంపనలు వచ్చే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలి. పరిస్థితులను అధికారులు సునిశితంగా పరిశీలిస్తున్నారని ప్రధాని మోదీ వెల్లడించారు.

## కులగణన సర్వేను ఉపయోగించుకోండి

### మరోమారు కోరిన మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్,ఫిబ్రవరి17(సాక్ష్యం): కులగణన వివరాల నమోదుకు తెలంగాణ ప్రభుత్వం మరో అవకాశం ప్రజలకు ఇచ్చిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోమవారం ఆయన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేశారు. కుల



సర్వే లో పాల్గొనని వారు సమాచారం ఇవ్వని వారు ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలని సూచించారు. తెలంగాణ జనాభా లెక్కల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పినట్టు ఎవరెంతో వారికంత న్యాయం జరగాలన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. 42 శాతం రిజర్వేషన్లకు రాజకీయ విద్య ఉద్యోగ అవకాశాల్లో చట్ట బద్దత చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పొన్నం స్పష్టం చేశారు. కులగణనలో పాల్గొనని వారు ఈనెల 28 వరకు నమోదు చేసుకోవచ్చని, దీని కోసం టోల్ ఫ్రీ నం. 040-211 11111ను ఏర్పాటు చేయడం జరిగిందని, తాము కుల సర్వేలో పాల్గొనలేదని ఫోన్ చేసిన వారి ఇంటికి వెళ్లి ఎన్యుమరేటర్లు వెళ్లి వివరాలు నమోదు చేయాలన్నారు. ఎంపిడిఓ కార్యాలయం, వార్డు ఆఫీసులకు వెళ్లి కూడా వివరాలు నమోదు చేసుకోవచ్చని పొన్నం సూచించారు. ఆ÷-లైన్ లో నమోదు చేసుకునే వారు కులగణన కోసం ఇక్కడ క్లిక్ చేయాలని సూచించారు, కులగణన సర్వేలో 3,56,323 కుటుంబాలు పాల్గొనలేదన్నారు. సర్వేలో పాల్గొని అందుతున్న పథకాలు అర్హులుగా ఉండాలన్నారు. ఎక్కడెక్కడ కుల సర్వేలో పాల్గొనలేదో అక్కడ కుల సంఘాల నేతలు, మేధావులు ఫ్రొఫెసర్లు వారికి అవగాహన కల్పించాలని, వారిని భాగస్వామ్యం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## నీ వారసత్వానికి అర్హులుగా ఉంటానికి ప్రతిక్షణం

# కృషిచేస్తా

మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. 'ప్రతి తండ్రీ తమ పిల్లల హీరో అని అంటారు. నా తండ్రి నా ఒక్కడికే కాదు.. తెలంగాణ హీరో కావడం నా అదృష్టం. కల కనడం.. దాని కోసం హద్దులేని నిబద్ధతతో బయలుదేరారు. విమర్శకులను ఎదుర్కోవడం, అది ఎలా నెరవేరుతుందో వారికి గర్వంగా చూపించారు. తెలంగాణ అనే కలను



ప్రేమించారు. వ్యక్తిగత జీవితం గురించి ఆలోచించకుండా తెలంగాణ సాధించారు. మీరు గర్వంగా మీ కొడుకని పిలుచుకునే వ్యక్తి కావడమే నా లక్ష్యమని కేటీఆర్ తెలిపారు.కారణజన్ముడు కేసీఆర్ కొడుకుగా పుట్టడం తన పూర్వజన్మ సుకృతమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ కేవలం తనకు మాత్రమే కాదు యావత్ తెలంగాణ జాతికి హీరో అని పేర్కొన్నారు. ఉద్యమం కోసం నడుం బిగించిన నాడు మీడియా లేదు, మద్దతు లేద గుర్తుచేశారు. మీడియా, మనీ, మజిల్ పవర్ లేకుండా తెలంగాణను సాధించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని చెప్పారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఉద్యమాన్ని నడిపారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. కేసీఆర్ 71వ జన్మదినం సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలిలో విపక్ష నేత మధుసూధనా చారి, ఎమ్మెల్యే హరీశ్ రావు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణను స్వప్నించి సాకారం చేసిన మహోన్నతుడు కేసీఆర్ అని చెప్పారు. రాష్ట్రంలో ఎవరిని కదిపినా మళ్లీ కేసీఆర్ రావాలంటున్నారని వెల్లడించారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలనే లక్ష్యంతో అందరం కలిసి పనిచేద్దామన్నారు. కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ జాతిది వీరోచితమైన చరిత్ర అని మండలిలో విపక్ష నేత మధుసూదనా చారి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఎంతో నష్టపోయిందని చెప్పారు. ఈ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని చూసి కేసీఆర్ చలించిపోయారని తెలిపారు. తెలంగాణ ఏర్పాటును అడ్డుకునేందుకు ఎన్నో కుట్రలు జరిగాయని వెల్లడించారు. స్వరాష్ట్ర ఏర్పాటు తర్వాత కేవలం ఏడాదిలో దేశం మొత్తం మనవైపు చూసేలా తయారు చేశారని చెప్పారు. తెలంగాణను ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్లిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. కేసీఆర్ సత్తా ఏంటో చంద్రబాబు, వైస్సార్‌కు తెలుసని వెల్లడించారు. తెలంగాణ ప్రధాత, స్వరాష్ట్ర విధాత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 71వ పుట్టినరోజు సందర్భంగా సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ అంటే తెలంగాణ ఉద్వేగం, ఉద్రేకం, తెలంగాణ స్వాభిమానం, జై తెలంగాణ యుద్ధ నినాదం, తెలంగాణ సమున్నత అస్తిత్వం అన్నారు. తెలంగాణ ప్రజా ఉద్యమ పటుత్వం, తెలంగాణ ఆవేశాల అగ్నితత్వం, తెలంగాణ అనురాగాల అమృతత్వం, తెలంగాణ ప్రజాగళం, తెలంగాణ ఆత్మగౌరవ రణం, తెలంగాణ నూతన రాష్ట్ర ఆవిష్కరణం, తెలంగాణ రాష్ట్ర అభ్యుదయం, తెలంగాణ జనం గుండెల్లో నిత్య సూర్యోదయం.. కేసీఆర్ అని చెప్పారు. నాకు రాజకీయ చైతన్యాన్ని నేర్పించి, నాలో ప్రజా సేవా సంస్కారాన్ని రంగరించి, నన్ను ఉద్యమ కార్యాచరణలో నడిపించి.. నాలోని నాయకత్వ గుణాన్ని ప్రేరేపించి, నాకు పరిపాలనా సామర్థ్యాన్ని కల్పించి, నన్ను చరితార్థుణ్ణి చేశారని తెలిపారు. మీరు శత వసంతాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను అంటూ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 70 ఏళ్లు పూర్తి చేసుకొని నేడు 71 వసంతంలోకి అడుగుట్టారు.. కేసీఆర్ పుట్టినరోజు సదర్భంగా పలువురు ప్రముఖులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా.. ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. బీఆర్ఎస్ నేతలు, శ్రేణులు కూడా పెద్ద ఎత్తున కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలను నిర్వహిస్తున్నారు. అయితే.. కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. ఎక్స్‌లో బర్త్‌డే విషెస్ చెబుతూ పోస్ట్ చేశారు సీఎం రేవంత్ రెడ్డి.. సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలంటూ ఆకాంక్షించారు.. రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతూ ప్రజాసేవలో నిమగ్నం కావాలని రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.

## ఉమేశ్ హత్యకేసులో ఐదురుగిరి అరెస్ట్: డిసిపి కోటిరెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి17(సాక్ష్యం): మేడ్చల్‌లో ఆదివారం పట్టపగలు జరిగిన ఉమేశ్ హత్య కేసు వివరాలను డీసీపీ కోటిరెడ్డి వివరించారు. ఈ కేసులో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశామని చెప్పారు. నిందితుల నుంచి 2 కత్తులు, 4 ఫోన్లు, 2 బైక్‌లను స్వాధీనం చేసుకున్నామన్నారు. 'హతుడు ఉమేశ్‌పై కామారెడ్డి పీఎస్‌లో 14 కేసులు ఉన్నాయి. మద్యానికి బానిసై కుటుంబసభ్యులను వేధించేవాడు. అతడి తీరుతో విసిగిపోయి సోదరుడు రమేశ్ హత్య చేశాడు. నలుగురితో కలిసి ఈ దారుణానికి పాల్పడ్డాడు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించాం' అని డీసీపీ తెలిపారు. మేడ్చల్‌లో జాతీయ రహదారి-44పై పట్టపగలు అందరూ చూస్తుండగానే ఉమేశ్‌ను అతని సొంత తమ్ముడు, చిన్నాన్న కుమారుడు వెంటాడి, వేటాడి కత్తులతో పొడిచి చంపిన ఘటన కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే.

## పోలీసులకు లిఖితపూర్వక వివరణ ఇచ్చిన పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి17(సాక్ష్యం): ఫామ్‌హౌస్‌కు సంబంధించి వివరాలు ఇవ్వాలని నోటీసుల్లో పోలీసులు పేర్కొన్నారు. దీంతో న్యాయవాదితో కలిసి వచ్చిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి మొయినాబాద్ పోలీసులకు సోమవారం లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చారు. కోడి పందాలు ఆడించిన ఫామ్ హౌస్ తనదేనని 2023 వర్రా రమేష్ కుమార్ రెడ్డికి లీజ్‌కు ఇచ్చినట్లు పోచంపల్లి పేర్కొన్నారు. రమేష్ కుమార్‌తో పాటు మరొకరి కూడా లీజ్‌కు ఇచ్చినట్లు వెల్లడించారు. లీజ్ పత్రాలను కూడా పోలీసులకు అందజేశారు పోచంపల్లి. లీజ్‌కు ఇచ్చిన భూమిని ఏపీకి చెందిన వ్యాపారి భూపతి రాజు శివ కుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ తీసుకున్నట్లు లేఖలో పేర్కొన్నారు. కోడి పందాలకు తనకు ఎలాంటి సంబంధం లేదని పోలీసులకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి వివరణ ఇచ్చారు. కాగా.. భూపతిరాజు శివకుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ అనే వ్యక్తి అదే ఫామ్‌హౌస్‌లో రెండు మూడు సార్లు పెద్దఎత్తన కోడిపందాలు, క్యాసినోలు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఇటీవల మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో మరోసారి కోడిపందాలు నిర్వహించాడు గబ్బర్ సింగ్. సంక్రాంతి పండగ తర్వాత మిగిలిన కోళ్లను ఫామ్‌హౌస్‌కు తీసుకువచ్చి కోడిపందేలు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఇందులో చాలామంది బిజినెస్‌మెన్స్, రియల్‌ఎస్టేట్ వ్యాపారులు కోడిపందాలకు హాజరయ్యారు. దీనిపై పక్కా సమాచారంతో ఎస్వోటీ పోలీసులు ఫామ్‌హౌస్‌పై దాడులు చేశారు. అయితే అప్పటికే పలువురు తప్పించుకోగా.. కొంతమందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కోళ్ల పందాలు నిర్వహిస్తున్న భూపతి రాజు శివకుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ దాడిలో మొత్తం 64 మందిని అరెస్టు చేశారు. పందాలకు వినియోగిస్తున్న రూ.30 లక్షల నగదు, 55 లగ్జరీ కార్లు, పందాల కోసం ఉపయోగించే 86 కోళ్లు, కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో 10 మంది తెలంగాణకు చెందిన వారు కాగా.. మిగిలిన వారు అంతా ఏపీ వాసులే. ఈ వ్యవహారంపై మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో గేమింగ్ చట్టం, జంతువులపై క్రూరత్వం నిరోధక చట్టం కింద కేసు నమోదు అయ్యాయి. అయితే ఈ ఫామ్‌హౌస్ యజమానిగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ ఉండటంతో ఆయనకు నోటీసులు నోలీసులు ఇవ్వగా, పోచంపల్లి శ్రీనివాస్ ఈ మేరకు వివరణ ఇచ్చారు.

## ఆరోగ్య సంరక్షణలో ఇండియా గ్లోబల్ లీడర్

### సీఎస్ఆర్ వైస్ ఛైర్‌పర్సన్ ఉపాసన కామినేని

బోస్టన్,ఫిబ్రవరి17(సాక్ష్యం): ఆరోగ్య సంరక్షణ, సరికొత్త ఆవిష్కరణల విషయంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఉందని, అపోలో సీఎస్ఆర్ వైస్ ఛైర్‌పర్సన్ ఉపాసన కామినేని పునరుద్ఘాటించారు. బోస్టన్‌లో జరిగిన హార్వర్డ్ ఇండియా బిజినెస్ ఫోరమ్ 2025లో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఆరోగ్యం విషయంలో నేడు అందివచ్చిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయం తీసుకోవడంతో పాటు, భారత్ అనుసరించే సంప్రదాయ ఆరోగ్య సంరక్షణ పద్ధతులు అనేక సమస్యలకు పరిష్కారం చూపుతున్నాయన్నారు.

అంతేకాకుండా, ప్రపంచానికే పరిష్కార మార్గాలను చూపిస్తున్నామని తెలిపారు. హెల్త్‌కేర్ రంగంలో ఏఐ, బిగ్ డేటాను ఏవిధంగా విస్తృతంగా వాడుతున్నదీ.. దాని సాయంతో వ్యాధి లక్షణాలు, నిర్ధారణ, తదితర విషయాలను రియల్‌టైమ్‌లో ఎలా అంచనా వేస్తున్నదీ ఉపాసన వివరించారు. అసలు వ్యాధుల బారిన పడకుండా ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేస్తూనే, ప్రాథమిక దశలోనే వ్యాధులను గుర్తించి తగిన వైద్యం అందించే విషయంలోనూ తన అభిప్రాయాలను పంచుకున్నారు. డిజిటల్ హెల్త్, యూపీఐ చెల్లింపులు, మారుమూల ప్రాంతాలకు టెలిమెడిసన్ ద్వారా వైద్య సేవలు అందించటం, భారత్‌లో ముఖ్యంగా హెల్త్, టెక్ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి ఉన్న అవకాశాలపై ప్రధానంగా చర్చించారు.'భవిష్యత్‌లో ఆరోగ్య సంరక్షణకు చేయాల్సింది వీలైనన్ని ఎక్కువ ఆస్పత్రులు కట్టడం కాదు. ప్రజలకు వాటి అవసరమే రాకుండా చేయటం. భారత్ ఇందుకు సంబంధించిన బ్లూప్రింట్‌ను సిద్ధం చేస్తోందని పేర్కొన్నారు.

## ప్రజల గుండెల్లోంచి కెసిఆర్‌ను తొలగించలేరు

### కేసీఆర్ బర్త్‌డే సందర్భంగా మొక్కలునాటిన ఎమ్మెల్యే
### ఫ్లెక్సీలుచించివేతపై మండిపడ్డ సబితా ఇంద్రారెడ్డి

రంగారెడ్డి,ఫిబ్రవరి17(సాక్ష్యం): కేసీఆర్ ఫ్లెక్సీలు, బ్యానర్లను మీరు చించేయొచ్చు కానీ.. ప్రజల గుండెల్లో నుంచి మాత్రం కేసీఆర్‌ను తొలగించలేరని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ప్రజల దృష్టిని మరల్చేందుకే చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ బర్త్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను చించేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. గత పదేండ్లలో ఏ నాయకుల ఫ్లెక్సీలను తాము చింపేయలేదని స్పష్టం చేశారు. కేసీఆర్ బర్త్ డే సందర్భంగా మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్లే గ్రౌండ్‌లో, చందన చెరువు కట్టపై ఆమె మొక్కలు నాటారు. అనంతరం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్‌కు భగవంతుడు నిండు నూరేళ్లు ప్రసాదించాలని ప్రార్థించారు. ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ కేసీఆర్ అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కేసీఆర్ బొమ్మ కనిపిస్తేనే భయం వేస్తోందని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమ నేతను రాష్ట్రంలో జీవించే హక్కు లేదని విమర్శించారని సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ చిల్లర మల్లర రాజకీయాలకు పాల్పడుతుందని ఆమె మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కేసీఆర్‌పై ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అని విమర్శించారు. 14 సంవత్సరాలు ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రిగా 10 సంవత్సరాలు సుదీర్ఘ పరిపాలన ప్రజలకు అందించిన ఘనత ఆయనదే అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాలను ఒకతాటిపై తీసుకొచ్చిన ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేశ్ రెడ్డి, సిద్దాల లావణ్య, దిండు భూపేశ్ గౌడ్, దీప్‌లాల్ చౌహాన్, అర్కల భూపాల్ రెడ్డి, శీను నాయక్, విజయలక్ష్మి, రామిడి రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నల్లబండగూడెంలో చిన్నగట్టు లింగమంతుల జాతర



**కోదాడ బరువరి 17 (సాక్ష్యం)** మండల పరిధిలోని నల్లబండ గూడెం గ్రామంలో రాష్ట్రస్థాయి మూడు పాల పండ్ల ఎడ్ల పందెలను పోరస్ జీఎమ్ అనిల్ బాబు, ప్రసాద్ రెడ్డి లు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ వార్డ్ కౌన్సిలర్ సామినేని నరేష్, నాయకులు సామినేని రమేష్, కనగాల రాధాకృష్ణ, మందలపు అనంత రాములు పాల్గొన్నారు. ముఖ్య అతిధులను నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమాన్ని తిలకించడానికి పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో యరమాల బెంజిమాన్, ముంద్ర శివరామకృష్ణ, క్రాంతి కుమార్, నేలవెల్లి నారాయణ, మాగంటి ముత్తయ్య, శరభయ్య, రంగారావు, మేకల ప్రతాప్, శ్రీను, గోపీనాథ్, కోళ్లూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# గుడిబండ గ్రామానికి చెందిన 40 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక



* టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సలీం కాంగ్రెస్ పార్టీలో చేరిక

**కోదాడ ఫిబ్రవరి 17 (సాక్ష్యం)** పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తూమాటి నాగిరెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని గుడిబండ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి సలీమ్ తో సహా 40 కుటుంబాలు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో సోమవారం చేరారు. ఈ సందర్భంగా వారి మెడలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పులి తిరుపతి బాబు ,పులి చలమయ్య, సురరపు వంశీ, పులి కేసు బాబు, పెడమర్తి బాబు, కందుకూరి ఉపేందర్, నవ్వరపు రమేష్, మందుల నరసయ్య, నూకపంగు లాజర్, పులి శ్రీను, పులి వెంకటి, ఎలమర్తి వంశీ, పులి రోశయ్య, పులి ప్రవీణ్, పులి రవీందర్, కష్టాల దిలీప్, ఎలమర్తి శ్రీను, నూకపంగ్ మహేష్, గడ్డం ఉపేందర్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, కుక్కడపు నాగరాజు, ఇర్ల నవరత్నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అబాకస్ పోటీ పరీక్షలలో కృష్ణవేణి విద్యార్థిని విజయం




**చిట్యాల ఫిబ్రవరి 17(సాక్ష్యం)** చిట్యాల పట్టణంలో కృష్ణవేణి విద్యాలయం ఐదవ తరగతి విద్యార్థిని ఏం అక్షర గ్లోబల్ లెవెల్ అబాకస్ పోటీ పరీక్షలలో విజేతగా నిలవడం జరిగింది.ఆదివారం నాడు రవీంద్రభారతిలో జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ పాల్గొని విజేత ఏం అక్షరకు అవార్డు అందజేయడం జరిగింది. పాఠశాల డైరెక్టర్ కే శ్రీధర్ ప్రధానోపాధ్యాయులు హరిశంకర్ విజేతను అభినందించడం జరిగింది అనంతరం మాట్లాడుతూ రాబోయే రోజుల్లో అబాకస్ వేదికగా గణితశాస్త్రంలో గొప్ప నైపుణ్యం సాధించాలని విద్యార్థులు నైపుణ్యం పెంపొందించుకోవాలని కృష్ణవేణి విద్యార్థులు ప్రతి పోటీ పరీక్షలో ముందుండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణాఫ్రికాలో నెల్సన్ మండేలా ఆత్మకథ పుస్తకావిష్కరణ



* చిట్యాలవాసి నెల్సన్ మండేలా ఆత్మకథ రచన
* దక్షిణాఫ్రికాలో తెలుగువారి సమక్షంలో ఆవిష్కరణ

**చిట్యాల ఫిబ్రవరి 17(సాక్ష్యం);** చిట్యాల మండలం నేరడ గ్రామానికి చెందిన రాపోలు సీతారామరాజు అనువదించిన నెల్సన్ మండేలా ఆత్మకథ స్వేచ్ఛ కోసం సుదీర్ఘ ప్ర యాణం పుస్తకమును దక్షిణాఫ్రికాలో గౌతమ్ లింగ ఆధ్వర్యంలో అక్కడ తెలుగు ప్రజల సమక్షంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినా ఎలిగేటి వేణు,తాళ్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ మండేలా పోరాటాన్ని సీతారామరాజు చక్కగా అనువదించారని కొనియాడారు పుస్తకంలో అనేక విషయాలను విశ్వసించారు తెలుగు సాహిత్య వేదిక ఇలాంటి మంచి రచనలు మరిన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ నున్నా, గుర్రాల నాగరాజు,కల్లూరి శ్రీకాంత్ బద్రి,కుప్పరాజు జయప్రకాష్, పెట్లూరి విక్రమ్, సంకు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.చిట్యాల మండలానికి చెందిన రచయిత అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తుండడం మండలానికి చెందిన కవులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి,కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి,కందిమల్ల రాంరెడ్డి,బ్రహ్మచారి, తెలంగాణ సాహితి జిల్లా అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, డాక్టర్ సాగర్ సత్తయ్య తదితరులు అభినందనలు తెలియజేశారు.


# ఎడ్ల పందాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



ఉత్తం పద్మావతి రెడ్డి

**కోదాడ ఫిబ్రవరి 17 (సాక్ష్యం)** కోదాడ మండల పరిధిలోని నల్ల బండ గూడెం లో నిర్వహిస్తున్న చిన్నగట్టు లింగమంతుల స్వామి జాతరలో భాగంగా నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఎడ్ల పందాలను కోదాడ శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతరలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని సమ్మక్క సారక్క జాతర తర్వాత తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద జాతరగా జరుపుకుంటున్న గొల్లగట్టు జాతర ను పూర్వకాలం నుండి నల్లబండగూడెంలో చిన్నగట్టు జాతరగా నిర్వహించుకుంటున్నారని యాదవ సోదరులందరికీ లింగమంతుల స్వామి ఆశీస్సులు కలగాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఇర్లా సీతారామిరెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ ఎర్రమల సుశీల బెంజిమెన్, ముంద్రా వెంకటేశ్వరరావు, సాయిబాబా దేవాలయ చైర్మన్ నల్లపాటి నరసింహారావు, నల్లపాటి శ్రీనివాసరావు, ఎర్రమల శ్రీనివాసరావు మాజీ ఎంపీటీసీ ఎర్రమల క్రాంతి కుమార్, రంగారావు, శివరామకృష్ణ, నారాయణ, ముత్తయ్య, శరభ య్య, గంగవరపు లక్ష్మణరావు,మాజీ కౌన్సిలర్ సామినేని నరేష్ బాబు , కాంగ్రెస్ పార్టీ నాయకులు సామినేని రమేష్ గుడి చైర్మన్ కె బాబు ,గోపి తదితరులు పాల్గొన్నారు.

# కులగణన, ఎస్సీవర్గీకరణలో మంత్రి ఉత్తమ్ పాత్ర కీలకం



**కోదాడ ఫిబ్రవరి 17 (సాక్ష్యం)** కుల గణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలను అసెంబ్లీలో ప్రవేశపెట్టి తీర్మానం చేయడం కాంగ్రెస్ మార్క్ విజయమన్నారు. దీనికి సహకరించిన కులగణన కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి కి తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ నాయకులు రాయపూడి వెంకటనారాయణ అభినందనలు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ .. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కుల గణన, ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సాహసోపేతమైందని అభివర్ణించారు. కాంగ్రెస్ తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పాత్ర కీలకమన్నారు. అంతేకాకుండా కృష్ణ జిల్లాలో నికర వాటా కోసం ఉత్తంకుమార్ రెడ్డి అలుపెరిగిన పోరాటం చేస్తున్నారని, తెలంగాణకు రావాల్సిన నీటి వాటా కోసం నిరంతరం కృషి చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చేస్తున్న సేవ నిజంగా అభినందనీయమన్నారు. రాష్ట్ర బాధ్యతలతో పాటు కోదాడ హుజూర్నగర్ అభివృద్ధికై కోట్ల రూపాయల నిధులను కేటాయిస్తూ రెండు నియోజకవర్గాలను అభివృద్ధి పదంలోకి తీసుకు వెళ్తున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత నిధులను కేటాయించి రెండు నియోజకవర్గాలను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుపుతారని వారి సారథ్యంలో పనిచేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు.

# మార్చ్ 8 నుండి తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలు

మార్చ్ 9న స్వామివారి కల్యాణ మహోత్సవం



**చిట్యాల ఫిబ్రవరి 17(సాక్ష్యం);** చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామంలో శ్రీ తిరుమలనాథ స్వామి కళ్యాణ మహోత్సవ లగ్నపత్రికను కార్యక్రమంను వైభవంగా నిర్వహించడం జరిగింది. ఆలయ చైర్మన్ ఓర్సు రాజు మాట్లాడుతూ మార్చ్ నెలలో తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలు అట్టహాసంగా నిర్వహించడం జరుగుతుంది.మార్చ్ 8న గుట్టపైకి ఫలహారం బండ్లు,9న స్వామివారి కల్యాణ మహోత్సవ ము, 10న తిరుమలనాథ స్వామి రథోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మర్రి జలంధర్ రెడ్డి,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్,పొట్లపల్లి చిన్న స్వామి, ఏర్పుల గణేష్,ముద్దసాని రమణారెడ్డి,నీలకంఠం లింగస్వామి, మాచర్ల యాదగిర,ఒర్సు శ్రీను, నూతి వెంకటేశం,ఎద్దుల రఘుపతి రెడ్డి,వేల్పుల నరసింహ,ఆవుల జానయ్య,బండారు వెంకన్న, ఎదుల అజిత్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి కంచర్ల గౌతంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ జన్మదిన సందర్భంగా అన్నారంలో రక్తదాన శిబిరం



* ఘనంగా సిద్ధార్థ జన్మదిన వేడుకలు
* మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు

**మిర్యాలగూడ డివిజన్ ఫిబ్రవరి 17 (సాక్ష్యం న్యూస్):** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని మిర్యాల మండల పరిధిలో మిర్యాలగూడ మండలం బి అన్నారం గ్రామంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) మరియు నల్లమోతు సిద్ధార్థ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ సేవా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామ యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి, సమాజ సేవలో తమ పాత్రను నిరూపించుకున్నారు. కార్యక్రమానికి హాజరైన గ్రామ ప్రజలు, యువకులు రక్తదానం ప్రాముఖ్యతను గుర్తించి ఉత్సాహంగా ముందుకు వచ్చారు.ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిట్టిబాబు నాయక్, తిరుపతమ్మ, (రాంబో) శ్రీను, కరీం, భిక్షం, లింగంపల్లి చిరంజీవి, సర్పంచ్ వీరా రెడ్డి, కాతోజు భిక్షమాచారి, సత్యనారాయణ, ఉమా రెడ్డి, నాగరాజు, చింటూ, శివ సయ్యద్ బాలే సయ్యద్ సత్యనారాయణ చారి తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# యాదాద్రి పవర్ ప్లాంట్ వద్ద కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు



* తెలంగాణకు మకుటం లేని మహారాజు కేసీఆర్
* మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు

**మిర్యాలగూడ డివిజన్ ఫిబ్రవరి 17 సాక్ష్యం న్యూస్)** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు వేడుకలు మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి వినూత్న రీతిలో యాదాద్రి పవర్ ప్లాంట్ మంజూరు చేసినందుకుగాను కృతజ్ఞతా పూర్వకంగా యాదాద్రి పవర్ ప్లాంట్ వద్ద కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.యాదాద్రి పవర్ ప్లాంట్ లో మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో.తెలంగాణ జాతిపిత,రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు మరియు బి ఆర్ ఎస్ పార్టీ అధినేత. కేసీఆర్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు & సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి పాల్గొన్నారు. దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామము నందు నిర్మితమవుతున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ (4 వేల మెగావాట్ల కెపాసిటీ) మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాములో 30 వేల కోట్ల రూపాయలతో మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా గ కేసీఆర్ జన్మదిన వేడుకలలో భాగంగా ప్లాంటు పరిసర ప్రాంత ప్రజలు భారీ కేకు కట్ చేసి ప్లాంట్ వద్ద జన్మదిన వేడుకలు జరపాలని నిర్ణయించారు.. ఈ వేడుకలకు మాజీ మంత్రివర్యులు , ప్రస్తుత సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డివ జిల్లా పార్టీ అధ్యక్షులు & దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ మాజీ ఎమ్మెల్యే లు నల్లమోతు భాస్కర్ రావు తిప్పన విజయసింహ రెడ్డి విచ్చేసి కేకు కట్ చేసి బి ఆర్ ఎస్ నాయకులకు తినిపించి కేసీఆర్కి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమములో దుర్గంపూడి నారాయణ రెడ్డి, చింతారెడ్డి శ్రీనివాస రెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, అంగోతు హాతీరాం నాయక్, కుందూరు వీరకోటి రెడ్డి, లావూరి మేగ్య నాయక్, ఎండి. యూసుఫ్, ధనావత్ బాలాజీ నాయక్, కుర్రా సేవ్య నాయక్,సోము సైది రెడ్డి,కటికం సైదులు రెడ్డి, కుర్రా శ్రీను నాయక్, రమావత్ వినోద్ నాయక్, రాయికింది సైదులు, నల్లబద్దీ సైదయ్య, కొనకంచి సత్యనారాయణ, నేనావత్ కోటియ నాయక్, లాల్ అహ్మద్, వెంకట్ రెడ్డి, రఫీ భాయ్,వీర నాయక్, మాలవత్ రవీందర్ నాయక్, బ్రహ్మచారి, సచిన్ నాయక్, దస్రు నాయక్, దూదియ రమేష్ నాయక్, షేక్ ఇమ్రాన్, అక్కురం, రూపావత్ రమేష్ నాయక్ , శ్రీను నాయక్ బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే వీరేశంను కలిసిన గోకులకృష్ణ యాదవ సంఘం సభ్యులు



**చిట్యాల ఫిబ్రవరి 17(సాక్ష్యం);** చిట్యాల పట్టణంలో శ్రీ గోకులకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశమును మర్యాదపూర్వకంగా కలసి పట్టణంలో సంఘం భవన నిర్మాణానికి సహకారాన్ని అందించాలని కోరడం జరిగింది. ఎమ్మెల్యే స్పందిస్తూ రాబోయే రోజుల్లో కచ్చితంగా యాదవ సంఘం అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని భవనం ఏర్పాటుకు ఖచ్చితంగా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు ఏళ్ల చంద్రశేఖర్ యాదవ్,కడారి సత్యనారాయణ, సాగర్ల మహేష్,నీలా నరేష్, నారాబోయిన నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెలిమినేడులో ఘనంగా కెసిఆర్ పుట్టిన రోజు వేడుకలు



**చిట్యాల ఫిబ్రవరి 17(సాక్ష్యం);** చిట్యాల మండలము వెలిమినేడు గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో జరిగిన అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఆరూరి శ్రీశైలం,దేవి రెడ్డి సుధాకర్ రెడ్డి, బొంతాల రామకృష్ణారెడ్డి,నెర్లకంటి నరసింహారెడ్డి,నాతి శ్రీనివాస్, చిరుగోని రవి,బొడ్డుపల్లి శ్రీను, సూర్య ప్రకాశ్ రెడ్డి,గోలి అంజయ్య, పప్పు చంద్రశేఖర్,ఏరుకొండ లక్ష్మయ్య,శ్రీకాంత్ రెడ్డి,ముత్తయ్య, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు..



**చిట్యాల 17(సాక్ష్యం);** చిట్యాల పట్టణంలో బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది అనంతరం మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ఎన్నో సంక్షేమ పథకాలు అందించి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కురెళ్ల లింగస్వామి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య,జిట్ట బొందయ్య,కన్నబోయిన శ్రీశైలం, ఆగు అశోక్,ఆవుల ఆనంద్, రుద్రవరం యాదయ్య,బోల్గురి సైదులు,జిట్టా శేఖర్,ఉప్పలపల్లి నగేష్,గణేష్,ముజ్జు,పోకల రాములు,ప్రతాపరెడ్డి,కంభంపాటి నరసింహ,కునూరు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేరడుగొమ్ములో మాజీ ముఖ్య మంత్రి జన్మదిన వేడుకలు




**దేవరకొండ; నేరేడుగొమ్ము. ఫిబ్రవరి 17 (సాక్ష్యం)** నేరేడుగొమ్ము మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు వేడుక ఘనంగా నిర్వహించడం జరిగింది. మాజీ పి ఏ సి ఎస్ ముక్క మాల బాలయ్య మాట్లాడుతూ. టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆదేశానుసారం నేరడుగొమ్ము లో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేతావత్ రవీందర్,అరేకంటి రాములు,మకట్ లాల్,కోట్ల కృష్ణ, నాయకులు కార్యకర్తలు కేసీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన ఇసుక లారీ

* ఏటూరు నాగారం కి చెందిన అనిల్ కు తీవ్ర గాయాలు
* పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలింపు



**ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 17(సాక్ష్యం)** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చిన్నబోయినపల్లి తాడ్వాయి మధ్యలో 163 జాతీయ రహదారి పై ద్విచక్ర వాహనాన్ని ఇసుక లారీ. వేగంగా వచ్చి ఢీకొట్టడంతో ఏటూరునాగారం గ్రామానికి చెందిన పండగ అనిల్ కు తీవ్ర గాయాలు కావడం జరిగింది. వెంటనే 108 లో ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో ప్రధమ చికిత్స చేసిన వైద్యులు వరంగల్ ఎంజీఎం తరలించారు.

## ఏడు కోట్ల నిధులతో బీటీ రోడ్డు పనుల పున ప్రారంభం



**ఆర్మూర్, సాక్ష్యం, ఫిబ్రవరి 17 :** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో పోచమ్మ గల్లీలో పోచమ్మ టెంపుల్ నుండి పిప్రి వరకు సుమారు ఏడు కోట్ల రూపాయల బిటి రోడ్డు పనులను సోమవారం ఆర్మూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి పున ప్రారంభం చేశారు. అభివృద్ధి పనులను 13, 33, 34 వార్డు పెద్దమనుషుల తో కలిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. నూతన రోడ్డు వేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని ఓడించండి




**ఆర్మూర్, ఫిబ్రవరి 17 (సాక్ష్యం) :** త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని ఓడించాలని, పట్టబద్రులందరూ ఆలోచించి ఓటు వేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు కోరారు. ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని శాస్త్రి నగర్ లో గల సిపిఎం కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ప్రధానంగా బిజెపి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయటం, ఆదానీ, అంబానీలకు కట్టబెట్టడం తప్ప మరొకటి లేదని అన్నారు. సామాన్య ప్రజలపై భారాలు వేస్తూ ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. గత పది సంవత్సరాల్లో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఒక్క ఉద్యోగం కల్పించలేదని కార్మికులకి పని భారాన్ని పెంచుతూ పెట్టుబడిదారులకు లాభాలు తీసుకొచ్చే విధంగా చట్టాలను మారుస్తుందని అన్నారు. దేశంలో పేదలకు ఉపయోగపడే సబ్సిడీలను తొలగించి బలిసినోళ్లకు బిజెపి దోచి పెడుతుందని అన్నారు. కలిసి మెలిసి ఉన్న ప్రజల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ధి కోసం మతోన్మాదాన్ని రెచ్చగొడుతుందని, అందుకే ఆ పార్టీని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడించాలని మేధావులను సిపిఎం నాయకులు కోరారు. ఈ సమావేశం లో సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు, ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్, పట్టణ కార్యదర్శి కుతడి ఎల్లయ్య, భూమన్న, కుల్దీప్ శర్మ లు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వైద్య శిబిరాన్ని పరిశీలించిన డిఎంహెచ్వో రాజశ్రీ



**ఆర్మూర్, సాక్ష్యం, ఫిబ్రవరి 17 :** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ఆర్మూర్ ఏరియా ఆసుపత్రిలో జిల్లా కంటి వైద్య నిపుణుడు భుజంగారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న కంటి వైద్య శిబిరాన్ని డిఎంహెచ్ఓ రాజశ్రీ సోమవారం పరిశీలించారు. పోచంపాడు, మోర్తాడ్ కేజీబీవీ విద్యార్థులకు శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో రమేష్, ఆర్మూ ర్ ఆస్పత్రి సూపరిండెంట్ రవికుమార్, వైద్యుడు అమృ త్ రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నవీపేటలో ఘణంగా కేసీఆర్ జన్మదినోత్సవం



**నవీపేట,సాక్ష్యం , ఫిబ్రవరి -17 .** నవీపేట మండలంలో సోమవారం మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినాన్ని మండల బీఆరెస్ ఆద్వర్యంలో ఘణంగా నిర్వహించారు .స్థానిక ప్రభుత్వఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు నర్సింగ్ రావు నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటూ తెలంగాణా రాష్ట్రాన్ని సాధించడంతో పాటు పది సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని సుభిక్షంగా పాలించాడని అన్నారు. ఆయన పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు . కాగా మోసపూరిత, అమలు చేయలేని వాగ్దానాలతో కాంగ్రెస్ అదికారం లోకి వచ్చిందని విమర్శించారు . ఏడాది కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అభివృద్దిలో వెనకబడిపోయిందని , హామీల అమలులో విఫలమయిందని దుయ్యబట్టారు .

మళ్లీ కేసీఆర్ పాలన కో సం రాష్ట్ర ప్రజానీకం ఎదురుచూస్తున్నదన్నారు .మళ్లీ కేసీఆర్ అధికారం లోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురికి పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశా రు ..పార్టీ నాయకులు ప్రవీణ్, తెడ్డు పొశెట్టి, మోహన్ ,సురిబాబు ,రమేశ్ మల్లేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్‌ని మించిన ఘనుడు రేవంత్ రెడ్డి

* మోసపూరిత హామీలు ఇవ్వడంలో దిట్ట
* 33 ఏళ్లు సర్వీస్ చేసిన ఉద్యోగస్తులు వారు గ్రాడ్యూటీ లు, అలవెన్స్ తీసుకోవాలంటే 10% కమిషన్ లంచాలు చెల్లించాల్సిందే..
* ఇది తెలంగాణ దౌర్భాగ్యం
* మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్



**మిర్యాలగూడ డివిజన్ ఫిబ్రవరి 17 (సాక్షం న్యూస్)** మోసపూరితమైన వాగ్దానాలు చేయడం అమలు చేయకపోవడంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ ని మించిపోయాడని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు. ఆయన ఖమ్మం నల్గొండ, వరంగల్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి గెలుపు కోసం సోమవారం నల్గొండ జిల్లాలో సుడిగాలి పర్యటన చేశారు. అందులో భాగంగా సోమవారం మిర్యాలగూడలో పర్యటించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని విగ్నేశ్వర ఎస్టేట్స్ మినీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన ప్రెస్ కాన్ఫరెన్స్ లో మాట్లాడారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలు ఇతర అలవెన్స్ లు వెంటనే ఇస్తానని హామీ ఇచ్చి నేటి వరకు కూడా అమలు చేయలేదని ఈటెల రాజేంద్ర పేర్కొన్నారు . ఈ ప్రభుత్వంపై ప్రజలు, ఉపాధ్యాయులు వ్యతిరేకంగా ఉన్నారని తన పర్యటనలో బిజెపికి అవకాశం ఇచ్చి ఉంటే బాగా ఉండేదని అనుకుంటున్నారని ఈ ఎమ్మెల్సీ లో బిజెపి అభ్యర్థులకు వేసి గెలిపిస్తామని ఉపాధ్యాయులు, లెక్చరర్స్ అంటున్నారని చెప్పారు. మోడీ నమ్మకంతో ఢిల్లీ మహారాష్ట్ర హర్యానా లో బిజెపికి పట్టం కట్టారని చెప్పారు. ఈ ప్రభుత్వం పాలనలో రిటైర్డ్ ఉద్యోగులు తమ గ్రాడ్యుటీలు తీసుకోవాలన్న 10% కమిషన్ ఇచ్చి తీసుకునే దుస్థితికి వచ్చిందని పేర్కొన్నారు. 2021 నుంచి పిఐఎస్ పథకంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ తుంగలో తొక్కారని, మొన్నటి ఎన్నికల్లో ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే పిబిఎస్ ఫండ్ ను వెంటనే రిలీజ్ చేస్తానని చెప్పారని ఆ హామీ కూడా నేటికి నోచుకోలేదని చెప్పారు .ఇటువంటి పరిస్థితి నా జీవితంలో ఎన్నడూ చూడలేదని అన్నారు. మోడల్ స్కూల్, గిరిజన పాఠశాలలు, కేంద్రీయ పాఠశాలలు ఉపాధ్యాయులకు నెల నెల జీతం అందించలేదనీ ఇటువంటి సమర్థ ప్రభుత్వం వలన ఉపాధ్యాయలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. భారత్ జాతి గౌరవం ను ప్రపంచ స్థాయిలో నిలబెట్టిన ఘనత మోడీదనీ ఆయన బాటలో మనమందరం నడవాల్సిన అవసరం ఉండాలని చెప్పారు. ఈ యొక్క ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీ కానీ ఇతరులను గెలిపించిన ప్రయోజనం ఏమీ ఉండదని ఆయన పేర్కొన్నారు. అది భారతీయ జనతా పార్టీ చెందిన అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించడం వలన శాసనమండలి, శాసనసభలో ఉపాధ్యాయ మోడల్స్ స్కూల్స్ సమస్యలను పరిష్కరించేందుకు ఒత్తిడి చేసే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం ఇంటర్నెట్ అనే కొత్త పథకం ప్రవేశపెట్టిందని నెలకు 5000 రూపాయలు స్టాఫ్ ఉంటుందని అదేవిధంగా ఉద్యోగ అవకాశాన్ని కల్పిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు తప్ప చేతల్లో లేదని ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని చెప్పారు. ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ రెడ్డి మాట్లాడుతూ సంవత్సర కాలం అవుతున్న ఉపాధ్యాయులకు ఇవ్వవలసిన మూడు డిఏ నేటి వరకు కూడా మంజూరు చేయలేని అసమర్థ ప్రభుత్వం ను తరిమి కొట్టాలన్నారు . ఈ ఏడాది ఎనిమిది ఎనిమిది వేల మంది ఉద్యోగులు రిటైర్డ్ అయితే వారికి రావాల్సిన గ్రాడ్యుటీలను ఇంతవరకు చెల్లించని అధ్వానమైన ప్రభుత్వం ఇదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సాధినేని శ్రీనివాసరావు, బిజెపి జిల్లా నాయకులు భేటీ సుభాష్ రెడ్డి, పాపారావు, ఇది మహిళా నాయకురాలు సునీత రెడ్డి, కంకణాల నివేదిత రెడ్డి, మిర్యాలగూడ బిజెపి మాజీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, బంటు సైదులు, ఎడ్ల సైదులు, కన్మంత్ రెడ్డి అశోక్ రెడ్డి, ఓబీసీ సెల్ అధ్యక్షుడు మండల సోములు మిర్యాలగూడ ఒకటో పట్టణ, రెండో పట్టణ బిజెపి అధ్యక్షులు బంటుగిరి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి దారుణ హత్య



**నిజామాబాద్ క్రైం, సాక్ష్యం, ఫిబ్రవరి 17 :** నిజామాబాద్ నగరంలోని నాగారం చెందిన యువకుడు ఇందల్వాయి అటవి ప్రాంతంలో దారుణ హత్యకు గురయ్యాడు. ఈ సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. నాగారంలోని 300 క్వార్టర్స్ బీడీ వర్కర్స్ కాలనీకి చెందిన ఈనెల 15న ఇంటి నుంచి వెళ్లిన యువకుడి తిరిగి రాలేదు. అతని భార్య నిజామాబాద్ ఐదోవ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. సోమవారం ఇందల్వాయి అటవీ ప్రాంతంలో ఓ యువకుడి కాలిన స్థితిలో మృతదేహం లభ్యమయింది. పోలీసులు జిల్లాలో మిస్సింగ్ కేసులను పరిశీలించారు ఈ పరిశీలనలో రెండు రోజుల క్రితం మిస్సింగ్ అయిన వ్యక్తి ఒంటిపై ఉన్న దుస్తులు ఆధారంగా చేసుకుని అతడిని నాగారంకు చెందిన యువకుడిగానే గుర్తించారు. రెండు రోజుల క్రితం కేబుల్ ఆపరేటర్ టెక్నీషియన్ గా పనిచేసిన యువకుడిని అతని సన్నిహితులే ఆటోలో తీసుకువెళ్లినట్టు గుర్తించారు. వారే యువకుడిని హత్య చేసి ఆనవాళ్లు దొరక్కుండా ఉండేందుకు దహనం చేశారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. యువకుడి హత్య గల కారణాలను పరిశీలిస్తున్నారు.

## పసుపు క్వింటాలుకు రూ.17 వేలు ఇవ్వాలి




* ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున దీక్ష విరమణ

**ఆర్మూర్, సాక్ష్యం, ఫిబ్రవరి 17:** నిజామాబాద్ జిల్లాలో అధికంగా సాగయ్యే పచ్చ బంగారం పసుపు పంటకు క్వింటాలుకు రూ. 17 వేలు గిట్టుబాటు ధర ఇవ్వాలని కోరుతూ సోమవారం ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రైతులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. రిలే నిరాహార దీక్షలో అంకాపూర్ కు చెందిన వినోద్ రెడ్డి, నక్కల రాములు, ముత్యం రెడ్డి, వన్నెల గంగారెడ్డి రిలే నిరాహార దీక్ష చేశారు. నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్, బాల్కొండ, నిజామాబాద్ రూరల్ , మెట్పల్లి, నిర్మల్ నియోజకవర్గాలకు చెందిన పలువురు రైతులు పసుపు పంటకు మద్దతు ధర 17000 చెల్లించాలని చేపడుతున్న రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపి దీక్షలో పాల్గొన్నారు. పసుపు రైతులు 8 నెలలు పంట పండించిన గిట్టుబాటు ధర రాక నష్టపోతున్నారని రైతులు వివరించారు. రైతులు పెట్టిన పెట్టుబడులు సైతం రావడం లేదన్నారు. పసుపు రైతులను ఆదుకోవడం కోసం ప్రభుత్వం క్వింటాలుకు 17 వేలు మద్దతు ధర ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ రిలే నిరాహార దీక్షలు ఈనెల 21 వరకు చేస్తామని మొదట ప్రకటించారు. దీనికి పోలీసుల అనుమతి సైతం పొందారు. తీరా ఈ రైతులు రిలే నిరాహార దీక్ష చేపట్టగానే సిఐ సత్యనారాయణ గౌడ్ దీక్ష శిబిరం వద్దకు వచ్చి ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రిలే నిరాహార దీక్ష చేపట్టడాన్ని నిలిపివేయాలని కోరారు.

ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రిలే నిరా హార దీక్ష చేయడం కోడ్ ను ఉల్లంఘించినట్లు అవుతుందని వివరించారు. దీంతో దీక్షలో కూర్చున్న రైతులు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పోలీసుల సూచన మేరకు రిలే నిరాహార దీక్షలను విరమిస్తున్నట్లు ప్రకటించారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత తిరిగి దీక్షల తేదీలను ప్రకటిస్తామని చెప్పారు. రైతులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరానికి సిపిఎం నాయకులు వచ్చి సంఘీభావం ప్రకటించారు.

## కేంద్ర బడ్జెట్లో సవరణలు చేయాలని 18, 19న జిల్లాలో వామపక్షాల నిరసన




**నిజామాబాదు అర్బన్ ఫిబ్రవరి, 17 సాక్ష్యం న్యూస్ :** సిపిఎం పార్టీ కార్యాలయంలో వామపక్ష పార్టీల సమావేశం నిర్వహించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో కార్పొరేట్ కంపెనీలకు దారులకు అనుకూలంగా కేటాయింపులు చేయటాన్ని నిరసిస్తూ పేద మధ్యతరగతి ప్రజలకు బడ్జెట్లో కేటాయింపులను పెంచాలని. వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ కూలీ రేట్ల పెంపుదలతో పాటు బడ్జెట్లో రెండున్నర లక్షల కోట్లను కేటాయించాలని. దేశంలో అత్యంత సంపన్నుల పైన నాలుగు శాతం పన్నులను విధించాలని. స్కీమ్ వర్కర్ల పైన కేటాయింపులను పెంచి కనీస వేతనాలను అమలు జరపాలని. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన కార్యక్రమాలకు దేశవ్యాప్తంగా వామపక్ష పార్టీలు పిలుపునివ్వడం జరిగిందని. సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు అన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన హామీల అమలు కోసం నిధులను కేటాయించకపోగా నిజాంబాద్ జిల్లా కేటాయించిన పసుపు బోర్డుకు కానీ రైల్వే మార్గాల ఏర్పాటుకు కానీ ఈ బడ్జెట్ లో నిధులు కేటాయించకపోవడం దాని కొరకు ఈ ప్రాంతాల నుండి ఎన్నికైనటువంటి పార్లమెంట్ సభ్యులు నోరు మెదపకపోవడం శోచనీయమని ఇప్పటికైనా బడ్జెట్లో కేటాయింపులను పెంచి ఈ ప్రాంత ప్రజలను ఆదుకోవాలని లేనిపక్షంలో ప్రజల తిరస్కారానికి గురికావాల్సి వస్తుందని తెలిపారు.

ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ద వెంకట్ రాములు సిపిఐ నాయకులు రఘురాం, న్యూ డెమోక్రసీ నాయకులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అరవింద్ ను సన్మానించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



**నిజామాబాద్ అర్బన్ , ఫిబ్రవరి 17( సాక్ష్యం):** నిజామాబాద్ పసుపు బోర్డు సాధించిన తర్వాత మొదటిసారిగా ఇందూరు నగరానికి వచ్చిన పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ. కార్యక్రమంలో బీజేపీ జిల్లాఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మి నారాయణ, బీజేపీ నాయకులు మఠం పవన్, బట్టికిరి ఆనంద్ పాల్గొన్నారు.

## రెసిడెన్షియల్ స్కూల్ కోసం స్థల పరిశీలన జరిపిన కలెక్టర్



**నిజామాబాద్ కలెక్టరేట్, ఫిబ్రవరి 17( సాక్ష్యం) :** అన్ని హంగులతో ప్రభుత్వం నూతనంగా నిర్మించదల్చిన సమీకృత రెసిడెన్షియల్ విద్యా సంస్థలు, వసతి గృహ సముదాయం కోసం మెండోరా మండలం పోచంపాడ్ లోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు చెందిన స్థలాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం పరిశీలించారు. స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ఈ ప్రాంతాన్ని సందర్శించిన జిల్లా పాలనాధికారి, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి అనువైన పరిస్థితులు, అనుకూల వాతావరణం తదితర అంశాలను పరిశీలించారు. ఇరవై ఐదు ఎకరాల స్థలం అవసరం ఉన్నందున, సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు పంపాలని మెండోరా తహసీల్దార్ సి. సంతోష్ రెడ్డిని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్.ఐ వేణుగోపాల్, సర్వేయర్ మమత, సంబంధిత అధికారులు ఉన్నారు.

## రూ. కోటీ 30 లక్షల పోగొట్టుకుని..

### ఆత్మహత్య చేసుకున్న యువకుడు

**కామారెడ్డి, సాక్ష్యం , ఫిబ్రవరి 17 :** ఆన్ లైన్ బెట్టింగ్ కు మరో యువకుడు బలయ్యాడు. అధిక డబ్బుకి ఆశ పడి ప్రాణల మీదకు తెచ్చుకుంటున్నారు. అలాగే ఇప్పుడు కామారెడ్డి పట్టణంలోని దేవునిపల్లికి చెందిన చాకలి చింటు (27) ఆన్ లైన్ బెట్టింగ్ లో ఏకంగా రూ.కోటీ 30 లక్షలు పోగొట్టుకున్నాడు. అప్పులు పెరగడంతో మార్గం లేక ఆత్మహత్య కు పాల్పడ్డాడు. మనస్తాపానికి గురైన చింటు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు దేవునిపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# ఆర్టీసీ బస్సు ఓవర్‌లోడ్ ..



ఎల్లారెడ్డిపేట: ఆర్టీసీ బస్సుగాడి తప్పుతున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు స్కీంతో ప్రయాణికులు అష్టకష్టాలు పడుతున్నారు. సరిపడా బస్సులు లేక, ఉన్న బస్సుల్లో ఓవర్ లోడ్‌తో ప్రయాణం నరకమవుతున్నది. తాజాగా సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం వన్‌పల్లి నుంచి సిరిసిల్లకు వెలుతున్న బస్సులో 110 మంది ప్రయాణికులు ఎక్కడంతో బస్సు మొరాయించింది.ఓవర్‌లోడ్ కారణంగా అల్మాస్‌పూర్‌లోని మల్లికార్జున స్వామి ఆలయం వద్ద నిలిచిపోయింది. డ్రైవర్, కండక్టర్ ఎంత చెప్పినా ఎవరు కూడా బస్సు దిగేందుకు ఒప్పుకోలేదు. దీంతో గమ్యస్థానాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కాగా, పరిమితికి మించి ఎక్కించుకోవడం సరికాదని, ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిదని ప్రయాణికులు ప్రశ్నించారు. అదనపు బస్సులు నడపాలని ఆర్టీసీ యాజమాన్యాన్ని కోరారు.

# ఖమ్మం స్టేషన్‌లో చురుకుగా పునరుద్ధరణ పనులు

### ఖమ్మం వూదుగా పలు రైళ్ల రద్దు

ఖమ్మం,: దక్షిణ మధ్య రైల్వే పరిధిలో కాజీపేట-విజయవాడమధ్య మూడో రైల్వే లైన్ పనులు చకచక కొనసాగుతున్నాయి. రైల్వే అమృత్ పథ కం కింద ఈ పనులు చేపట్టారు. ఖమ్మం వూదుగా హైద రాబాద్, వరంగల్, విజయవాడ పరిధిలో పలు రైళ్లను రద్దు చేసి మరీ వేగంగా పనులు చేస్తున్నారు. ప్రస్తుతం ఖ మ్మం రైల్వే స్టేషన్ సవూపంలో ఇంటర్‌లాకింగ్ పనులు జరుగుతున్నాయి. దీని కోసం ఖమ్మం రైల్వే స్టేషన్‌లో రెండో ప్లాట్ ఫామ్‌ను కొంత మేర కూల్చివేశారు. కొండపల్లి నుంచి కాజీపేట వరకు పలు స్టేషన్లలో ఇప్పటికే లైన్ నిర్మాణం పూర్తయింది. మిగిలిన చోట్ల పనులు స్పీడప్ చేసి జూన్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కొండపల్లి - మధిర మధ్య మూడో లైన్ నిర్మాణం పనులు పూర్తికాగా ఇటీవల ట్రయల్ రన్ కూడా నిర్వహించారు. మధిర నుంచి మోటమర్రి వరకు మూడో లైన్‌ను మార్చి వరకు, మోటమర్రి నుంచి పందిళ్లపల్లి స్టేషన్? వరకు ఏప్రిల్ లోపు పనులు పూర్తి చేయాలని ఎ'లాన్?చేస్తున్నారు. ఈ పనుల కారణంగా పలు రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఇదంతా పూర్తయ్యాక ఖమ్మం నుంచి డోర్నకల్ వరకు, ఆ తర్వాత మహబూబాబాద్‌వరకు పనులు చేయనున్నారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో కాజీపేట-విజయవాడ మధ్య మూడో రైల్వే లైన్‌పనుల కారణంగా ఖమ్మం వూదుగా విజయవాడ, వరంగల్ వైపు వెళ్లే పలు రైళ్లను ఫిబ్రవరి 10 నుంచి 20వ తేదీ వరకు రద్దు చేశారు.

మరికొన్ని రైళ్లను దారి మళ్లించారు. అయితే రద్దయిన రైళ్లలో కొన్నింటిని నిర్ణీత తేదీల్లో నడిపించేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. భద్రాచలం -విజయవాడ, డోర్నకల్- విజ యవాడ ప్యాసింజర్లు, గోల్కొండ, శాతవాహన, ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈనెల 10 నుంచి పది రోజుల వర కు రద్దు చేశారు. ఖమ్మం వూదుగా నడిచే 107 రైళ్లలో 30 రైళ్లను పూర్తిగా రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని అధికారులు సూచించారు.

# ఢల్లీ బీజేఎల్పీ సమవేశం 19కి వాయిదా

### సిఎం ఎంపికలో బిజెపి మల్లగుల్లాలు

నూఢిల్లీ, బీజేపీ శాసనసభాపక్ష సమావేశం వాయిదా పడిరది. సోమవారం జరగాల్సిన బీజేఎల్పీ సమావేశాన్ని అధిష్ఠానం ఫిబ్రవరి 19 వతేదీ మంగళవారానికి వాయిదా వేసింది. దీంతో తదుపరి సిఎం ఎవరన్న విషయం మరింత ఆలస్యం కానుంది. 8ననే ఫలితాలు వచ్చినా సిఎం అభ్యర్థిని ఎంపికచేయడంలో బిజెపి మల్లగుల్లాలు పడుతోంది. సోమవారం ఢల్లీ నూతన ముఖ్యమంత్రి ఎవరనే విషయానికి తెరపడుతుందని అంతా భావించారు. కాగా, ఢిల్లీ పార్టీ కార్యాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు జరగాల్సిన సమావేశం వాయిదా పడిరది. దీంతో నూతన సీఎంపై ఉత్కంఠ కొనసాగుతున్న వేళ మరో రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఫిబ్రవరి 19న జరిగే సమావేశంలో బీజేఎల్పీ నేతను ఎన్నుకోనున్నారు. ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికైన 48 మంది బీజేపీ ఎమ్మెల్యేలు పాల్గొనను న్నారు. అలాగే కమలం పార్టీ ఎంపీలు సైతం హాజరుకానున్నారు. బీజేఎల్పీ నేత ఎన్నిక తర్వాత ఎమ్మెల్యేలు లెఫ్టినెంట్ గవర్నర్‌ను కలవనున్నారు. ఇప్పటికే ఢల్లీ ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం కోర్డినేటర్లుగా వినోద్ తావ్డే, తరుణ్ చుగ్‌లను బీజేపీ అధిష్ఠానం నియమించింది. మరోవైపు ఫిబ్రవరి 20న ముఖ్యమంత్రి, మంత్రివర్గ ప్రమాణ స్వీకారానికి తేదీ సైతం ఖరారు చేసింది. కాగా, ఢల్లీ ముఖ్యమంత్రి రేసులో పర్వేష్ వర్మ(న్యూ ఢల్లీ), రేఖా గుప్తా (షాలిమార్ బాగ్), విజేందర్ గుప్తా (రోహిణి), సతీష్ ఉపాధ్యాయ్ (మాల్వియా నగర్), ఆశిష్ సూద్ (జనక్‌పురి), పవన్ శర్మ (ఉత్తమ్ నగర్), అజయ్ మహావార్ (ఘోండా) ఉన్నారు. ఏడాది ఫిబ్రవరి 5న జరిగిన ఢల్లీఅసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగరవేసిన సంగతి తెలిసిందే. దాదాపు 27 ఏళ్ల తర్వాత కమలం పార్టీ అక్కడ అధికారంలోకి రానుంది. మొత్తం 70 అసెంబ్లీ స్థానాల్లో 48 స్థానాలను బీజేపీ కైవలం చేసుకుంది.

ఆమ్ ఆద్మీ పార్టీ కేవలం 22 స్థానాలకే పరిమితమైంది. ఆ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్‌తో పాటు పలువురు కీలక నేతలు ఓటమి పాలయ్యారు. కాగా, ప్రస్తుతం ఢల్లీ సీఎం ఎవరనే విషయం ఉత్కంఠ కొనసాగుతోంది

# అప్పుల బాధ్యతో నలుగురి ఆత్మహత్య

### కర్ణాటక మైసూరులో ఘటన

బెంగళూరు,అప్పుల బాధ తట్టుకోలేక ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఆత్మహత్య చేసుకున్న ఘటన కర్నాటకలోని మైసూరులో జరిగింది. విశ్వేశ్వరయ్య నగర్‌లో నివసిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. అప్పుల వారి ఒత్తిడి భరించలేకే ఓ కుటుంబం బలవంతంగా ప్రాణాలు తీసుకున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. మృతులను మైసూర్‌కు చెందిన వ్యాపారి చేతన్ (45), అతని భార్య రూపాలి (43), కుమారుడు కుశాల్ (15), చేతన్ తల్లి ప్రియంవద (65) గా గుర్తించారు. భార్య, కుమారుడు, తల్లికి విషమిచ్చి చంపిన అనంతరం చేతన్ ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఆత్మహత్యకు ముందు చేతన్ అమెరికాలో ఉన్న అతడి సోదరుడికి కాల్ చేసి, తాము కొంతకాలంగా ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని.. అప్పుల వారినుంచి వస్తున్న ఒత్తిడిని తట్టుకోలేక కుటుంబంతో సహా ప్రాణాలు తీసుకుంటున్నట్లు చెప్పి ఫోన్ కట్ చేశాడు. అతడి సోదరుడు తిరిగి చాలాసార్లు.ఫోన్ చేసినా ఎలాంటి స్పందన లేకపోవడంతో స్థానికంగా ఉన్న బంధువులకు విషయం చెప్పాడు. వెంటనే వారు మైసూర్‌లో చేతన్ కుటుంబం నివసిన్తున్న సంకల్ప్ సెరీన్ అపార్ట్‌మెంట్‌కు చేరుకున్నారు. అయితే అప్పటికే అపార్ట్‌మెంట్‌లోని తమ ఎ'లాట్‌లో చేతన్ ఉరివేసుకుని కనిపించగా, అతడి భార్య, కుమారుడు విగతజీవులుగా పడిఉన్నారు. పక్కనే ఉన్న మరో అపార్ట్‌మెంట్‌లోని ఎ'లాట్‌లో అతడి తల్లి మృతదేహం కనిపించింది. ఈ సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని స్థానికులను విచారించారు. ఈ కుటుంబం గత పదేళ్లుగా అపార్ట్‌మెంట్‌లో నివసిస్తోందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నట్లు ఎప్పుడూ కనిపించలేదని వారు తెలిపారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# కెంటకీ వరదల్లో 8కి చేరిన మృతుల సంఖ్య

### జార్జియా, ఫ్లోరిడాలకు టోర్నడో హెచ్చరికలు జారీ

న్యూయార్క్, అమెరికాలోని కెంటకీలో వచ్చిన మెరుపు వరదల్లో మృతుల సంఖ్య పెరిగి 8కి చేరింది. అక్కడి ఒబియాన్ నదికి సంరక్షణగా నిర్మించిన కట్ట తెగిపోవడంతో ఒక్కసారిగా సవూప ప్రాంతాలు జలమయం అయ్యాయని ఒబియాన్ కౌంటీ మేయర్ వెల్లడిరచారు. ఆ ప్రాంతంలో అత్యవసర పరిస్థితి ప్రకటించారు. దీంతోపాటు ఆ ప్రాంతంలో విపత్తు సంభవించినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. దీంతోపాటు ఫెడరల్ సహాయాన్ని కూడా ఆయన కేటాయించారు. జార్జియా, ఫ్లోరిడాలకు టోర్నడో హెచ్చరికలు జారీ చేశారు. ఆదివారం వచ్చిన వరద నుంచి వందల మందిని రక్షించినట్లు రాష్ట్ర గవర్నర్ ఆండీ బెషీర్ వెల్లడిరచారు. ఈ సంఖ్య 1,000 వరకు ఉంటుందన్నారు.

ఈ ప్రాంతంలో చాలాచోట్ల రోడ్లు మునిగిపోయాయి. కెంటకీలోని రివర్ మెడికల్ సెంటర్ ప్రాంతానికి కూడా వరద నీరు చొచ్చుకు రావడంతో చాలా మంది పేషెంట్లను ఇతర ప్రాంతాలకు తరలించారు. 39,000 ఇళ్లల్లో విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. బలమైన గాలులు వీస్తుండటంతో మరిన్ని ప్రాంతాల్లో కరెంటు నిలిచిపోవచ్చని భావిస్తున్నారు. ఇక అమెరికా ఉత్తర ప్రాంతంలో ప్రాణాలు తోడేసేంత చలి ఉంది. జార్జియా, ఫ్లోరిడాలకు టోర్నడో హెచ్చరికలు జారీ అయ్యాయి. అట్లాంటాలో చెట్టు విరిగి ఇంటిపై పడటంతో ఒక వ్యక్తి మరణించారు. ఆర్కిటిక్ నుంచి వీస్తున్న చలిగాలుల కారణంగా నార్త్, సౌత్ డకోటా, మిన్నెసోటలోని కొన్నిచోట్ల -45.6 డిగ్రీల సెంటీగ్రేడ్‌కు ఉష్ణోగ్రత పడిపోయింది.

# స్కిల్ డెవలప్మెంట్ అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి




నిజామాబాద్ సాక్ష్యం ఫిబ్రవరి 17: నిజామాబాద్ నగరంలోని కాకతీయ విద్యాసంస్థలో సోమవారం స్కిల్ డెవలప్మెంట్పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు సాధారణ అకాడమిక్ విద్యతో పాటు స్కిల్ డెవలప్ మెంట్ కోసం ప్రాక్టికల్ నాలెడ్జ్ అందించాలని సూచించారు. నేటి ఆధునిక యుగంలో విద్యార్థులు అవకాశాలు అందిపుచ్చుకునేలా ఉత్తమ విద్యను అందించాలన్నారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రేమతో పెంచుతూనే.. గురువుల పట్ల భక్తిభావంతో మెలిగేలా చూడాలన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. అనంతరం కాకతీయ విద్యా సంస్థల డైరెక్టర్ రజినీకాంత్ మాట్లాడుతూ రానున్న టెన్త్, ఇంటర్ పరీక్షలు పూర్తి నిబద్ధతతో జరగాలని, ఎలాంటి మాల్ ప్రాక్టీస్కు తావులేకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరార విద్యార్థులు జీవితంలో రాణించాలంటే

**నైపుణ్యత ఎంతో అవసరమన్నారు.**

విద్యార్థులు దీనిపై దృష్టి పెట్టి బాగా చదువుకోవాలని సూచించారు. తదనంతరం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని కాకతీయ విద్యాసంస్థల డైరెక్టర్ రజనీకాంత్ , ప్రిన్సిపాల్ ఎండీ ఫరీదుద్దీన్ సన్మానించారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్బన్ హందాన్, నుడా ఛైర్మన్ కేశ వేణు, వ్యవసాయ కమిషన్ మెంబర్ గడుగు గంగాధర్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, కాంగ్రెస్ నేత నరాల రత్నాకర్, మాజీ కార్పొరేటర్లు, కాకతీయ అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తితో మానసిక ఉల్లాసం



అర్బన్ ఎమ్మెల్యే దంపల్



నిజామాబాద్ అర్బన్, సాక్ష్యం, ఫిబ్రవరి 17: పట్టణ ఆర్యవైశ్య సంఘం కిషన్ గంజ్ లో వైశ్య గురువు శ్రీ సంస్థాన్ హళదీపుర వైశ్య పీఠాధిపతి పరమపూజ్య శ్రీశ్రీశ్రీ హళ దీపుర వామనాశ్రమ మహాస్వామి వారి మంగళ శాసనములతో... మహా కుంభాభిషేక ప్రథమ వార్షికోత్సవ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. శ్రీ సంస్థాన్ హళదీపుర వైశ్య పీఠాధిపతి పరమపూజ్య శ్రీశ్రీశ్రీ హళదీపుర వామనాశ్రమ మహాస్వామీజీ వారి దివ్య మంగళ శాసనములతో అమ్మవారికి విశేష వాసవీ కన్యకాపరమేశ్వరి దేవి మూలమంత్ర శ్రీ సూక్త సంపుటీకరణ పారాయణ హోమం, ఆర్యవైశ్యుల కుటుంబాల్లో పిల్లల వివాహాలు ఆలస్యముగా జరగడము దృష్టిలో ఉంచుకొని వివాహము కాని అమ్మాయిలు, అబ్బాయిల సత్సంకల్పముతో ఉదయం సామూహిక గిరిజా కళ్యాణము మరియు సా 5-05 నిలకు అమ్మవారికి 108 దంపతులచే విశేష సామూహిక లక్ష పుష్పార్చన, మరియు పూజ్య స్వామి వారి అనుగ్రహ భాషణము, మంగళహారతి, మహా మంత్ర పుష్పము, మహదాశీర్వచనం, తీర్థ ప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కన్వీనర్లు పార్శి ఆత్మరాం గుప్తా, పెద్ది రాజేందర్ గుప్తా, పెండ్యాల శ్రీనివాస్ గుప్తా, పాల్తి రవికుమార్ గుప్తా, పార్శి రాఘవేందర్ గుప్తా,ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు ఇల్లెందుల ప్రభాకర్ గుప్తా, మరియు భక్తులు పాల్గొన్నారు.

# తొక్కిసలాట ఘటనతో రైల్వేశాఖ అప్రమత్తం

### రద్దీ నియంత్రణ కోసం ప్రత్యేక హోల్డింగ్ జోన్స్

న్యూఢిల్లీ: దేశ రాజధానిలోని న్యూదిల్లీ రైల్వేస్టేషన్‌లో గత శనివారం జరిగిన తొక్కిసలాట ఘటన యావత్ దేశాన్ని తీవ్రంగా కలచివేసింది. కుంభమేళా కోసం ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే ప్రయాణికులు పోటెత్తడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. రైలు వద్ద, ప్లాట్‌ఫాంపై గందరగోళంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధరించారు. ఈ పరిణామాల నేపథ్యంలో రైల్వేశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. స్టేషన్లలో రద్దీ నియంత్రణ కోసం ప్రత్యేక హోల్డింగ్ జోన్స్‌ను ఏర్పాటుచేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా అత్యధిక ట్రాఫిక్ ఉండే 60 రైల్వేస్టేషన్లలో ప్రయాణికుల రద్దీని నియంత్రించేందుకు శాశ్వత హోల్డింగ్ ప్రాంతాలను నిర్మించాలని కేంద్రం నిర్ణయించినట్లు సమాచారం. అంతేగాక, రద్దీ నియంత్రణ, విపత్తు నిర్వహణ కోసం కృత్రిమ మేధను వినియోగించనున్నట్లు సదరు కథనాలు వెల్లడిరచాయి. దీనిపై అవగాహన కల్పించేందుకు స్థానిక అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారట. ఈ హోల్డింగ్ ఏరియాల వద్దకు ప్రయాణికులు వెళ్లేందుకు వీలుగా సెపరేటర్లు, గుర్తులు ఏర్పాటుచేయనున్నట్లు తెలుస్తోంది. న్యూదిల్లీ రైల్వేస్టేషన్‌లో గత శనివారం రాత్రి జరిగిన తొక్కిసలాట ఘటనలో 18 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. కుంభమేళాకు వెళ్లే వారితో రైల్వేస్టేషన్‌లోని 14, 15వ ఎ'లాట్‌ఫాంలు కిక్కిరిసిపోయి ఉన్నాయి. 14వ నంబరు ప్లాట్‌ఫాం పైకి ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ రావాల్సిఉంది. అదే సమయంలో ప్రయాగ్‌రాజ్ స్పెషల్ రైలు 12వ నంబరు ప్లాట్‌ఫాంపైకి వస్తోందని రైల్వేస్టేషన్‌లో ప్రకటన వెలువడిరదని, దీంతో ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ అదే అనుకొని జనమంతా 12వ నంబరు ప్లాట్‌ఫాం పైకి వెళ్లాలని ఒక్కసారిగా తోసుకుంటూ వచ్చారు.

అదే సమయంలో 14వ నంబరు ఎ'లాట్‌ఫాం పైకి భారీగా వస్తున్న జనం జారి వారిపై పడటంతో తొక్కిసలాట జరిగిందని రైల్వే బోర్డు సమా చార విభాగం ఎగ్జిక్యూటివ్ డెరెక్టర్ దిలీప్ కుమార్ తెలిపారు. ఈ ఘటనపై రైల్వేశాఖ ఉన్నత స్థాయి దర్యాప్తు చేపట్టింది.

# జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు..




హైదరాబాద్, జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ గడువు నేటితో (సోమవారం) ముగియనుంది. కాంగ్రెస్ నుంచి ఏడుగురు కార్పొరేటర్లు నామినేషన్ వేశారు. అలాగే ఎమ్ఐఎమ్ నుంచి ఎనిమిది మంది కార్పొరేటర్లు నామినేషన్ వేయనున్నారు. దీంతో జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం కానున్నాయి. కాంగ్రెస్ నుంచి బాబా ఫసిద్దిన్, రహ్మత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్, హస్తినాపురం కార్పొరేటర్ బాణోతు సుజాత నామినేషన్ దాఖలు చేశారు. ఇప్పటికే హిమాయత్ నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి గౌడ్, ఆర్సీ పురం కార్పొరేటర్ పుష్ప నగేష్ కాంగ్రెస్ నుంచి నామినేషన్ వేశారు.ఎనిమిది మంది ఎమ్ఐఎమ్ కార్పొరేటర్లు, మరో ఇద్దరు కాంగ్రెస్ కార్పొరేటర్లు నామినేషన్ వేయనున్నారు. 15 మంది ఉండనున్న స్టాండింగ్ కమిటీలో ఇరు పార్టీల ఒప్పందంతో కాంగ్రెస్ నుంచి ఏడుగురు, ఎమ్ఐఎమ్ నుంచి ఎనిమిది మంది పోటీకి దిగనున్నారు. అయితే మెజారిటీ సంఖ్యా బలం లేదని స్టాండింగ్ కమిటీ ఎన్నికకు దూరంగా ఉండాలని బీజేపీ నిర్ణయించింది. బీఆర్ఎస్ నుంచి ఇద్దరు కార్పొరేటర్లు నామినేషన్ వేశారు. అయితే సంఖ్యాబలం లేకపోవడంతో నామినేషన్లు విత్ డ్రా చేసుకునే ఆలోచనలో బీఆర్ఎస్ ఉన్నట్లు తెలుస్తోంది.జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ నామినేషన్ల పర్వం నేటితో ముగియనుంది. మొత్తం 15 మంది స్టాండింగ్ కమిటీ నామినేషన్లకు సంబంధించి ఇప్పటికే కాంగ్రెస్ నుంచి ఏడుగురు నామినేషన్ వేయగా, ఎంఐఎం నుంచి ఎనిమిది మంది కాసేపట్లో నామినేషన్ వేయనున్నారు. ఇక బీఆర్ఎస్ నుంచి మూడు రోజుల క్రితం ఇద్దరు నామినేషన్ వేశారు. సంఖ్యాబలం లేకపోవడంతో 41 మంది బీజేపీ కార్పొరేటర్లు ఉన్నప్పటికీ నామినేషన్ వేసేందుకు వెనుకడుగు వేశారు. ఈ నేపథ్యంలో స్టాండింగ్ కమిటీ ఎన్నిక నుంచి బీజేపీ కార్పొరేటర్లు వైదొలిగారు. మరోవైపు నామినేషన్లు వేసిన ఇద్దరు బీఆర్ఎస్ కార్పొరేటర్లు కూడా నామినేషన్లు విత్‌డ్రా చేసుకునే అవకాశం ఉంది. ఇదే జరిగితే ఎన్నికలు లేకుండానే జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు జరుగనున్నాయి. జీహెచ్‌ఎంసీలో మొత్తం 150 మంది కార్పొరేటర్లు ఉంటే అందులో 15 మంది స్టాండింగ్ కమిటీ సభ్యులను ప్రతీ ఏడాది ఎన్నుకోవడం జరుగుతుంది. జీహెచ్‌ఎంసీలో పాలనాపరంగా, కొత్త ప్రాజెక్ట్‌లకు సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసుకోవాలని అనుకున్నా మేయర్, డిప్యూటీ మేయర్ అనంతరం ఈ 15 మంది స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎంతో కీలకం. గడిచిన పదేళ్ల వ్యవధిలో ఇప్పటి వరకు జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు జరగలేదు. ప్రతీసారి కూడా ఎన్నికలు ఏకగ్రీవంగా జరుగుతూ వస్తున్నారు. అయితే ఈ సారి బీజేపీ, బీఆర్ఎస్ సంఖ్యాబలం కొంత ఎక్కువగా ఉండటం, కొంతమంది కార్పొరేటర్లు కాంగ్రెస్‌లోకి రావడం, మేయర్, డిప్యూటీ మేయర్ పార్టీ మారడం ఈ పరిణామాల నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు రసవత్తరంగా ఉంటాయని భావించినప్పటికీ బీఆర్ఎస్ నుంచి నామినేషన్ వేసిన ఇద్దరు కార్పొరేటర్లు కూడా విత్‌డ్రా చేసుకునే అవకాశం ఉంది. ఇదే జరిగితే ఎలాంటి ఎన్నిక లేకుండానే జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగే అవకాశం ఉంది.

# తడి పొడి చెత్తలపై అవగాహన

ఆర్మూర్, సాక్ష్యం, ఫిబ్రవరి 17 : ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ ఆదేశానుసారం ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని 34వ వార్డులో సోమవారం మహిళలకు తడి, పొడి, హానికరమైన చెత్తను ఇంట్లోనే విభజన చేసి మున్సిపల్ చెత్త వాహనానికి ఇవ్వాలని అవగాహన కల్పించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ నివారణ గురించి, వీధి కుక్కల నుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, పర్యావరణ ఇంజనీర్ పూర్ణమౌళి, వార్డ్ ఆఫీసర్ వీణ, మెప్మా ఆర్పి రజిత, కాలనీ మహిళలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.


# అదనపు ట్రాన్స్ ఫార్మర్లను ప్రారంభించిన ఎస్ఈరవీంధర్



నవీపేట,సాక్ష్యం , ఫిబ్రవరి -17: నవీపేట మండలం నాళేశ్వర్ విధ్యుత్ ఉప కేంద్రంలో ఏర్పాటు చేసిన అదనపు ట్రాన్స్ ఫార్మ ర్లను సోమవారం జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ రవీంధర్ రావు ప్రారంభించారు . నాళేశ్వర్, నిజాంపూర్, జన్నెపల్లి ,కమలాపూర్ తదితర గ్రామాలకు గత కొన్నేళ్లుగా విధ్యుత్ సరఫరాలో వోల్టేజీ సమస్య తలెత్తినది . పరిష్కారం కోసం అదనపు ట్రాన్స్ ఫార్మర్ల మంజూరుకు ఉన్నతాధికారులు ప్రతిపాదనలు పంపారు ..17 లక్షల వ్యయంతో ఈ ఉపకేంద్రంలోరెండు అదనపు ట్రాన్స్ ఫార్మ ర్లను ఏర్పాటు చేసి అదనపు లైన్లు కలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో డీ .ఈ .శ్రీనివాస రావు,ఏడీఈ ప్రశాంత్ రెడ్డి, ఏ.ఈ.శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామాభివృద్ది కమిటీ అధికారులను సన్మానించింది .

# ప్రయాణికులకు మరో గుడ్ న్యూస్: ఆర్టీసీ ఎండీ

తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ).. ప్రయాణికులకు గుడ్ న్యూస్ చెప్పింది. తమ చెందిన బస్సులో ప్రయాణించే ప్రయాణికులకు టికెట్ ఛార్జీలో రాయితీ ఇస్తామని ప్రకటించింది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా మహిళల కోసం మహాలక్ష్మీ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుంది. దీని వల్ల ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణానికి మహిళలు మక్కువ చూపుతున్నారు. అదీకాక.. మహిళ ఉచిత ప్రయాణ పథకం వల్ల ప్రభుత్వానికి భారీగా నగదు వస్తుందంటూ సాక్షాత్తూ సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు.అదే విధంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించే వారికి 10 శాతం రాయితీ ఇస్తామని టీజీఎస్ఆర్టీసీ వెల్లడించింది. అయితే ఇది అన్ని రూట్లలో కాదని.. బెంగళూరు- హైదరాబాద్ మార్గంలో మాత్రమేనని క్లియర్ కట్‌గా స్పష్టం చేసింది. బెంగళూరు మార్గంలో నడిచే అన్ని సర్వీసుల్లోనూ.. ఈ రాయితీని అమలు చేస్తున్నామని స్పష్టం చేసింది. ఈ రాయితీ వల్ల ఒక్కొక్క టికెట్‌పై రూ. 100 నుంచి రూ.160 వరకు ఆదా చేసుకోవచ్చని ప్రయాణికులకు ఆర్టీసీ అధికారులు స్పష్టం చేశారు. ఈ మార్గంలో టికెట్లు ముందస్తు రిజర్వేషన్ కోసం https: //tgsrtcbus.in వెబ్‌సైట్‌ని సందర్శించాలని సూచించారు.దేశంలో అది పెద్ద నగరాల్లో బెంగళూరు ఒకటి. అక్కడ సైతం తెలంగాణ ప్రాంతానికి చెందిన సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్స్ లక్షల సంఖ్యలో ఉన్నారు. అలాగే పలువురు వ్యాపార నిమిత్తం తరచూ కర్ణాటక రాజధాని బెంగుళూరు వెళ్లి వస్తూ ఉంటారు. అంతేకాదు.. ప్రభుత్వ కొలువులు నిర్వహించే ఉన్నతాధికారులు సైతం అక్కడ ఉన్నారు. వారందరిని దృష్టిలో పెట్టుకొని ఆర్టీసీ అధికారులు ఈ రాయితీని తీసుకు వచ్చారని సమాచారం. మరోవైపు శని, ఆదివారాలు సెలవులు. ఈ నేపథ్యంలో బెంగుళూరు నుంచి హైదరాబాద్, హైదరాబాద్ నుంచి బెంగుళూరు వెళ్లి వచ్చారు అత్యధికంగా ఉంటారు.అలాంటి వారు.. ఈ రాయితీ పథకాన్ని వినియోగించుకొంటే వారికి నగదు ఆదా అవుతోందని ఆర్టీసీ అధికారులు వివరిస్తున్నారు. ఇంకోవైపు.. హైదరాబాద్ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రధాన మార్గాల్లో సైతం ఈ తరహా ప్రవేశపెట్టాలనే డిమాండ్ వినిపిస్తోంది. అదీకాక ఇప్పటికే ఆర్టీసీ ఎండీ, వైస్ చైర్మన్ వి.సి. సజ్జనార్.. హైదరాబాద్ - బెంగళూరు మార్గంలో ప్రయాణికులకు రాయితీ కల్పిస్తున్నట్లు.. ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు. అందుకు సంబంధించిన వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



# కారణజన్ముడు కేసీఆర్

- జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి
- మెదక్‌లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

సాక్ష్యం న్యూస్ (మెదక్ ప్రతినిధి)
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జన్మించిన కారణ జన్ముడు కేసీఆర్ మళ్ళీ సీఎం అవుతారని మెదక్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2001 లో చావు నోట్లో తల పెట్టి ఓటరిగా ప్రత్యేక రాష్ట్రం కోసం కేసీఆర్ చేసిన పోరాటం



చరిత్రలో నిలిచి పోతుందని తెలిపారు. అన్ని వర్గాలను ఏకం చేసి 14 ఏళ్ళ పాటు ఉద్యమించి తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన కేసీఆర్ రాష్ట్ర పునర్నిర్మాణంలో కూడా అదే అకుంఠిత దీక్షతో పాలన అందించారన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుత పాలనను చూస్తున్న ప్రజలు కాంగ్రెస్ పాలన పై విసుగెత్తారని అన్నారు. మళ్ళీ కేసీఆర్ సీఎం కావాలని, ప్రజారంజక పాలన కావాలని ప్రజలు కోరుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీకి మళ్ళీ పూర్వ వైభవంతో పాటు అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, బట్టి జగపతి, అకిరెడ్డి కృష్ణా రెడ్డి, మామిళ్ల ఆంజనేయులు, విశ్వం, అంజా గౌడ్, కిష్టయ్య, లింగా రెడ్డి, శ్రీనివాస్, జయ రాజు, సాప సాయిలు, జూబెర్ తో పాటు పలువురు నేతలు,ఎండీ హుస్సేన్,నాయకులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ నిబంధనలు పాటిస్తేనే అనుమతులు

**బల్దియా కమిషనర్.అశ్విని తానాజీ వాకడే**

**భవన నిర్మాణాలకు అనుమతుల జారీకోసం క్షేత్ర స్థాయిలో పరిశీలన**

వరంగల్ ప్రతినిధి (సాక్ష్యం న్యూస్ )
భవన నిర్మాణ నిబంధనలు పాటిస్తేనే అనుమతులు జారీ చేస్తామని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే స్పష్టం చేశారు.



నూతన భవనాల నిర్మాణాలకు అనుమతుల మంజూరు బడా భవన నిర్మాణాలకు ఆక్యుపెన్సి సర్టిఫికెట్ ల జారీకై సోమవారం కమిషనర్ నగర పరిధి లోని సుబేదారి ప్రాంతం లోగల పోస్టల్ కాలనీ ప్రకాశ్ రెడ్డి పేట ప్రాంతం లో గల లోటస్ కాలనీ ఖాజీపేట ప్రాంతం లో క్షేత్ర స్థాయి లో పర్యటించి నమోదు చేసిన వివరాలను కొలతలు వేసి పరిశీలించారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ టిఎస్-బీపాస్ ద్వారా భవన నిర్మాణాల అనుమతులకోసం దరఖాస్తు చేసిన నేపథ్యం లో సూచించిన ధృవ పత్రాలు నమోదు చేసి నిబంధనలు పాటిస్తే చట్టం కు లోబడి అనుమతులు మంజూరు చేస్తామని నిబంధనలు ఉల్లంఘించే వారికి అనుమతులు ఇవ్వడం జరగదని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఏసిపిలు యెర్షాద్ రజిత తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుకు ఆర్థిక సహాయం అందజేత

- తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు
- తనుగుల జితేందర్ రావు

సాక్ష్యం న్యూస్ (పాపన్నపేట,న్యూస్):
మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలో శుభోదయం తెలుగు దినపత్రికలో



పనిచేస్తున్న మన్నె రవీందర్ ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్ కొంపల్లి రెనోవా ఆసుపత్రిలో చికిత్స పొందాడు.ఈవిషయం తెలుసుకున్న తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తనుగుల జితేందర్ రావు ఆదివారం ఆయనని కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నాడు.రూ. 20 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈసంద ర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు జితేందర్ రావు మాట్లాడారు..జర్నలిస్టుల సమస్యల పరిష్కారంకై తన వంతు సహాయం అందించేందుకు కృషి చేస్తున్నానని వెల్లడించారు.ప్రజల పక్షాన పని చేసే టివైజెఎఫ్ జర్నలిస్టుల కోసం నిరంతరం పనిచేస్తుందని వెల్లడించారు.

# ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణకు ప్రతిపాదనలు పంపండి : సిడిఎంఎ టి కే శ్రీదేవి

## కేంద్ర ప్రభుత్వ "పిఎం ఈ-బస్ సేవా పథకం" పై వీడియో కాన్ఫరెన్స్ వరంగల్ నుండి పాల్గొన్న కమిషనర్

వరంగల్ ప్రతినిధి (సాక్ష్యం న్యూస్ ):
ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణకు ప్రతిపాదనలు పంపాలని కమిషనర్ డైరెక్టరేట్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సి డి ఏం ఏ) డా.టి కే శ్రీదేవి అన్నారు.
సోమవారం హైదరాబాద్ సి డి ఏం ఏ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపు, నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్ ద్వారా మాట్లాడారు. జిడబ్ల్యు ఎంసీ నుండి బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి డి ఏం ఏ మాట్లాడుతూ భారత ప్రభుత్వం పిఎం ఈ-బస్ సేవా పథకం లో భాగం గా హైదరాబాద్ తర్వాత రెండవ పెద్ద నగర మైన వరంగల్ కు జనాభా ప్రాతిపాదికన 100 ఎలక్ట్రిక్ బస్సులను నిర్వహణ కోసం బల్దియా కు అందజేయనున్నదని, జీడబ్ల్యు ఏం సి తో పాటు ఆర్ టీ సి, ఎన్ పి డి సి ఎల్, హన్మకొండ వరంగల్ జిల్లా లకు చెందిన రవాణా



శాఖ అధికారులు సమన్వయం తో ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపిస్తే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి సమర్పించడంజరుగుతుందని, ఇందుకోసం సూచించిన విభాగాలు సమన్వయం చేసుకుంటూ సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు రూపొందించి పంపాలని సి డి ఏం ఏ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ బాలు నాయక్, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ మధుసూదన్, బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, వరంగల్ ఆర్టీవో శోభన్ బాబు, హనుమకొండ ఆర్టీఓ వేణుగోపాల్, బల్దియా ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, బల్దియా ఈ ఈ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శివంపేటలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు!!

సాక్ష్యం న్యూస్ ,శివంపేట.
తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేసిన మాజీ



ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) అని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. శివంపేట్ మండల కేంద్రం లో కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజా రమణ గౌడ్ ఆధ్వర్యంలో పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటారు, కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ శేరి శుభాష్ రెడ్డి మాట్లాడుతూ.. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అద్భుతమైన అభివృద్ధి సాధించిందని, ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడినప్పటి నుంచి అన్ని రంగాల్లోనూ తెలంగాణ దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. గ్రామీణ అభివృద్ధి, రైతుల సంక్షేమం, విద్య, ఆరోగ్య రంగాల్లో ఆయన తీసుకున్న నిర్ణయాలు రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు కలిగించాయని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన గొప్ప నాయకుడిగా కేసీఆర్ గుర్తింపు పొందారని తెలిపారు. ఆయన చేపట్టిన అభివృద్ధి పథకాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అన్ని వర్గాల ప్రజలకు మేలు కలిగించాయని అన్నారు.
ఈ కార్యక్రమం లో మెదక్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జడ్పీ కు ఆప్షన్ మెంబర్ మన్సూర్, మాజీ జెడ్పిటిసి పబ్బమహేష్ గుప్తా, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, వైస్ ఎంపీపీ రమకాంత్ రెడ్డి, సిలువెరి వీరేశం, యాద గౌడ్, మహేందర్ రెడ్డి, లక్ష్మీ నరసయ్య, శివంపేట్ మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ పద్మా వెంకటేష్, నాగేశ్వరరావు రాజేందర్, శ్రీనివాస్ గౌడ్,కృష్ణారావు, నరేష్ నాయక్, బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ మార్గాన్ని అనుసరించాలి

**లంబాడీలను స్థిరనివాసులుగా మార్చిన మహనీయుడు.**

**బంజారాలను ధర్మం వైపు నడిపించిన గొప్ప సంస్కర్త..**

**సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ వివేక్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 సాక్ష్యం న్యూస్
మహబూబాబాద్ జిల్లా నెల్లికుదూరు



మండలం బోటిమీది తండలో ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు వీరన్న నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా 286 వ సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ జయంతి సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్ హాజరై అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డాక్టర్ వివేక్ మాట్లాడుతూ సంచార జాతులు ఉన్న బంజారాలను విద్య, వైద్య, వ్యవసాయ, పశుపోషణ లాంటి అంశాలపై అవగాహన కల్పించి ఆర్థిక బలోపేతం కావాలని సేవాలాల్ చూపిన మార్గాన్ని అనుసరించాలని వివేక్ అన్నారు.. బంజారా ప్రజలు సుఖశాంతులతో ఉండాలని పశు పక్షాదులు బాగుండాలని సేవలాల్ మహారాజ్ కోరుకున్నారని చెప్పారు. బంజారాలు ఒకే దగ్గర ఉండాలని సమస్యలను ఐక్యంగా ఉండి పరిష్కరించుకోవాలని సేవలాల్ సూచించారని తెలిపారు ఆయన సూచించిన మార్గంలో బంజారాలో పయనించాలని కోరారు. ఈ



కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్,సీనియర్ జర్నలిస్ట్ డి .వై .గిరీ, గోర్ సీక్వాడి కో ఆర్డినేటర్ హాట్య నాయక్,లంబాడీ స్టూడెంట్ ఆర్గనైజేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గుగులోతు శివవర్మ నాయక్, విష్ణు నాయక్, రమూర్తి నాయక్,భిచు నాయక్, రవి నాయక్, హరి చోవాన్ తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 17 (సాక్ష్యం)
కెసిఆర్ జన్మదిన వేడుకలు ములుగు జిల్లా వ్యాప్తంగా సోమవారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు కాకులమర్రి.లక్ష్మీనరసింహారావుఆదేశాల మేరకు.బి ఆర్ ఎస్ పార్టీ మండల పట్టణ కమిటీల ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలోని తెలంగాణ తల్లి విగ్రహం ముందు క కేక్ కట్ చేసి ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకను జరుపుకోవడం జరిగింది. అనంతరం చెట్లను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి పట్టణ అధ్యక్షులు



ఎండి ఖాజా పాషా నూతి కృష్ణమూర్తి .తాడూరి రఘు .మాదరి రామయ్య. కుమ్మరి చంద్రబాబు.దొడ్డ కృష్ణ. అల్లి శ్రీను. తురం పద్మ.ఈసం స్వరూప ,బండి లక్ష్మి,వావిలాల పోశయ్య, కొమ్మెర రమేష్ జాడి బోజారావు, కాళ్ల రామకృష్ణ వలస సత్యం,చామర్తి మనోజ్ కుమార్,ఆకుల సాంబయ్య,పల్ల రఘు,మెరుగు వెంకటేశ్వర్లు, వంగాళా వీరన్న,కొప్పుల కృష్ణ, వావిలాల రాంబాబు, గండేపెల్లి నర్సయ్య,రేడియో షాప్ రమేష్ గగ్గూరి రాము, వావిలాల ముత్తయ్య,పర్వతాల ఎల్లయ్య, వావిలాల కిషోర్,మంద పెల్లి చంద్రం,మాదరి రాంబాబు, దేపాక శ్రీరాములు వావిలాల రామ్ నర్సయ్య,ఎంపెల్లి రాజు, దేపాక సాగర్,పాలకుర్తి విజయ్ బట్టు రమేష్ పెంచికల లక్ష్మీనారాయణ మాధరి రాంబాబు లాలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# కుమ్మరి సంతోష్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం

- ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం కావడం దురదృష్టకరం
- ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

సాక్ష్యం న్యూస్ (మెదక్ ప్రతినిది)



సోమవారం మెదక్ పట్టణంలోని న్యూమార్కెట్ దగ్గరలోని కుమ్మరి సంతోష్ ఇల్లు ప్రమాదవశాత్తు దగ్ధమైన సంఘటన పై మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ఒక ప్రకటనలో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదవశాత్తు పూర్తిగా ఇల్లు దగ్ధం కావడం దురదృష్టకరం అని ఆయన పేర్కొన్నారు. సంతోష్ కుటుంబాన్నికి అన్ని విధాలుగా అండగా ఉండి ఆదుకుం టామని స్పష్టం చేశారు.

# జోరుగా అక్రమ కలప రవాణా..

- నేల కొరుగుతున్న వేలాది వృక్షాలు..
- పలుమార్లు చెప్పిన పట్టించుకోని సంబంధిత అధికారులు

మహబూబాబాద్ జిల్లా
ప్రతినిధి ఫిబ్రవరి 17 సాక్ష్యం న్యూస్
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీలో ఇటుక బట్టీల యజమానులు తమ పలుకుబడితో వేప, చింత, సించింత,



తుమ్మ కలపను అక్రమ మార్గంలో ఇటుకలను కాల్చేందుకు ఇటుక బట్టీలలో పచ్చి కలపను వాడుతున్నట్లు సమాచారం. దీనిపై ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పట్టించుకోవడం లేదు పలుమార్లు చెప్పిన నిమ్మకు నీరెత్తి విధంగా ఉంటున్నారు. ఇటుక బట్టీలలో వేప, తుమ్మ కర్ర బట్టీల కోసం ట్రాక్టర్ యజమానులు అక్రమంగా కలప తరలిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధించి అధికారులు దీనిపై కఠిన చర్య తీసుకోవాలని మరిపెడ మున్సిపాలిటీ ప్రజలు కోరుతున్నారు.

# సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ ఉండాలి

- అక్రమ ఇసుక రవాణాకు నో ఛాన్స్
- ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 సాక్ష్యం న్యూస్
జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ మరిపెడ సర్కిల్ , పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను స్టేషన్ లోపల 5 ఎస్ విధానాన్ని పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు .అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు..సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠినంగా వ్యవహారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ సీఐ రాజ్ కుమార్ గౌడ్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్.ఐసతీష్ , ఎస్.ఐ సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.

# మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కెసిఆర్ జన్మదినం వేడుకలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 సాక్ష్యం న్యూస్





మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా గర్భిణులకు ఆహారంగా ఫ్రూట్స్ మరియు బ్రెడ్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు గంధసిరి క్రిష్ణ, రెడ్డి భాస్కర్, మంగిలాల్,రమేష్ తదితరులు పాల్గోన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం..

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 17, (సాక్ష్యం న్యూస్) రక్తదాన ప్రాణదానంతో సమానమని పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు అన్నారు. సోమవారం తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం పురస్కరించుకొని రేగా యూత్ బానోత్ శ్రీను







ఆధ్వర్యంలో బూర్గంపాడు మండలం రాజీవ్ నగర్ కాలనీ సత్యసాయి స్కూల్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని కెసిఆర్ చిత్రపటానికి పాలభిషేకం చేసి కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా 100 మంది యువకులు రక్తదానం చేయడం జరిగిందన్నారు .అనంతరం మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో 10 సంవత్సరాలు పాటు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. కానీ నేడు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో వెనక్కి పోతుందని అన్నారు. భద్రాచలం శ్రీరాముని ఆశీస్సులు కెసిఆర్ కి ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్, పోడియం ముత్యాలమ్మ, ఉద్యమకారులు పోయం నరేందర్, సారపాక టౌన్ పార్టీ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాసరావు,బొల్లు సాంబశివరావు, బిట్ర సాయిబాబా,వోలదాసు సాలయ్య, పూర్ణ,లక్ష్మి రెడ్డి,బొబ్బిలి, కనకాచారి , అశోక్ కృష్ణ,చెరికాని శివ, ఎక్స్ ఎంపిటిసి వెంకటరమణ పంగి సురేష్, చరణ్, మిట్ట కంటే సురేందర్ రెడ్డి, అలీమ్ పాషా,సూది పాక ఈశ్వర్, సాయి, వంశీ,సాయి,శ్రీను, నాని ,కుర్సం వెంకన్న,తుంగ నాగయ్య,తుపాకుల రవి, ఉప్పుసాక సురేష్,కోట జయరాజ,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## సోనియా కుటుంబం ముమ్మాటికీ హిందువులే

### వారంతా గాంధీ వారసులని ప్రపంచానికి తెలుసు
### జాతీయ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ అజయ్ సింగ్ యాదవ్
### సిఎం రేవంత్‌ను అభినందించిన అజయ్

హైదరాబాద్,ఫిబ్రవరి17(సాక్ష్యం): గాంధీ కుటుంబానికి రాహుల్,ప్రియాంకలు వారసులని, వారు పక్కా హిందువులని జాతీయ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ అజయ్ సింగ్ యాదవ్ అన్నారు. రాహుల్ కుల, మతాలపై విమర్శలు వస్తున్న వేళ ..వారు పక్కా హిందువులేనని సోమవారం గాంధీభవన్‌లో మీడియా సమక్షంలో స్పష్టం చేశారు. జై బాపు, జై సంవిధాన్ ప్రోగ్రాం కోసం ఇక్కడికి వచ్చానని, సీఎం రేవంత్ రెడ్డి కులగణన చేశారు.. దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోందని జాతీయ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ అజయ్ సింగ్ యాదవ్ అన్నారు. కులగణన సిటీ స్కాన్ లాంటిదని, 46శాతం బీసీ లకు లోకల్ బాడీ ఎన్నికల్లో అమలు చేస్తోందన్నారు. కులగణన వలన వెనుకబడిన వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆయన వ్యాఖ్యానించారు. ఇది గేమ్ చేయింజర్ లాంటిదని, దేశంలో అన్ని రాష్ట్రాల్లో కూడా కులగణన చేయాలన్నారు. బీజేపీ రాజ్యంగం మీద దాడి చేస్తుందన్నారు అజయ్ సింగ్ యాదవ్. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగం మీద దాడి చేస్తుంటే.. రాహుల్ గాంధీ ఒక్కడే ప్రతి పక్ష నేతగా బీజేపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తుండన్నారు. మోడీ, అమిత్ షా లో ఈడీ,సిబిఐలతో కాంగ్రెస్ నేతపై లతో దాడి చేస్తున్నారని, మహారాష్ట్ర, హరియాన ఎన్నికల్లో కాంగ్రెస్ బాగా పుంజుకుందన్నారు. అంతేకాకుండా.. ఈవీఎంలు వద్దు బ్యాలెట్ పేపర్లు ముద్దు అనేది కాంగ్రెస్ నినాదం.. ఓబీసీ విద్యార్థులు ఎలాంటి స్కాలర్ షిప్ లు,నీట్ లో సీట్లు పొందలేక పోతున్నారు.. కేంద్ర ప్రభుత్వం క్రిమిలేయర్ ను ఎత్తి వేయాలన్నార. కాంగ్రెస్ ముస్లిం పార్టీ కాదని, 2011 లో కులగణన చేశారన్నారు. 2014 లో ఎందుకు పార్లమెంట్ లో బిల్ పెట్టలేదని ఆయన వ్యాఖ్యానించారు. అంతకుముందు ఆయన సిఎం రేవంత్‌ను కలిశారు. ఇదే సందర్భంగా భాజపా నేత, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో బిల్లు తెస్తామని.. ఈ బిల్లును 9వ షెడ్యూల్‌లో పెట్టించే దమ్ముందా అని సంజయ్‌ను ప్రశ్నించారు. గాంధీ భవన్‌లో జరిగిన ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ‘బీసీ రిజర్వేషన్ బిల్లుపై ప్రధాని మోదీని ఒప్పించే దమ్ముందా.. బండి సంజయ్ దేశవ్యాప్త కులగణనకు మోదీని అడిగే సత్తా ఉందా? దేశంలోనైనా, రాష్ట్రంలోనైనా భవిష్యత్తు బీసీలదే. భాజపా, భారాసలు బీసీ నేతను సీఎంని చేయగలవా? బీసీ నేతను సీఎం చేసే సత్తా కాంగ్రెస్ పార్టీకే ఉందని అన్నారు.

## వీరాంజనేయ స్వామి ఆలయంలో కవిత ప్రత్యేక పూజలు

హైదరాబాద్,ఫిబ్రవరి17(సాక్ష్యం): బీఆర్ఎస్ పార్టీ అధినేత పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. పలు ప్రాంతాల్లో వేదికలు ఏర్పాటు చేసి కేకులు కట్ చేస్తున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత కూడా తన తండ్రి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేసీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకుని హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని నందినగర్‌లోగల వారి నివాసం సమీపంలో ఉన్న వీరాంజనేయ స్వామి ఆలయంలో కవిత ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం ఉదయం స్థానిక బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆలయానికి వెళ్లిన కవిత.. తన తండ్రి ఆయురారోగ్యం కోసం ప్రత్యేక పూజ నిర్వహించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

హైదరాబాద్,ఫిబ్రవరి17(సాక్ష్యం):
ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో ఇద్దరు మృతి చెందిన సంఘటన సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలో సోమవారం చోటుచేసుకుంది... పోలీసుల వివరాల ప్రకారం... మండలంలోని గొట్టిగార్పల్లి సమీపంలో ఎదురుగా వస్తున్న బైకును ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. దీంతో మోటారు సైకిల్‌పై వెళ్తున్న ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి జిల్లా దవాఖానకు తరలించారు.

# జర్నలిస్టుల సమస్యలపై పోరాటం తప్పదు

### –టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య

షాద్ నగర్,ఫిబ్రవరి 17: రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై



పోరాడే ఏకైక సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మాత్రమేనని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య అన్నారు. రాబోయే రోజుల్లో జర్నలిస్టుల సమస్యలు,సంక్షేమంపై ఫెడరేషన్ ఆధ్వర్యంలో బలమైన పోరాటాలు నిర్వహించాలని అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ కమిటీ సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షులు మిద్దెల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మామిడి సోమయ్య మాట్లాడుతూ, దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలు చేసేందుకు ఫెడరేషన్ నాయకత్వం రాష్ట్రవ్యాప్తంగా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోగానీ,దేశంలో గానీ జర్నలిస్టుల పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని, హక్కులు హరింపబడుతున్నాయని, పాలకులు ఏ ఒక్క సమస్యను పరిష్కరించకుండా దాటవేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలో కొనసాగిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పూర్తిగా విస్మరించి తీరని అన్యాయం చేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులు ఇవ్వలేక పోయిందని, జీవో 239 సమీక్ష పేరుతో కమిటీ వేసి



కాలయాపన చేస్తుందని విమర్శించారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, పెన్షన్ స్కీం, హెల్త్ కార్డులు, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీలు, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర డిమాండ్ల సాధనకై ఫెడరేషన్ ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు చేయాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, కార్యదర్శి జగదీష్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు దేవేందర్, జిల్లా కార్యదర్శి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు మల్లేష్, నరేష్, నరసింహారెడ్డి, ఆంజనేయులు, లక్ష్మణ్, భరత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో మార్చి నెలాఖరు నాటికి ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని, నియోజకవర్గ మహాసభలు పూర్తి చేసి ఏప్రిల్ మొదటివారంలో జిల్లా మహాసభలు జరపాలని సమావేశం తీర్మానించింది.

# ఇసుక తరలింపు లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**ఇసుక అక్రమ రవాణా పై ఉక్కు పాదం**

**నియంత్రణకు పకడ్బందీ చర్యలు**

**ఇసుక అక్రమ రవాణా పై నిరంతర పర్యవేక్షణ..**

**ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపిఎస్**

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 17 (సాక్ష్యం)
నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు.



పకడ్బందీ చర్యలు చేపట్టాడం. జరుగుతుంది అన్నారు ములుగు జిల్లా పరిధిలో ఇసుక క్వారీల పై నిఘాఏర్పాటు చేయడం జరిగింది. అన్నారు. నిభందనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఎవరైనా అక్రమ రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్దేశించిన ప్రాంతంలోనే రాయల్టీ రుసుము చెల్లించి ఇసుక






తప్పవు.ఇసుక అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపుతూ నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటామని ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ అన్నారు.ములుగు ఎస్పి డా. శబరీష్. పి ఐపీఎస్ ఆదేశాల మేరకు సోమ వారం ఏటూరు నాగారం మండల కేంద్రంలో పోలీసు సిబ్బంది తో నిఘా పటిష్టం చేసి ఇసుక అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపుతు. విస్తృతం గా తనిఖీ లు చేపట్టారు. ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు లేదని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.క్వారీలో పనిచేసే సిబ్బంది ఎవరైనా ఎటువంటి అక్రమాలకు పాల్పడిన, జీరో బిల్లులు, డబుల్ ట్రిప్, అదనపు లోడ్, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనంలో రవాణా, తప్పుడు గమ్యం స్థానం లాంటి ఉల్లంఘన లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. క్వారీలలో అలాగే ఇసుక తవ్వకం జరిపే అవకాశం ఉన్న నదులు, వాగుల వద్ద ఆకస్మిక తనిఖీలు, తవ్వకాలు చేపట్టాలిని తెలిపారు.అక్రమ రవాణా పూర్తి స్థాయి లో నిర్మూలించడం లక్ష్యంగా చేసుకుని ముందుకు పోవడం జరుగుతుందని అన్నారు.అక్రమాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో సిసి ఏస్ సిఐ రమేష్. ఎన్ఆర్ఎఫ్ సిఐ అనుముల శ్రీనివాస్. ఎస్సై తాజుద్దీన్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కలశలింగం విశ్వవిద్యాలయంలో దరఖాస్తులు పంపిణీ

తిరువిల్లిపుత్తూరు(సాక్ష్యం): తిరువిల్లిపుత్తూరులోని కలశలింగం విశ్వవిద్యాలయంలో 2025-26 పంపిణీ కార్యక్రమం కోసం విద్యార్థి అడ్మిషన్ల దరఖాస్తు, ఛాన్సలర్ డాక్టర్. కె. శ్రీధరన్



నేతృత్వంలోని "కల్వి వల్లల్" కలశలింగం మణిమండపంలో జరిగింది.కార్యక్రమాలు అంటే, B.Tech-సివిల్, మెక్, ఏరోనాటికల్ ఇంజనీరింగ్, బయో టెక్, ఫుడ్ టెక్నాలజీ, వ్యవసాయం, ఆర్కిటెక్చర్, హార్టికల్చర్ B.Com .LLB, B.A.LLB, B.sc, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, క్యాటరింగ్, ఫోరెన్సిక్ అడ్మిషన్ల కోసం దరఖాస్తులు పంపిణీ చేసిన డా. కె. శ్రీధరన్, ఛాన్సలర్, డా. ఎస్. అరియవాగి శ్రీధరన్, ప్రో ఛాన్సలర్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్ శశి ఆనంద్, వైస్ ఛాన్సలర్ డా.ఎస్.నారాయణన్ రిజిస్ట్రార్ డాక్టర్ వి.వాసుదేవన్.

## కుటుంబ కలహాలతో నిండుప్రాణం బలి

### భార్య, పిల్లలను చూడటానికి వెళ్తే... నిప్పటించిన అత్తారింటివారు చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కొత్తగూడెం,ఫిబ్రవరి17(సాక్ష్యం): కుటుంబ కలహాలు నిండు ప్రాణాన్ని బలి తీసుకున్నాయి. దంపతుల మధ్య కలహాలు రావడంతో భార్య అలిగి పుట్టింటికి వెళ్లింది. తర్వాత భర్త.. అత్తగారింటికి వెళ్లి భార్య పిల్లలను చూద్దామనుకుంటే.. అత్తింటి వారు అతడిని అడ్డుకున్నారు. అంతేనా.. ఇంటి అల్లుడన్న విషయం మరచి అతడిపై అత్తామామ, బామ్మర్దులు ఏకంగా పెట్రోల్ పోసి నిప్పంటించి, ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకున్నారు. ఒళ్లంతా మంటలు రేగడంతో అతడు సమీపంలోని నీటి తొట్టిలో పడిపోయాడు. ఇరుగు పొరుగు గమనించి ఆస్పత్రికి తరలించినా ఫలితం లేకపోయింది. ఈ దారుణ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లిలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం రామచంద్రునిపేటకు చెందిన ఎజ్జు వెంకటేశ్వర్లు, అనురాధ దంపతుల కుమార్తె కావ్య. ఆమెను మూడేండ్ల క్రితం పాల్వంచ మండలం దంతలబోరు గ్రామానికి చెందిన బల్లెం గౌతమ్ (24) ప్రేమ వివాహం చేసుకున్నాడు. గౌతమ్ ఎలక్ట్రిషన్ పనిచేస్తూ సుజాతనగర్‌లో నివాసం కాపురం పెట్టి కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. వారికి ఇద్దరు ఆడ పిల్లలు. అయితే 5 నెలల క్రితం భార్యాభర్తలు గొడవ పడటంతో కావ్య అలిగి పుట్టింటికి వెళ్లింది. ఈ క్రమంలో ఫిబ్రవరి 2న రాత్రి భార్యా పిల్లలను చూసేందుకు గౌతమ్ అత్తింటికి వెళ్లాడు. అయితే అల్లుడు గౌతమ్‌ను అత్త మామ, బామ్మర్దులు ఇంట్లోనికి అనుమతించలేదు. దీంతో వారి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ క్రమంలో వారు గౌతమ్‌పై పెట్రోల్ పోసి నిప్పంటించి ఇంట్లోకెళ్లి తలుపులు వేసుకున్నారు. మంటలకు తాళలేక గౌతమ్ కేకలు వేస్తూ పక్కనే ఉన్న నీటితొట్టిలో పడిపోయాడు. తీవ్రంగా గాయపడిన అతడిని అతడిని ఇరుగు పొరుగు ఖమ్మం హాస్పిటల్‌కి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కుటుంబ సభ్యులు అక్కడ నుంచి వరంగల్ ఎంజీఎంకి తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ గౌతమ్ మృతి చెందాడు. మృతుడి తండ్రి బల్లెం వెంకటేశ్వర్లు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## వరుస నష్టాల నుంచి తేరుకున్న మార్కెట్లు

### చివరలో స్వల్ లాభాలతో ముగింపు

ముంబై,ఫిబ్రవరి17(సాక్ష్యం): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలు వాణిజ్య యుద్ధాలకు కారణమవుతానే భయంతో ప్రపంచ మార్కెట్లు వరుస నష్టాలను ఎదుర్కొంటున్నాయి. వరుసగా ఎనిమిది రోజులు భారీ నష్టాలతో నేల చూపులు చేసిన దేశీయ సూచీలు సోమవారం కాస్త ఊపిరి పీల్చుకున్నాయి. సోమవారం ఉదయం కూడా స్టాక్ మార్కెట్లు నష్టాలతోనే ప్రారంభమయ్యాయి. అయితే చివర్లో నష్టాల నుంచి బయటపడి లాభాలతో రోజును ముగించాయి. ముఖ్యంగా భారీ నష్టాలను చవిచూస్తున్న మిడ్, స్మాల్ క్యాప్ స్టాక్స్ కాస్త కోలుకున్నాయి. గత శుక్రవారంతో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు 300 పాయింట్లు నష్టంతో రోజును ప్రారంభించిన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత నష్టాల్లోకి జారుకుంది. ఒక దశలో 600 పాయింట్లకు పైగా కోల్పోయి 75, 294 వద్ద ఇంట్రాడే కనిష్టానికి పడిపోయింది. అయితే మధ్యాహ్నం తర్వాత కాస్త కోలుకుంది. చివరకు 57 పాయింట్ల స్వల్ప లాభంతో 75, 996 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. ఉదయం 22, 750 కంటే కింద పడిపోయి ఆ తర్వాత కోలుకుంది. చివరకు 30 పాయింట్ల స్వల్ప లాభంతో 22, 959 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో మనప్పురం ÷నాన్స్, సీజీ పవర్, అశోక్ లేలాండ్, ఆస్ట్రాల్ లిమిటెడ్ షేర్లు లాభాలను ఆర్జించాయి. పీబీ ఫిన్‌టెక్, మహీంద్రా అండ్ మహీంద్రా, సుప్రీమ్ ఇండస్ట్రీస్, వరుణ్ బేవరేజెస్ షేర్లు నష్టాలను చవిచూశాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 195 పాయింట్లు లాభపడింది. బ్యాంక్ నిఫ్టీ 159 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 86.88గా ఉంది.

## టిఎన్జిఓస్ యూనియన్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర్ టిఎస్ ఐఏఎస్

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 17 (సాక్ష్యం) టిఎన్జిఓస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు అధ్యక్షతన జరిగిన



టిఎన్జిఓస్ యూనియన్ ములుగు జిల్లా డైరీ క్యాలెండర్ 2025 ఆవిష్కరణ కార్యక్రమం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించగా ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర టిఎస్ ఐఏఎస్ అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ శ్రీ ఎం. సంపత్ రావు తో కలిసి పాల్గొని డైరీ క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. అదేవిధంగా నాలుగవ తరగతి ఉద్యోగుల క్యాలెండర్ మహిళా విభాగం కాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లడంలో ములుగు జిల్లా ఉద్యోగులు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని, ములుగు జిల్లా అభివృద్ధిలో వారి పాత్ర కృషి అమోఘమని కొనియాడారు అంతేకాకుండా, చిన్న స్థాయి ఉద్యోగి నుండి అధికారుల వరకు చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పని పనిచేస్తేనే సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతాయని అందరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని వారు తెలిపారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో టీఎన్జీవోస్ యూనియన్ ముఖ్య భూమిక పోషిస్తున్నదని, ఉద్యోగులకు ఏ చిన్న సమస్య వచ్చినా సంఘం నాయకులు తమ దృష్టికి తీసుకురావాలని వారు తెలిపారు.జిల్లా అధ్యక్షులు పోలు రాజు మాట్లాడుతూ కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరించినందుకు, వారు సంఘం మీద చూపిస్తున్న అభిమానానికి, యూనియన్ కార్యక్రమాలకు భవనాన్ని కేటాయించడం కొత్త భవనానికి నిధులు మంజూరు చేసినందుకు కలెక్టర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీమతి మేడి చైతన్య, అసోసియేట్ అధ్యక్షులు భూక్య లాల్ నాయక్, కోశాధికారి ఏ కుమారస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు, మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు వారి నూతన కార్యవర్గ సభ్యులు నాలుగు యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు ఫోరం అధ్యక్ష కార్యదర్శులు నాలుగవ తరగతి మరియు అంగన్వాడీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

నారాయణఖేడ్, సాక్ష్యం

గౌరవ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన సందర్భంగా గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆదేశానుసారం నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు మరియు చెట్ల ముక్కలను నాటడం జరిగింది కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి వారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.






ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు లక్ష్మీబాయి రవీందర్ నాయక్, నరసింహారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్,మనూర్ మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, ఖేడ్ మండల పార్టీ ఉపధ్యక్షులు నర్సింలు ముదిరాజ్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్,మాజీ ఎంపీటీసీ ముజామిల్, జిల్లా నాయకులను చింతల గీతారెడ్డి,టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజా గౌడ్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, రైతుబంధు అధ్యక్షులు దుర్గారెడ్డి,మాజీ సర్పంచ్లు వెంకటేశం,రాజు, సల్మాన్,మాజీ ఉప సర్పంచ్ సిద్దు, నాయకులు ఉబెద్, శివకుమార్, లక్ష్మణ్ నాయక్, సర్దార్ నాయక్, చంద్రకాంత్,అబ్బు పటేల్,బంగారు రాజు, సాయియాదవ్,శివశంకర్, కె ప్రసాద్,రాములు, సంతోష్, ప్రసాద్, సమీ, ప్రసాద్,ఇస్మాయిల్,తదితరులు ఉన్నారు.

# శ్రీ బగలాముఖి అమ్మవారి భక్తులకు ఆకుల రాణి రామకృష్ణ పుణ్య దంపతులు అన్నదానం!!

సాక్ష్యం న్యూస్ ,శివంపేట.

మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో శ్రీబగలాముఖీ శక్తిపీఠం ద్వితీయ వార్షికోత్సవ వేడుకలకు హాజరైన అమ్మవారి భక్తులకు సోమవారం ఆకుల రాణి -రామకృష్ణ దంపతులతో పాటు ఆకుల లత - బాలకృష్ణ దంపతులు తమ స్వంత డబ్బులతో అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. భక్తులకు అన్నదానం నిర్వహించిన రామకృష్ణ,





బాలకృష్ణ దంపతులను బగలాముఖీ శక్తిపీఠం చారిటబుల్ ట్రస్టు చైర్మన్ శాస్త్రుల వెంకటేశ్వర శర్మ, స్థలదాతలు పబ్బ రమేష్ గుప్త, పబ్బ మహేష్ గుప్త ప్రత్యేకంగా అభినందించారు. అన్నదానం చేసిన దాతల కుటుంబాలకు అమ్మవారి అనుగ్రహం ప్రతినిత్యం ఉండాలని, ఆయురారోగ్యలతో నిండు నూరేళ్లు ఆనందంగా ఉండాలని ఆశీర్వాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో బగలాముఖి శక్తిపీఠం భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సహకార కేంద్ర బ్యాంక్ సేవలను రైతులు వినియోగించుకోవాలి

## రైతు అవగాహన సదస్సులో బ్యాంక్ మేనేజర్ కిషన్ పిలుపు.

సాక్ష్యం న్యూస్ (పాపన్నపేట, ఫిబ్రవరి 17):

జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో రైతులకు అన్ని రకాల రుణ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆ బ్యాంక్ మేనేజర్ కిషన్ వెల్లడించారు. ఈ మేరకు



సోమవారం మండల పరిధిలోని చికోడ్ గ్రామంలో రైతులకు, బ్యాంక్ కస్టమర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ తమ బ్యాంక్ లో పౌల్ట్రీ, డైరీ ,షిప్, రైతు నేస్తం, హౌసింగ్, విద్య ల్యాండ్ డెవలప్మెంట్ తదితర పథకాలకు రుణాలు అందజేస్తామని వెల్లడించారు. డిసిసిబి బ్యాంకులో ఫిక్స్డ్ డిపాజిట్ చేస్తే అన్ని బ్యాంకుల కన్నా వడ్డీ అధికంగా ఉంటుందని అన్నారు. అంతేకాకుండా ఫోన్ పే, గూగుల్ పే, ఏటీఎం సౌకర్యాలు సైతం కల్పించినట్లు ఆయన వివరించారు. బంగారు ఆభరణాలకు తక్కువవడ్డీకి గోల్డ్ లోన్ సౌకర్యం కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుధీర్ చంద్ర దేశ్ పాండే, మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, కొండల్ రెడ్డి తో పాటు రైతుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలు సంతోషంగా లేని దేశం

**సమాజం పేదరికంలోనే ఉండిపోతాయి**

**గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్ కీలక వ్యాఖ్యలు**

**10వ అంతర్జాతీయ మహిళా సదస్సు ప్రారంభం**

**అడ్డంకులను ఛేదించి అనుబంధాలను పెంచే చర్చావేదిక**

సాక్ష్యం హైదరాబాద్:

వివిధ రంగాలకు చెందిన మహిళలు ఒకే వేదికపై కలుసుకుని ఫలవంతమైన చర్చలు జరిపిన దృశ్యం బెంగుళూరులోని ఆర్ట్ ఆఫ్ లివింగ్ అంతర్జాతీయ కేంద్రంలో జరిగిన 10వ అంతర్జాతీయ మహిళా సదస్సులో ఆవిష్కృతమైంది. అడ్డంకులను బద్దలు ఛేదించి, తమను తాము కొత్తగా ఆవిష్కరించుకుని, శ్రేయస్సును అందుకునే దిశగా అడుగులు పడ్డాయి. సామాజిక, లౌకిక విషయాలపై లోతైన చర్చలు, ప్రగాఢమైన మానసిక విశ్రాంతినిచ్చే అంతరంగ ప్రయాణాలు, వాటికి తోడుగా సాంస్కృతిక ప్రదర్శనలు కలగలిసి ఆహుతులకోసం ఒక ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించాయి. ఒక చర్చావేదికపై, బహ్రెయిన్‌కు చెందిన మహిళా సైనిక సైనికాధికారిణి, ఒక భారతీయ నటి, టర్కీదేశపు డిజిటల్, కృత్రిమ మేధ కళాకారుడు కలుసుకుని, మనస్సు, చైతన్యం - వీటిపై సృజనాత్మకత ప్రభావం గురించి చర్చించారు. ప్రముఖ బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా తన అభిప్రాయాన్ని పంచుకుంటూ, "నేను ఎదుగుతున్న దశలో కళలు నాకు ధ్యానాన్ని నేర్పాయి. అది సహజంగా జరిగిపోయింది. ఐతే నేను ఇక్కడ అడుగుపెట్టిన మరుక్షణమే నా శక్తిసామర్థ్యాలలో చిత్రమైన మార్పును గమనించాను. ప్రజలు మంచిగా ఉంటూ, అందరి మంచినీ కోరుకున్నప్పుడే సృజనాత్మకత వృద్ధి చెందుతుంది." అని అన్నారు.

బహ్రెయిన్ సైనిక, క్రీడా విభాగాలకు అధిపతిగా పనిచేస్తున్న కుమారి నూరా అబ్దుల్లా మాట్లాడుతూ, "సైన్యంలో ఆజ్ఞలను పాటించడమే తప్ప




సృజనాత్మకతకు తావు లేదు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ను చూసిన తర్వాత, మార్పును సృష్టించేందుకు స్వేచ్ఛ అవసరమని, నిజమైన సృజనాత్మకత సమాజాభివృద్ధికి ఉపయోగపడుతుందని నేను గ్రహించాను." అన్నారు. ఈ సదస్సుకు చోదకశక్తిగా ఉన్న చైర్ పర్సన్ శ్రీమతి భానుమతి నరసింహన్ మాట్లాడుతూ, మహిళల జీవితంలో విశ్రాంతి, పని మధ్య సమతుల్యత ఉండాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. "మహిళలుగా మనము మరింత ఎక్కువగా, మరింత త్వరగా సాధించాలనే ఆతృతలో ఉంటాము. నిజానికి మీరు తగినంత విశ్రాంతి తీసుకున్నపుడే మీరు అనుకున్నవి సాధించగలరు. ఇది విశ్రాంతిగా, ప్రశాంతంగా ఉండేందుకు తగిన సమయం." అని పేర్కొన్నారు.

**కోట్లాది మందికి అంతర్గత శాంతిని అందించిన గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్‌కు వెల్లువెత్తిన ప్రశంసలు**

180 దేశాలలో కోట్లాది ప్రజలకు అంతర్గత శాంతిని అందించడంలో ప్రపంచ శాంతి నాయకుడు గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్ పోషించిన పాత్రను ఈ సదస్సుకు హాజరైన పలువురు ప్రముఖులు కొనియాడారు. ఆధ్యాత్మిక విలువలను పరిరక్షించడంలో గురుదేవ్ పాత్రను ప్రశంసిస్తూ భారత రాష్ట్రపతి గౌ. శ్రీమతి ద్రౌపది ముర్ము, "భారతదేశం ఆధ్యాత్మిక దేశం, కానీ మారుతున్న కాలంతో మనం మన మూలాలకు దూరమవుతున్నాము. అందుకోసమే, మనం మరచిపోయిన విలువలను గుర్తుచేందుకు, మనకు స్ఫూర్తినిచ్చేందుకు గురుదేవ్ వంటి ఆధ్యాత్మిక నాయకులు ఇక్కడ ఉ







న్నారు." అని అన్నారు. ప్రతిష్టాత్మకమైన విశాలాక్షి అవార్డు అందుకున్న సందర్భంగా కేంద్ర మాజీ విద్యాశాఖ మంత్రి శ్రీమతి స్మృతి ఇరానీ, "ఒక సాధుపుంగవునికి జన్మనిచ్చిన తల్లి పేరు మీద అవార్డును అందుకోవడం కంటే గొప్ప బహుమతి మరొకటి లేదు." అని భావోద్వేగానికి గురయ్యారు. జపాన్ మాజీ ప్రథమ మహిళ, గౌ. అకీ అబే మాట్లాడుతూ, హింసలేని ప్రపంచం కోసం గురుదేవ్ దృక్పథాన్ని తన స్వీయ అనుభవంతో పోల్చి చూశారు. ఆమె భర్త, జపాన్ మాజీ ప్రధాని షింజో అబే దుండగుని కాల్పులలో మరణించిన సంగతి విదితమే. "ప్రతి నేరస్థుడిలో ఒక బాధితుడు ఉంటాడని గురుదేవ్ చెప్పడం నేను విన్నాను. నా భర్త ప్రాణం తీసిన వ్యక్తిని ద్వేషించే బదులు, నేను కరుణించగలనా? అటువంటి హింస జరుగకుండా ఉండేందుకు నేను ఏమైనా సహాయం చేయగలనా? కేవలం నేరం జరిగిన తర్వాత బాధితులకు మద్దతిచ్చే సమాజం కంటే, నేరాలు తక్కువ జరిగే సమాజమే ఖచ్చితంగా మెరుగ్గా ఉంటుంది." అని ఆమె అన్నారు.

**సీతా చరితం: సాంస్కృతిక దృశ్య వైభవం**

ఈ 10వ అంతర్జాతీయ మహిళా సదస్సు కేవలం చర్చలు, ఆత్మపరిశీలనలకు మాత్రమే పరిమితం కాకుండా, సీతా చరితం అనే చక్కని రంగస్థల సాంస్కృతిక ప్రదర్శనకు, వేదికగా కూడా మారింది. భారతీయ కావ్యమైన రామాయణాన్ని ఏ షరతులూ లేని ప్రేమ, జ్ఞానం, ఆత్మస్థైర్యం, భక్తి, కరుణరసాల కలయికగా సీతాదేవి దృక్కోణం నుండి చూపే ప్రయత్నం ఇక్కడ జరిగింది. 500మంది కళాకారులు 30 విభిన్న సంగీత నృత్య రీతులను మేళవించి, దేశంలో మొట్టమొదటిసారిగా 4-డి సాంకేతికతను ఉపయోగించి చేసిన సంగీత నృత్య రూపకం ప్రపంచం నలుమూలలనుండి హాజరైన ఆహుతులను మంత్రముగ్ధులను చేసింది. కాలానికి అతీతంగా, మానవాళికి ఆదర్శంగా నిలచిన రామకథను ఈ ప్రదర్శన 190 దేశాలకు తీసుకువెళుతుంది. ఇంగ్లీషులో రూపొందించబడిన స్క్రిప్ట్ కోసం 20కి పైగా వివిధ భాషలు, సంస్కృతులలోని రామాయణాలను పరిశీలించడం జరిగింది. ఆ విధంగా ఇది నిజమైన ప్రపంచ సాంస్కృతిక అనుభూతిని కలిగిస్తుంది. సీతా చరితం నిర్మాణం వెనుక ఉన్న ప్రేరణ గురించి సృజనాత్మక దర్శకురాలు శ్రీవిద్యా వర్చస్వి మాట్లాడుతూ, "సీతమ్మవారి కథ పరివర్తకు ప్రతిబింబంగా నిలుస్తుంది. అంతే కాక, ఈ నాటకం, స్క్రిప్ట్, డైలాగ్‌లు అన్నీ గురుదేవుల జ్ఞానంతో నిండి ఉన్నాయి." అని అన్నారు. రెండవరోజు ప్రదర్శనలకు తెరపడే సమయానికి, ఆహుతుల హృదయాలలో సౌభ్రాతృత్వం, సృజనాత్మకత, విశ్వ మానవీయ విలువలు స్థిరమై నిలిచాయి. జ్ఞానం, కరుణ, అంతర్గత శాంతి, ఆనందాలతో రూపొందే భవిష్యత్తుకు దారి చూపాయి.

# ఇసుక అక్రమ రవాణా పై నిరంతర పర్యవేక్షణ

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్ పి కిరణ్ ఖరే

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :

ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జయశంకర్



భూపాలపల్లి జిల్లా ఎస్ పి కిరణ్ ఖరే అన్నారు. సోమవారం మహాదేవ్ పూర్ మండలం బొమ్మాపూర్ ఇసుక క్వారీతో పాటు కాటారం మండలం మద్దులపల్లి చెక్ పోస్ట్ ను ఎస్పి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా క్వారీలో గల ఇసుక నిల్వలపై ఆరా తీసి, క్వారీ ఆఫీసులో ఉన్న రికార్డు పుస్తకాలను పరిశీలించినారు. క్వారీలో ఎటువంటి అక్రమాలకు పాల్పడిన, జీరో బిల్లులు, డబుల్ ట్రిప్, అదనపు లోడ్, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనంలో రవాణా, తప్పుడు గమ్యం స్థానం లాంటి ఉల్లంఘన లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో అనుమతి లేకుండా ఇసుకను తరలించడం ,అక్రమంగా నిల్వ చేయడం వంటి కార్యకలాపాలను నిరోధించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక దాడులు నిర్వహిస్తోందన్నారు. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో దాడులు చేసి, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్పి తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేసేవారిపై ప్రివెన్షన్ ఆఫ్ డ్యామేజ్ టు పబ్లిక్ ప్రాపర్టీ చట్టం, మైన్స్ అండ్ మినరల్స్ చట్టం ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్పి హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్దేశించిన ప్రాంతంలోనే రాయల్టీ రుసుము చెల్లించి ఇసుక తవ్వకాలు చేపట్టాలని తెలిపారు. అక్రమాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చట్ట పరంగాచర్యలుతీసుకుంటామని ఎస్ పి కిరణ్ ఖరే హెచ్చరించారు.

# బారాస మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన కేసీఆర్ జన్మదిన వేడుకలు

## బారాస మండల పార్టీ అధ్యక్షుడు ధర్మారపు వేణు

సాక్ష్యం న్యూస్ ఫిబ్రవరి17 దంతాలపల్లి ప్రతినిధి

స్థానిక మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలిలో మండల పార్టీ అధ్యక్షుడు ధర్మారపు వేణు తెలంగాణ రాష్ట్ర సాధకుడు కెసిఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచడం జరిగింది.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు వేణు మాట్లాడుతూ..కెసిఆర్ రాజకీయ



చానిక్యుడు,అలుపెరుగని పోరాటయోదుడు,తెలంగాణ రాష్ట్ర ఉద్యమ శిఖరం,అపర భగీరధుడు,రైతు బాంధవుడు,తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించిన మహా నాయకుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ ఓల్లాద్రి మల్లారెడ్డి,బారాస పార్టీ మండల యువజన అధ్యక్షుడు వీరబోయిన కిషోర్,బారాస పార్టీ మండల ఉపాధ్యక్షుడు అంకం సోమేశ్వర్,బారాస నాయకులు బాధ నరసయ్య వెంకన్న,యాకయ్య,శేఖర్,నరేష్,కృష్ణ, యుగెంధర్,భద్రయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎటు చూసిన భక్తజనమే అంతా బగలాముఖీ నామస్మరణమే!

## భక్తులతో కిటకిటలాడిన బగలాముఖీ శక్తిపీఠం!

## ముఖ్య అతిధులు ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి.

## అమ్మవారి భక్తులకు అన్నదానం నిర్వహించిన ఆకులరామకృష్ణ పుణ్య దంపతులు.

సాక్ష్యం న్యూస్ బీశివంపేట

అత్యంత శక్తిపీఠాలలో ఒకటైన మెదక్ జిల్లా



శివ్వంపేట మండల కేంద్రంలోని శ్రీబగలాముఖీ శక్తిపీఠం ద్వితీయ వార్షికోత్సవ పర్వదినం సందర్భంగా బగలాముఖీ ట్రస్ట్ చైర్మన్, అమ్మవారి ఉపాసకులు, బ్రహ్మర్శి శాస్త్రుల లక్ష్మీ - వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో బగలాముఖీ అమ్మవారికి విశేషమైన హరిద్రార్చన, అభిషేకం, బగలా అష్టోత్తర నామర్చనలు, మంగళహారతి, మంత్రపుష్పం, మంగళనీరాజనంతో పాటు అమ్మవారికి మహాపూజలను అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించడం జరిగినది. ద్వితీయ వార్షికోత్సవపర్వదినం సందర్భంగా అమ్మవారికి పసుపు రంగు వస్త్రాలు, హరిత వర్ణ పుష్పాలతో విశేష అలంకరణ చేసి నానావిధ ఫలాలతో నైవేద్యం సమర్పించారు.

బగలాముఖీ నామస్మరణతో మార్మోగిన శక్తిపీఠం పరిసరాలు. ఉమ్మడి తెలుగు



రాష్ట్రాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి శివ్వంపేటలో బగలాముఖీ అమ్మవారి దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ వార్షికోత్సవం సందర్భంగా బగలాముఖీ శక్తిపీఠం భక్తులతో కిటకిటలాడింది. " ఐం బగలంబాయై నమః " అంటూ అమ్మవారి మూల మంత్రంతో పాటు బగలాముఖీ నామస్మరణతో శక్తిపీఠం పరిసరాలన్నీ మార్మోగిపోయాయి. అమ్మవారి భక్తులకు పబ్బ మహేష్ గుప్తా తో పాటు, ఆకులరామకృష్ణ పుణ్య దంపతులు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో స్థలదాతలు పబ్బ రమేష్ గుప్త - స్వరూప దంపతులు, మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త, మాజీ జడ్పీ కో ఆప్షన్ నెంబర్ మన్సూర్ , టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణ గౌడ్, మాజీ ఎంపీపీ హరికృష్ణ, వైస్ ఎంపీపీ రమాకాంత్, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, బిసి మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కృష్ణారావు యాదవ్, సిలువేరి వీరేశం, ఆలయ నిర్వాహకుడు సూర్య కుమార్ గౌడ్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్



మాజీ సర్పంచ్ పత్రల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ రాజిపేట పద్మ వెంకటేశ్వర్, గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దగల లక్ష్మీ నరసయ్య, మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు, బగలాముఖి శక్తిపీఠం భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ బాస్ బర్త్ డే ను మరిచిన బిఆర్ ఎస్ కొండాపూర్ మండల నాయకులు

సాక్ష్యం న్యూస్ సదాశివపేట

సంగారెడ్డి జిల్లా సదాశివపేట కొండాపూర్: మాజీ సీఎం కేసీఆర్ టిఆర్ఎస్ అధినేత బర్త్డేను కొండాపూర్ మండలం పార్టీ శ్రేణులు మర్చిపోవడం బర్త్ డే ను కొండాపూర్ మండలం పార్టీ శ్రేణులు మర్చిపోవడం కెసిఆర్ అభిమానులను ఆశ్చర్యానికి గురి చేసింది. మాజీ



సీఎం కేసీఆర్ బర్త్డే రాష్ట్రవ్యాప్తంగా సంగారెడ్డిలో సాక్షిపేటలో నిర్వహించినప్పటికీ కొండాపూర్ మండలంలో కీలక నేతలు మాజీ ఎంపీటీసీ, సర్పంచులు జెడ్పిటిసి, ఎంపీపీ, బిఆర్ఎస్ పార్టీకి జిల్లా నేతలు ఉన్న కొండాపూర్ మండలంలో కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ఆసుపత్రిలో పండ్ల పంపి దేవాలయాల్లో పూజలు చేయకపోవడం గమనార్హం. మండలంలోని గ్రామాల్లో మండల కేంద్రంలో టిఆర్ఎస్ మండల కమిటీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు చేయకపోవడం పై బిఆర్ఎస్ కార్యకర్తలు కేసీఆర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కెసిఆర్ బర్త్డే వేడుకలు చెయ్యకపోవడం కొండాపూర్ విఆర్ఓ శ్రేణులు చర్చ జరుగుతుంది అభిమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు

## అంగన్వాడీల జీతాలు పెంచాల్సిందే

**బడ్జెట్ కేటాయింపులు చేయండి**

**అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ డిమాండ్**

విశాఖపట్టణం,ఫిబ్రవరి17(సాక్ష్యం): అంగన్వాడీల జీతాలు పెంపుదల చేస్తూ రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని అంగన్వాడి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సుబ్బారావమ్మ డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్స్, ఆయాలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం జివిఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ముందుగా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2019 సంవత్సరం నుండి అంగన్వాడీలుకి వేతనాలు పెంచలేదన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఉన్నప్పుడు అంగన్వాడీ 42 రోజులపాటు సమ్మె చేయటంతో, ప్రభుత్వం దిగివచ్చి తమ యూనియన్ తో ఒప్పందం చేసుకుందన్నారు. ఒప్పందం ప్రకారం 2024 జూలై నెల నుంచి వేతనాలు పెంచాల్సి ఉందని చెప్పారు.అయితే ఆనాటి నుంచి ఈనాటి వరకు ఒప్పందం అమలు కాలేదని, వేతనాలు పెంపు చేయలేదని ఆరోపించారు. ఒప్పందం ప్రకారం వేతనాల పెంచాలన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు గ్రాడ్యుటి అమలు చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. అది కూడా అమలకు నోచుకోలేదన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేసే మినీ సెంటర్లను మెయిన్ సెంట్రల్స్ గా మారుస్తూ జిఓ ఇవ్వాలన్నారు. అంగన్వాడీలకు కనీస వేతనంగా రూ.26 వేలు చెల్లించాలన్నారు. అంగన్వాడీలపై పని ఒత్తిడి, యాప్ ల ఒచ్చిడి తగ్గించాలన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తూ,అంగన్వాడీ హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇవే డిమాండ్ల తో రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల వద్ద ఈరోజు అంగన్వాడీలు నిరసన చేపట్టారని తెలిపారు. బ్జడెట్ సమావేశాల సందర్భంగా అంగన్వాడీల జీతాల పెంపుపై స్పష్టమైన ప్రకటన చేయకపోతే, తమ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి కుమార్, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎం. వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో 19 నుంచి శివరాత్రి బ్రహ్మోత్సవాలు

సిఎం చంద్రబాబును ఆహ్వానించిన ఆలయ అధికారులు

అమరావతి,ఫిబ్రవరి17(సాక్ష్యం): శ్రీశైలం శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవాలయంలో ఈనెల 19 నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలుమొదలుకానున్నాయి. బ్రహ్మోత్సవాల కోసం దేవాలయ అధికారులు అన్ని ఏర్పాట్ల పూర్తి చేశారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆహ్వానం అందించారు భ్రమరాంభ మల్లికార్జున స్వామి ఆలయ ఈవో ఎం.శ్రీనివాసరావు, పండితులు, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సిఎంను కలిసి పత్రిక అందచేసి ఆహ్వానించారు. శ్రీశైలం మహాక్షేత్రంలో ఈనెల 19వ తేదీ నుంచి మార్చి 1 వరకు శివరాత్రి మహోత్సవాలు జరుగుతున్నాయని సీఎంకు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు రావాలని సీఎం చంద్రబాబును ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఎంకు ఆలయ పండితులు స్వామివారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని అందించి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా సీఎంకు ఆలయ పండితులు స్వామివారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని అందించి ఆశీర్వదించారు.శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర రోడ్లు / భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని శ్రీశైలం దేవస్థానం ఈవో ఎం. శ్రీనివాసరావు, ఆలయ ప్రధాన అర్చకులు, పురోహితులు ఆహ్వానించారు. సోమవారం సచివాలయంలో మంత్రిని శ్రీశైలం ఆలయ ఈవో మర్యాదపూర్వంగా కలిసి.. బ్రహ్మోత్సవాలకు ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం మంత్రికి తీర్థ ప్రసాదాలు అందజేసిన ఆలయ పురోహితులు, వేద పండితులు.. వేదాశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా మహా శివరాత్రిని పురస్కరించుకుని జరుగుతున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను ఆలయ ఈవోను అడిగి తెలుసుకున్నారు మంత్రి. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దర్శన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే భక్తుల సౌకర్యార్థం తీసుకోవాల్సిన భద్రతా చర్యలు.. క్యూలైన్లలో రద్దీ నివారణ వంటి అంశాలపై తీసుకోవాల్సిన చర్యలపై ఆలయ ఈవోకు మంత్రి జనార్ధన్ రెడ్డి పలు సూచనలు చేశారు.



## గుంటూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**కూలీలతో వెళుతున్న ఆటోను ఢీకొన్న ఆర్టీసీ బస్సు**

**ఘటనాస్థిలోనే ముగ్గురు మహిళా కూలీల దుర్మరణం**

**ప్రధా ఘటనపై సిఎం చంద్రబాబు, మంత్రుల దిగ్భ్రాంతి**

**క్షతగాత్రులకుమెరుగైన వైద్యం అందించాలని ఆదేశం**

గుంటూరు,ఫిబ్రవరి17(సాక్ష్యం): గుంటూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కూలీ మహిళలు ప్రయాణిస్తున్న ఆటోను పల్లె వెలుగు బస్సు ఢీ కొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదంలో ఏడుగురు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలికి చేరుకున్నారు. గాయపడిన వారిని గుంటూరు జీజీహెచ్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. సుద్ధపల్లి నుండి కంతేరుకు 10 మంది మహిళా కూలీలు సోమవారం ఉదయం ఆటోలో బయల్దేరారు. చేబ్రోలు మండలం నారా కోడూరు-బుడంపాడు గ్రామాల మధ్య గుంటూరు డిపోకు చెందిన పల్లె వెలుగు బస్సు.. ఆటోను ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. మృతులు సుద్ధపల్లికి చెందిన అల్లంశెట్టి అరుణ, కుర్రా నాంచారమ్మ, తోట సీతారాములుగా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మహిళలు మృతి చెందిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో వ్యవసాయ కూలీల మృతిపై సీఎం విచారం వ్యక్తం చేశారు. కూలీ పనుల కోసం వెళ్తున్న మహిళలు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విచారకరమన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రోడ్డు ప్రమాదంపై మంత్రి నాదెండ్ల మనోహర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ముగ్గురు మహిళలు మృతి చెందడం దురదృష్టకరమని అన్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. మృతి చెందిన వ్యవసాయ కూలీల కుటుంబాలకు మంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రి... బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రమాదంలో ముగ్గురు కూలీలు దుర్మరణం చెందిన ఘటన కలచి వేసిందని జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి కందుల దుర్గేష్ విచారం వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం ప్రమాద వార్త తెలిసిన వెంటనే జిల్లా అధికారులతో మంత్రి దుర్గేష్ ఫోన్లో మాట్లాడి వివరాలు ఆరా తీశారు. అనంతరం జీజీహెచ్ లో క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. పొట్టకూటి కోసం కూలీ పనులకు వెళుతూ ముగ్గురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, మృతుల కుటుంబాలను ప్రభుత్వం తరపున ఆదుకుంటామన్నారు.ఈ సందర్భంగా మృతి చెందిన వ్యవసాయ కూలీల కుటుంబాలకు మంత్రి దుర్గేష్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారిని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర పరామర్శించారు. జీజీహెచ్‌లో మృతుల కుటుంబ సభ్యులను ధూళిపాళ్ల ఓదార్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మహిళా కూలీలు దుర్మరణం చెందడం విచారకరమన్నారు. చనిపోయిన వారందరూ కూడా రెక్కల కష్టం మీద జీవించేవారు కావడం బాధాకరమని అన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని జీజీహెచ్ వైద్యులకు సూచించామని తెలిపారు. ప్రమాదంలో మృతి చెందిన మహిళల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. బాధితులకు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన రహదారిని మరింత విస్తరించే అంశం ఎంపీల ద్వారా కేంద్రం దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర పేర్కొన్నారు.

# ప్రజలే ఫస్ట్ .. ప్రభుత్వం విధానం

- **ప్రతి ప్రభుత్వ పథకం, కార్యక్రమంపై ప్రజల్లో సంతృప్తి**
- **పాలసీలో తప్పులు ఉంటే సరిదిద్దండి....**
- **అమలులో అలసత్వం ఉంటే బాధ్యులపై చర్యలు**
- **అన్ని వ్యవస్థలు సమగ్రంగా పనిచేయాలి**
- **పథకాల అమలుపై జిల్లాల వారీగా కూడా రేటింగ్**
- **ప్రజలు, లబ్దిదారుల నుంచి నిరంతరం అభిప్రాయ సేకరణ**
- **వారానికి నాలుగు శాఖలపై సమీక్ష**

**అధికారులకు స్పష్టం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

అమరావతి,ఫిబ్రవరి17(సాక్ష్యం): ప్రజలే ఫస్ట్ అనే విధానంతో ప్రభుత్వం పనిచేస్తుందని....దీనికి అనుగుణంగా అన్ని శాఖల్లో, అన్ని స్థాయిలో అధికారులు, ప్రభుత్వ ఉద్యోగుల పనితీరు ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రతి ప్రభుత్వ కార్యక్రమం అమల్లో ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తం అవ్వాలని సిఎం అన్నారు. ఏదైనా పాలసీలోనో, అమలులోనో లోపాలు, తప్పులు ఉంటే సరిదిద్దాలని...అయితే వాటి అమలులో అలసత్వం, నిర్లక్ష్యం, అవినీతి ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సిఎం అధికారులకు సూచించారు. ఆయా శాఖల్లో అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పనితీరు బాగుంటేనే అన్ని కార్యక్రమాల్లో ప్రజల నుంచి సానుకూల స్పందన వస్తుందని...అప్పుడే ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుందని సిఎం అన్నారు. మెక్కుబడి పనితీరుతో మార్పు రాదుఅనేక కష్టాలు, సవాళ్లను అధిగమించి సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేస్తున్నామని...వీటి ఫలితాలు రావాలంటే వాటి అమలు అత్యంత పారదర్శకంగా, సమర్థవంతంగా ఉండాలని సిఎం అన్నారు. మొక్కుబడి పనితీరుతో మార్పు రాదని...గత ప్రభుత్వానికి తమ ప్రభుత్వానికి పాలనలో స్పష్టమైన వ్యత్యాసం కనిపించేలా...మార్పు వచ్చింది అనే అభిప్రాయం వ్యక్తం అయ్యేలా అన్ని వ్యవస్థలు పనిచేయాలని సిఎం సూచించారు. అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని....సాధ్యమైనంత ఎక్కువ టెక్నాలజీ వాడాలని సిఎం సూచించారు. శాఖల పనితీరుపై నిరంతరంగా సర్వేల ద్వారా నివేదికలు తెప్పిస్తామని సిఎం అన్నారు. ప్రజలిచ్చే రేటింగ్ పై వారానికి నాలుగు విభాగాలపై సమీక్ష చేస్తున్న సిఎం....ఈ రోజు దీపం పథకం, రేషన్ బియ్యం పంపిణీ, ఆర్టీసి సర్వీసులు, చెత్త నుంచి కంపోస్ట్ తయారీ



వంటి కార్యక్రమాలపై ప్రజా స్పందనపై సమీక్ష నిర్వహించారు. ఈ విభాగాల్లో లబ్దిదారులు, ప్రజల నుంచి ఐవిఆర్ఎస్ ద్వారా, క్యూర్ కోడ్ ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా రివ్యూ చేశారు. ప్రతి ప్రభుత్వ శాఖలో పనితీరుపై పర్సెప్షన్ ట్రాకింగ్ చేస్తున్నామని... ప్రజల నుంచి నేరుగా వస్తున్న ఈ ఫీడ్ బ్యాక్ ను ప్రాతిపదికగా తీసుకుని పనితీరు మెరుగుపరుచుకోవాలని సిఎం అన్నారు. దీపం పథకందీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల డెలివరీ విషయంలో లబ్దిదారుల నుంచి అక్కడక్కడా ఫిర్యాదులు రావడంపై సిఎం అధికారులను వివరణ కోరారు. ప్రభుత్వం ఉచితంగా సిలిండర్లు ఇస్తుంటే...వాటిని డెలివరీ చేసే సమయంలో డబ్బులు అడుగుతున్నట్లు వచ్చిన ఫిర్యాదులపై యాక్షన్ తీసుకోవాలని సిఎం సూచించారు. సిలిండర్ల డెలివరీలో ఫిర్యాదులు వస్తే...ఆ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎక్కువ ఫిర్యాదులు వస్తున్న గ్యాస్ ఏజెన్సీలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సిఎం ఆదేశించారు. సిలిండర్ డెలివరీ అయిన 48 గంటల్లో డబ్బు అకౌంట్ లో జమ అయ్యిందా లేదా అనే విషయంలో ప్రజల నుంచి సమాచారం సేకరించగా... 48 గంటల్లో డబ్బు జమ అవ్వడం లేదు అని కొంత మంది ఫిర్యాదు చేశారు. దీనికి కారణాలు విశ్లేషించి... సాంకేతికంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని సిఎం ఆదేశించారు.ఆర్టీసీ సర్వీసులుఆర్టీసీ సర్వీసులకు సంబంధించి సదరు బస్సు సమయానికి బయలుదేరిందా...నిర్ధేసిరచిన సమయానికి గమ్యానికి తీసుకువెళ్లారా..బస్ స్టాండ్ లో సదుపాయాలు ఎలా ఉన్నాయి అనే అంశాలపై ప్రయాణికుల నుంచి తీసుకున్న ఫీడ్ బ్యాక్ పై చర్చించారు. ఆర్టిసి బస్సుల సేవలపై ప్రయాణికుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడానికి ప్రతి బస్సులో క్యూ ఆర్ కోడ్ అందుబాటులో ఉంచాలని సిఎం తెలిపారు.

బస్ స్టాండ్ లలో మౌళిక సదుపాయాలపై (తాగునీరు, టాయిలెట్లు, కుర్చీలు) ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేశారని నివేదిక చెప్పగా...దాన్ని సరిదిద్దాలని సిఎం సూచించారు. ఇప్పటికి 1100 బస్సుల్లో క్యూ ఆర్ కోడ్ పెట్టామని అధికారులు చెప్పగా....మొత్తం 11 వేల బస్సులతో పాటు బస్ స్టాప్ లు, బస్ స్టేషన్ లలో కూడా విరివిగా క్యూర్ ఆర్ కోడ్ ఉంచి...ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలు తీసుకోవాలన్నారు. అలాగే బస్ స్టాండ్ లలో ఉండే క్యాంటీన్ లలో ఆహారం, ధరలు వంటి వాటిపైనా ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని...తద్వారా నాణ్యమైన సేవలు అందేలా చూడవచ్చని సిఎం అన్నారు.చెత్త నుంచి కంపోస్ట్ తయారీపంచాయతీ రాజ్ శాఖ పరిధిలో గ్రామాల్లో ఏర్పాటు చేసిన చెత్త నుంచి కంపోస్ట్ తయారీ కేంద్రాల పనితీరుపై ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. మీ గ్రామంలో కంపోస్ట్ తయారీ కేంద్రం ఉందా, పని చేస్తుందా...అది ఉపయోగపడుతుందా లేదా అనే ప్రశ్నలతో ఆయా గ్రామస్తుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. 5,859 గ్రామాల నుంచి ఈ మేరకు సమాచారం తీసుకున్నారు. ఈ కేంద్రాలు మరింత ఎఫెక్టివ్ గా పని చేయాలని ప్రజలు కోరుకుంటున్నట్లు సర్వే ద్వారా వెల్లడైంది. 2014-19 మధ్య కాలంలో చెత్త నుంచి కంపోస్ట్ తయారీ కేంద్రాలు ఏర్పాటు చేశామని...ఈ కార్యక్రమాన్ని గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని...మళ్లీ అన్ని కేంద్రాలను వినియోగంలో తేవాలని సిఎం సూచించారు. దీనితో పాటు రేషన్ సరుకుల పంపిణీ పైనా ఫీడ్ బ్యాక్ ఆధారంగా సమీక్ష చేశారు. రేషన్ సరుకుల పంపిణీలో తీసుకోవాల్సిన దానికంటే ఎక్కువ ధర తీసుకుంటున్నారని అక్కడక్కడా లబ్దిదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై అధికారులను సిఎం ప్రశ్నించారు. రేషన్ వ్యవహారంలో అవినీతి ఉండకూడదని స్పష్టం చేశారు. రేషన్ బియ్యం ఇంటింటికీ సరఫరా పై వస్తున్న ఫిర్యాదులపైనా లోతుగా విచారణ జరిపాలని సిఎం అధికారులను ఆదేశించారు.కేవలం చర్చలే కాదు...చర్యలు ఉండాలి!ప్రతివారం ఓ నాలుగు శాఖల్లో పథకాలు, కార్యక్రమాల అమలుపై ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుని దానిపై సమీక్ష చేస్తానని సిఎం అధికారులకు తెలిపారు. ప్రతిశాఖ గాడిన పడాలని....సేవల్లో మార్పు కనిపించాలని సిఎం అన్నారు. ప్రజల నుంచి వస్తున్న ఫీడ్ బ్యాక్ పై కేవలం చర్చించడమే కాదని...పొరపాట్లు, తప్పులు జరిగిన చోట సరిదిద్దాలని, అవినీతికి, నిర్లక్ష్యానికి పాల్పడిన చోట చర్యలు తీసుకోవాలని సిఎం అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు అయ్యిందని....గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి వ్యవస్థలో, విభాగంలో మార్పు కనిపించాలని సిఎం స్పష్టం చేశారు. ఆయా పథకాలు, కార్యక్రమాల అమలు విషయంలో జిల్లాల వారీగా కూడా ర్యాంకులు ఇస్తామని...వెనకబడి ఉన్న జిల్లాల కలెక్టర్లు దీనికి అనుగుణంగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

## భారతీయ సంస్కృతికి ఆలయాలే నిదర్శనం

- **అవి ఆధ్యాత్మిక కేంద్రాలే కాదు..అభివృద్ధి సూచికలు**
- **దేశాభివృద్ధిలో టెంపుల్ టూరిజం కీలక భూమిక**
- **మన కుటుంబ వ్యవస్థే మనకు నిరంతర బలం**
- **భక్తుల విరాళాలతోనే పేదలకు సేవచేసే భాగ్యం**
- **ఇంటర్నేషనల్ టెంపుల్ ఎక్స్‌పోలో సిఎం చంద్రబాబు నాయుడు**

తిరుపతి,ఫిబ్రవరి17(సాక్ష్యం): భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు, ఆధ్యాత్మికతకు దేవాలయాలు సజీవ సాక్ష్యాలని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మన దేశ సంస్కృతితో ఆలయాలకు విడదీయరాని అనుబంధం ఉందన్నారు. దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాదు.. అభివృద్ధికి ప్రధాన ఆదాయ వనరులని సీఎం చంద్రబాబు అన్నారు. దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలే కాదు.. అభివృద్ధికి సూచికలు అని వ్యాఖ్యానించారు. తిరుపతి వేదికగా 2వ ఇంటర్నేషనల్ టెంపుల్ కన్వెన్షన్ అండ్ ఎక్స్ పోను మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, గోవా సీఎం ప్రమోద్ సావంత్‌తో కలిసి ప్రారంభించారు చంద్రబాబు.. మూడు రోజుల పాటుఈ టెంపుల్ కన్వెన్షన్ అండ్ ఎక్స్ పో కొనసాగనుంది..తిరుపతిలో ప్రారంభమైన అంతర్జాతీయ ఆలయ కన్వెన్షన్ అండ్ ఎక్స్ పో కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆధ్యాత్మిక కేంద్రం తిరుపతికి వచ్చిన అందరికీ స్వాగతం పలుకుతూ.. ఈ ఎక్స్‌పోలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. కుంభమేళాలో 55 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు చేశారని చెబుతూ..ఇదొక మహత్తర ఘట్టమని అన్నారు. అంటే, దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలే కాదు.. అభివృద్ధికి సూచికలు అని అభివర్ణించారు.. దేశాభివృద్ధిలో టెంపుల్ టూరిజం కీలక పాత్ర పోషిస్తోందన్నారు.. ఇవాళ ప్రతి ఇంట్లో ఒక ఏఐ నిపుణుడు తయారవుతున్నాడు. టెక్నాలజీ వినియోగంతో మనం మరింత ముందుకెళ్లాలి. ఆధ్యాత్మికవైపు అందరూ అడుగులు వేస్తున్నారు. ఎందరో భక్తులు రూ.కోట్ల విరాళాలు ఇస్తున్నారు. ఆ విరాళాలను పేదల శ్రేయస్సు కోసం ఖర్చు చేస్తున్నాం అని అన్నారు. కుటుంబ వ్యవస్థ మన దేశానికి అతిపెద్ద బలం. మన సంస్కృతి, వారసత్వ పరిరక్షణలో దేవాలయాలది ప్రధాన పాత్ర అన్నారు. దేవుడికి సేవచేయడం అన్నింటికంటే ఎంతో గొప్పది. తిరుమల బాలాజీ అంటే కోట్లాది మంది భక్తుల విశ్వాసం. నమ్మకం. ఏపీలోని దేవాలయాలకు వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పిస్తాం. తిరుమలలో 75శాతం పచ్చదనం ఉండేలా చూస్తున్నాం. ఏపీలోని దేవాలయాల సర్క్యూట్ ఏర్పాటు చేస్తున్నాం. దేవాలయాల్లో గ్రీన్ ఎనర్జీ వినియోగిస్తాం. దేవుడికి సేవచేయడం అన్నింటికన్నా గొప్ప కార్యక్రమం అని చంద్రబాబు అన్నారు. ఏపీలోని దేవాలయాల్లో అన్నదానం కార్యక్రమాన్ని ఎన్టీఆర్ ప్రారంభించారు. నిత్యం లక్షలాది మంది భక్తులు అన్నప్రసాదం తీసుకొంటున్నారు. ప్రపంచ ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని మనం కోరుకుంటాం అని చెప్పారు. దేశ విదేశాల్లో బాలాజీ ఆలయాలు పెరుగుతున్నాయి. ఇంకా పెరగాలి. దేశానికి సరైన సమయంలో సరైన నేత ప్రధానిగా ఉన్నారని మోడీ గురించి చెప్పారు. టెక్నాలజీ అందిపుచ్చుకోవడంలో మనం ముందున్నాం. దేశంలో యువత ఎక్కువగా ఉండటం మనకు మరో అదృష్టం. 2047 నాటికి మనం నంబర్. 1 లేదా 2కు చేరుకోవాలి. పి4 విధానంలో దేశంలో మౌలికవసతులు మరింత పెరగాలి. ఏపీలోని దేవాలయాల్లో మౌలిక వసతులు పెంచాం. ఏడు నెలల్లోపే దేవాలయాలకు రూ.134 కోట్లు ఖర్చు చేశామన్నారు.. అర్చకులకు జీతాలు ఇస్తున్నాం. వేద పాఠశాలలకు నిధులు కేటాయిస్తున్నాం. పెద్ద దేవాలయాలకు కమిటీలు వేసి వాటి ద్వారా నిర్వహిస్తున్నాంఅని చంద్రబాబు వివరించారు. కోట్లమంది భక్తులు విరాళాలు ఇస్తున్నారు.. వాటిని విద్య, వైద్యం సహా ఇతర సేవ కార్యక్రమాల కోసం ఖర్చు చేస్తున్నాం అని బాబు అన్నారు. అన్నదానం ఎన్టీఆర్ ప్రారంభిస్తే.. దానికి రెండువేల కోట్లు విరాళాలు రూపంలో వచ్చాయి.. ప్రాణాదానం ట్రస్ట్ కు 440 కోట్లు విరాళంగా వచ్చాయని



వెల్లడించారు..దేశ, విదేశాలలో వెంకటేశ్వర స్వామి ఆలయాలు పెరుగుతున్నాయి.. ఇంకా పెరగాలని కోరుకుంటున్నానని అన్నారు.. మన సంస్కృతి , వారసత్వ పరిరక్షణకు దేవాలయాలది ప్రధాన పాత్ర అని పేర్కొన్నారు..మరోసారి ప్రధాని మోడీపై ప్రశంసలు కురిపించారు సీఎం చంద్రబాబు.. దేశానికి సరైనా సమయంలో సరైనా ప్రధానిగా నరేంద్ర మోడీ ఉన్నారని పేర్కొన్నారు.. రాష్ట్రంలో అత్యుత్తమ రాజధానిగా అమరావతి నిర్మాణం జరుగుతుందన్నారు. దేవుడి సేవ చేయడం.. అన్నిటికన్నా గొప్పది.. పక్కవాడికి మోసం ఈ జన్మలో కర్మఫలం అనుభవించాలి అంటూ వ్యాఖ్యానించారు. మన దేవాలయాల చరిత్ర ఎంతో పురాతనమైనదని మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ అన్నారు. దక్షిణ భారత్‌లోని ఆలయాలు చూసి విదేశీయులు ఆశ్చర్యపోతున్నారు. వేల ఏళ్ల క్రితం ఇలాంటి ఆలయాలు ఎలా కట్టారని అడుగుతారు. దేవాలయాల ప్రాంగణాల్లో ఆనాడు విద్యార్థులకు బోధన జరిగేది. ఇవాళ 55 శాతం మంది పర్యాటకులు ధర్మ పర్యటన చేస్తున్నారు. దేవాలయాలతో మన సంస్కృతి ముడిపడి ఉంది. మన జీవితంలో దేవాలయాల పాత్ర విడదీయరానిదని ఫడ్ణవీస్ అన్నారు. 'ప్రయాగ్ రాజ్‌లో కుంభమేళా జరుగుతుంటే తిరుపతిలో ఆలయ కుంభమేళా జరుగుతోందని గోవా సిఎం సావంత్ అన్నారు. రాష్ట్రం, సంస్కృతి, భాష, వేషం వేరైనా మనందరం ఒక్కటే. మన సంస్కృతి ఆలయ సంస్కృతి. సనాతన ధర్మాన్ని ఆచరించడం అందరి కర్తవ్యం. రామ మందిరం నిర్మాణం ప్రతి హిందువుకు ఆకాంక్ష... అలాంటి ఆకాంక్ష మోదీ నేరవేర్చారు. హిందూ ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేయడానికి ఇలాంటి సదస్సు ఉపయోగకరం' అని గోవా సీఎం ప్రమోద్ సావంత్ అన్నారు. కుంభమేళా తరవాత ఇక ఆలయ టూరిజం పెరగడం ఖాయమని అన్నారు.

## ఎపిలో ఆందోళనకరంగా జీబీఎస్ కేసులు

**వివిధ జిల్లాల్లో 17 జీబీఎస్ కేసులు నమోదు**

**ప్రమాదం లేదంటున్న మంత్రులు**

అమరావతి,ఫిబ్రవరి17(సాక్ష్యం): ఏపీలో గులియన్-బారీ సింద్రోమ్ జీబీఎస్ కేసులు పెరుగుతున్నాయి. ఇప్పటికే ఇద్దరు మృతి చెందగా ఇప్పటికే 59 కేసులు నమోదు అయ్యాయి. ఇంకా కొన్ని చోట్ల కేసులు పెరుగుతున్నాయి. ఆరు జిల్లాల్లో జీబీఎస్ కేసులు నమోదయినట్టు అధికారులు గుర్తించారు. జిబిఎస్ కేసులతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. ఆస్పత్రుల్లో మందులను అందుబాటులో ఉంచింది. ఎలాంటి ప్రమాదం లేదని మంత్రులు డోలా బాలవీరాంజనేయ స్వామి, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ప్రకటించారు. ఇంట్రా వీనస్ ఇమ్యూనో గ్లోబిన్ ఇంజెక్షన్ చేయించుకోవాలని వైద్యారోగ్యశాఖ సూచిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల వ్యాక్సీన్లను అందుబాటులో ఉంచినట్టు వైద్యారోగ్యశాఖ తెలిపింది. ఎన్టీఆర్ వైద్య సేవకింద ఉచిత చికిత్సను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది. జీబీఎస్ బాధితులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యారోగ్యశాఖ ప్రకటించింది. ఈ ఇంజెక్షన్లను తీసుకోకుండానే 80 శాతం మంది రికవరీ అయ్యారని వెల్లడించింది. జీబీఎస్ కేసులపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.ఈ వ్యాధితో ఏపీలో ఇప్పటివరకూ ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు గుంటూరు జిల్లాను జీబీఎస్ బెంబేలెత్తిస్తోంది. ఈ వ్యాధితో గుంటూరు జీజీహెచ్‌లో కమలమ్మ అనే వృద్ధురాలు ఆదివారం నాడు మృతిచెందింది. కాగా, జీజీహెచ్‌లో కొత్తగా మరో 8 కేసులు నమోదు కావడం తీవ్ర కలకలం రేపుతోంది. వీరిలో ఆశీర్వాదం అనే వ్యక్తి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. బాధితుడికి ఐసీయూలో చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు. బాధితుల్లో ఇద్దరు కోలుకుని ఇంటికి వెళ్లిపోగా.. మరో నలుగురు సాధారణ వార్డుల్లో చికిత్సపొందుతున్నట్లు వైద్యులు తెలిపారు.కాగా, ప్రకాశం జిల్లా కొమరోలు మండలం అలసందలపల్లి గ్రామానికి చెందిన కమలమ్మ(50) జీబీఎస్ బారినపడ్డారు. ఈనెల 2న రాత్రి తీవ్ర కండరాల నొప్పితో బాధపడుతున్న ఆమెను కుటుంబసభ్యులు గిద్దలూరు ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఈనెల 3న గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు కమలమ్మకు జీబీఎస్ పాజిటివ్‌గా నిర్ధారించారు. బాధితురాలికి మెరుగైన వైద్యం అందించారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో వృద్ధురాలు ఆదివారం నాడు ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఆరేళ్ల బాలుడు సైతం గత వారం ఈ వ్యాధితో మృతిచెందాడు. అయితే వ్యాధి లక్షణాలు ప్రారంభంలో అందరిలో ఒకేలా ఉండడం లేదని వైద్యులు చెబుతున్నారు. ఒక్కొక్కరిలో ఒక్కోలా లక్షణాలు బయటపడుతున్నట్లు వివరిస్తున్నారు. వ్యాధి ముదిరిన తర్వాత ఆస్పత్రికి రావడంతోనే మరణాలు సంభవిస్తున్నట్లు పేర్కొంటున్నారు. కొందరిలో దగ్గు, జ్వరంతోపాటు కాళ్లు పట్టేయడం వంటి లక్షణాలు కనిపిస్తున్నాయని చెబుతున్నారు. మరికొందరిలో విరేచనాలతో వ్యాధి లక్షణాలు ప్రారంభం అవుతున్నాయని వెల్లడిస్తున్నారు. ఈ వ్యాధి నరాలపై ప్రభావం చూపుతోందని, యాంటీబాడీలతో శరీరాన్ని దెబ్బతీస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. 10 నుంచి 15 రోజుల వ్యవధిలో మె?త్తం నాడీవ్యవస్థ, మెదడుపై ప్రభావం చూపుతోందని అంటున్నారు. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని చెబుతున్నారు. విజయనగరం, విజయవాడ, అనంతపురంలో ఒక్కో కేసు చొప్పున.. కాకినాడలో 4, గుంటూరు, విశాఖలలో 5 చోప్పున జీబీఎస్ కేసులు నమోదు అయ్యాయి. ఈ నరాల సంబంధిత వ్యాధి కేసులు రాష్ట్రంలో ఒక్కసారిగా పెరగడం ఆందోళన కలిగిస్తోంది. లక్ష మందిలో ఒక్కరికి మాత్రమే సోకే అత్యంత అరుదైన వ్యాధిగా జీబీఎస్ సింద్రోమ్ గుర్తించబడింది. రోగనిరోధక శక్తిని జీబీఎస్ సింద్రోమ్ నశింపజేస్తుంది. అతిగా ఇన్ఫెక్షన్లు, వాక్సిన్‌లు, సర్జరీలు, ట్రామా, జన్యుపరంగానూ జీబీఎస్ వ్యాధి వచ్చే అవకాశం ఉంది. కండరాల బలహీనత, తిమ్మిర్రి, నడవలేకపోవటం, మింగలేకపోవటం, శ్వాస ఆడకపోవటం లాంటివి ఈ జీబీఎస్ వ్యాధి లక్షణాలు. ఇంట్రా వీనస్ ఇమ్యూనో గ్లోబిన్ ఇంజెక్షన్ చేయించుకోవాలని వైద్యారోగ్యశాఖ సూచిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల వ్యాక్సీన్లను అందుబాటులో ఉంచినట్టు వైద్యారోగ్యశాఖ తెలిపింది.

# హార్ధిక్ పాండ్యాపై నిషేధం

## హార్ధిక్ పాండ్యా తొలి మ్యాచ్ కు దూరం

## ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా రోహిత్ శర్మ!?

ఐపీఎల్‌లో భారీ ఫ్యాన్ బేస్ ఉన్న టీమ్స్‌లో ముంబై ఇండియన్స్ కూడా ఒకటి. ముంబై తమ తొలి మ్యాచ్‌ను మార్చ్ 23న చెన్నై సూపర్ కింగ్స్‌తో చెన్నైలోని ఎంఏ చిదంబరం క్రికెట్ స్టేడియంలో ఆడనుంది. అయితే.. ఈ ఐపీఎల్ 2025 ప్రారంభం కాకముందే ముంబై ఇండియన్స్‌కు భారీ షాక్ తగిలింది. అదేంటంటే.. ఆ జట్టు కెప్టెన్ హార్ధిక్ పాండ్యాపై నిషేధం విధించారు. అతన్ని ఒక మ్యాచ్ ఆడకుండా బ్యాన్ చేశారు. ఐపీఎల్ 2025లో ముంబై ఇండియన్స్ ఆడబోయే తొలి మ్యాచ్‌కు హార్ధిక్ పాండ్యా దూరం కానున్నాడు. అదేంటి ఇంకా సీజన్ స్టార్ట్ కాకుండానే నిషేధం ఏంటి? అసలు పాండ్యా ఏం తప్పు చేశాడని అనుకుంటున్నారా? గతేడాది అంటే 2024 ఐపీఎల్ సీజన్ సమయంలో హార్ధిక్ పాండ్యా చేసిన తప్పే ఇప్పుడు అతనిపై నిషేధానికి కారణం అయ్యింది. ఐపీఎల్ 2024 సందర్భంగా ముంబై గ్రూప్ స్టేజ్‌లోనే ఇంటి ముఖం పట్టిన విషయం తెలిసిందే. కనీసం ప్లే ఆఫ్స్ కూడా చేరలేదు. అయితే తమ చివరి గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌ను లక్నో సూపర్ జెయింట్స్‌తో ఆడింది ముంబై ఇండియన్స్. ఆ మ్యాచ్‌లో ముంబై స్లో ఓవర్ రేట్‌ను నమోదు చేసింది. దీంతో ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్ధిక్ పాండ్యా మ్యాచ్ ఫీజులో 30 శాతం, మిగతా ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులో 12 శాతం కోత విధించారు. అయితే ఈ స్లో ఓవర్ రేట్ అనేది ఆ సీజన్‌లో ముంబై ఇండియన్స్ మూడో సారి చేయడంతో ఆ జట్టు కెప్టెన్‌పై ఒక మ్యాచ్ నిషేధం విధించారు. అయితే.. అప్పటికే ముంబై ఇండియన్స్ ఆ సీజన్‌లో అన్ని మ్యాచ్‌లు ఆడేయడంతో వచ్చే సీజన్ అంటే ఐపీఎల్ 2025 సీజన్ తొలి మ్యాచ్‌ను ఆడకుండా బ్యాన్ విధించారు ఐపీఎల్ నిర్వాహకులు. సో ఇలా హార్ధిక్ పాండ్యా ఐపీఎల్ 2025 ఫస్ట్ మ్యాచ్‌కే దూరం కానున్నాడు. మరి పాండ్యా లేకుంటే ముంబై ఇండియన్స్‌కి తొలి మ్యాచ్‌లో కెప్టెన్ ఎవరు వ్యవహరిస్తారనే డౌట్ రావొచ్చు. ముంబైని ఐదు సార్లు ఛాంపియన్‌గా నిలిపిన మాజీ కెప్టెన్ రోహిత్ శర్మకే ఆ బ్యాధతలు అప్పగిస్తారనే టాక్ ఉన్నప్పటికీ.. అందుకే రోహిత్ ఒప్పుకుంటాడా? లేదా? అన్నది కీలకం. ఇక జస్ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్ వీరిద్దరిలో ఒకరికి ఆ ఒక్క మ్యాచ్ కోసం కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించే ఛాన్స్ ఎక్కువగా ఉంది. చూడాలి మరి ముంబై ఇండియన్స్ యాజమాన్యం ఎవరికి ఆ బాధ్యతలు అప్పగిస్తుందో.





# బీసీసీఐ నియమ నిబంధలను బై పాస్ చేసిన కోహ్లీ

గతేడాది భారత జట్టు ఆశించిన స్థాయిలో రాణించకపోవడంతో బీసీసీఐ కఠిన నిబంధలను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా, విదేశీ టూర్లకు భార్యలు, గర్ల్ ఫ్రెండ్స్ ని అనుమతించకపోవడం, అందరూ కలిసి ఒకే బస్సులో ప్రయాణించడం లాంటివి ఉన్నాయి. ప్లేయర్ ఎవరైనా అందరికీ వర్తించేలా ఈ నిర్ణయం తీసుకున్నారు. తాజాగా భారత మాజీ కెప్టెన్, విరాట్ కోహ్లీ.. బీసీసీఐ నియమ నిబంధలను బై పాస్ చేసినట్లు తెలుస్తోంది. శనివారం దుబాయ్ లో చాంపియన్ ట్రోఫీ కోసం అడుగుపెట్టిన టీమిండియా.. ఆదివారం నుంచే ప్రాక్టీస్ సెషన్ మొదలు పెట్టింది. సెషన్ పూర్తయ్యాక, టీమ్ మేనేజర్ నుంచి తనకు కావాల్సిన వంటకాలను తెప్పించుకున్నట్లు తెలుస్తోంది. వ్యక్తిగత సిబ్బంది అంటే స్టైలిస్టులు, భద్రతా సిబ్బంది, చెఫ్ లను బోర్డు అనుమంతించడం లేదు. దీంతో కోహ్లీ.. టీమ్ మేనేజర్ తో మాట్లాడి తనకు కావాల్సిన వంటకాలను తెప్పించుకున్నట్లు సమాచారం. సెషన్ ముగిశాక కొన్ని ప్యాకెట్లతో తన వద్దకు వచ్చిన మేనేజర్ తో మాట్లాడిన కోహ్లీ, ఆ ప్యాకెట్లను తన కిట్ బ్యాగులో పెట్టుకున్నాడు. కోహ్లీ తెలివి తేటలను చూసి నెటిజన్లు వివిధ రకాలుగా కామెంట్లు చేస్తున్నారు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో కాస్త కఠినమైన గ్రూపులోనే భారత్ ఆడుతోంది. ఈనెల 19న దుబాయ్ లో బంగ్లాదేశ్ తో తొలి లీగ్ మ్యాచ్ ఆడుతుంది. ఆ తర్వాత 23న చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ తో తలపడనుంది. మార్చి 2 న్యూజిలాండ్ తో ఆఖరి లీగ్ మ్యాచ్ లో అమీతుమీ తేల్చుకోనుంది. ఇక ఈ టోర్నీని భారత్ రెండుసార్లు గెలుపొందింది. 2002లో సంయుక్తంగా శ్రీలంకతో కలిసి నెగ్గగా, 2013లో ఆతిథ్య ఇంగ్లాండ్ ను ఓడించి కప్పును కైవసం చేసుకుంది. అయితే 2017లో ఇంగ్లాండ్ లోనే జరిగిన ఈ టోర్నీలో ఫైనల్లో అనూహ్యంగా పాక్ చేతిలో ఓడి రన్నరప్ తో సరిపెట్టుకుంది. ఈ సారి ఎలాగైనా పాక్ తో లెక్క సరిచేయడంతోపాటు, ముచ్చటగా మూడోసారి టైటిల్ నెగ్గి, రికార్డులకెక్కాలని భావిస్తోంది. భారత పేస్ బౌలింగ్ లో ఈసారి స్పెషలిస్టు పేసర్లు ముగ్గురే బరిలోకి దిగుతున్నారు. మహ్మద్ షమీ తోపాటు కొత్త బంతిని పంచుకోబోయేది అర్షదీప్ సింగేనని మాజీలతోపాటు పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు. అనుభవం, బంతిని రెండు వైపులా స్వింగ్ చేయగల నైపుణ్యం అతని సొంతమని పేర్కొంటున్నారు. మరో పేసర్ హర్షిత్ రానాతో పోలిస్తే అర్షదీప్ కు అనుభవం ఎక్కువ. దీంతో అతడినే టోర్నీలో ఆడించాలని సూచిస్తున్నారు. హైబ్రీడ్ మోడల్లో జరుగుతున్న ఈ టోర్నీలో మిగతా జట్ల మ్యాచ్ లు పాక్ లోని మూడు వేదికలు రావాల్పిండి, కరాచీ, లాహోర్ లో జరుగుతుండగా, భారత్ ఆడే మ్యాచ్ లు మాత్రం దుబాయ్ లో జరుగుతున్నాయి. ఈనెల 20న తొలి లీగ్ మ్యాచ్ లో బంగ్లాదేశ్ తో భారత్ తలపడనుంది.



# ఛాంపియన్స్ ట్రోఫీ భారత్ గెలుస్తుంది

## ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైకెల్ క్లార్క్

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టోర్నమెంట్‌కు టీమ్‌ఇండియా సిద్ధం అవుతోంది. టోర్నీలో పాల్గొనేందుకు భారత్ క్రికెట్ జట్టు ఇప్పటికే దుబాయ్ చేరుకుంది. ఇప్పటికే ఆటగాళ్లంతా నెట్స్‌లో ప్రాక్టీస్ మొదలు పెట్టేశారు. ఈ క్రమంలో ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైకెల్ క్లార్క్ టీమ్‌ఇండియాపై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. ఈసారి భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలుస్తుందని జోస్యం చెప్పాడు. అలాగే టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ టోర్నీలో టాప్ స్కోరర్‌గా నిలుస్తాడని క్లార్క్ వ్యాఖ్యానించాడు. రోహిత్ ఒక్కసారి క్రీజులో కుదురుకుంటే అతడిని ఆపడం ఎవరి వల్లా కాదని అన్నాడు. రీసెంట్‌గా ఇంగ్లాండ్‌తో సిరీస్‌లో ఫామ్ అందుకోవడం టీమ్‌ఇండియాకు కలిసొచ్చే అంశమని స్పష్టం చేశాడు. 'ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్‌ను భారతే గెలుచుకుంటుందని చెబుతున్నా. కెప్టెన్ రోహిత్ శర్మ మళ్లీ ఫామ్‌లోకి రావడం బాగుంది. అందుకే టీమ్‌ఇండియా టైటిల్ దక్కించుకోగలదని భావిస్తున్నా. టోర్నీలో అత్యధిక పరుగులు సాధించే బ్యాటర్‌గానూ నిలుస్తాడు. ఇక జోఫ్రా ఆర్చర్ అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ అవుతాడనుకుంటున్నా. జట్టు పరంగా ఇంగ్లాండ్‌కు టైటిల్ అవకాశాలు తక్కువే. కానీ, ఆ జట్టులో జోఫ్రానే సూపర్ స్టార్. ట్రావిస్ హెడ్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలుస్తాడని అనుకుంటున్నా. హెడ్ ఐపీఎల్ ఫామ్ కొనసాగిస్తాడని ఆశిస్తున్నా. గత వన్డే వరల్డ్‌కప్‌లోనూ అతడు కీలక ఇన్నింగ్స్‌లు ఆడాడు' అని క్లార్క్ పేర్కొన్నాడు.



ఛాంపియన్స్ ట్రోఫీ బరిలోకి దిగుతున్న విరాట్ కోహ్లీ ముంగిట ఓ రికార్డు ఉంది. విరాట్ మరో 263 పరుగులు చేస్తే, ఈ టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలుస్తాడు. ప్రస్తుతం ఈ రికార్డు వెస్టిండీస్ మాజీ ప్లేయర్, యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ పేరిట ఉంది. ఛాంపియన్స్ ట్రోఫీలో గేల్ 791 పరుగులు చేసి టాప్ లో ఉన్నాడు. విరాట్ 13 మ్యాచ్‌ల్లో 529 పరుగులు చేశాడు. జాబితా లో శిఖర్ ధావన్ (701 పరుగులు) మూడో స్థానంలో ఉన్నాడు.



# మ్యాగీ తినేవాళ్లని స్టార్ క్రికెటర్లుగా మార్చాం

## ముంబై జట్టు యజమాని నీతా అంబానీ

టీమిండియా స్టార్ క్రికెటర్లు జస్ప్రీత్ బుమ్రా, హార్ధిక్ పాండ్యా, తిలక్ వర్మలతో పాటు చాలా మంది కుర్రాళ్ల ప్రతిభను ముంబై ఇండియన్సే వెలికి తీసిందని ఆ జట్టు యజమాని, రిలయన్స్ ఫౌండేషన్ ఛైరపర్సన్ నీతా అంబానీ వెల్లడించారు. హార్ధిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రాల ప్రతిభను ఎలా గుర్తించామనే విషయాన్ని ఓ కార్యక్రమంలో పాల్గొన్న నీతా అంబానీ వెల్లడించారు. 'ఐపీఎల్‌లో ఆటగాళ్లను కొనుగోలు చేసేందుకు ఫ్రాంచైజీలకు ఫిక్స్‌డ్ బడ్జెట్ ఉంటుంది. ప్రతీ జట్టు ఆ మొత్తంలోనే ఆటగాళ్లను తీసుకోవాలి. దాంతో ప్రతిభ కలిగిన ఆటగాళ్లను తీసుకునేందుకు చాలా మార్గాలను అన్వేషించాం. ప్రతీ రంజీ మ్యాచ్‌కు వెళ్లాం. దేశవాళీ క్రికెట్ ద్వారా నాణ్యమైన ఆటగాళ్లను గుర్తించడం సులువవుతుందని మా టీమ్ భావించింది. ఇలా ఓ రోజు మా టీమ్ ఇద్దరూ కుర్రాళ్లను ఎంపిక చేసి ముంబై క్యాంప్‌కు తీసుకొచ్చింది. అప్పటికి వారిద్దరూ చాలా బక్కపలచగా ఉన్నారు. వారితో నేను ప్రత్యేకంగా మాట్లాడాను. గత మూడేళ్లగా మ్యాగీ, న్యూడుల్స్ మాత్రమే తిన్నామని చెప్పారు. ఎందుకని అడిగితే డబ్బులు లేవని బదులిచ్చారు. అలాంటి పరిస్థితుల్లోనూ వారు పట్టుదలతో మాట్లాడారు. వారి ఉత్సాహం, ఆట పట్ల ఉన్న అభిరుచిని గమనించా. ఆ ఇద్దరు ఎవరో కాదు ప్రస్తుత ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్ధిక్ పాండ్యా.. అతని సోదరుడు కృనాల్ పాండ్యా. ఇది 2015లో జరిగింది. పాండ్యాను తొలి సారి రూ. 10 లక్షల కనీస ధరకు వేలంలో తీసుకున్నాం. ఇప్పుడు అతను మా కెప్టెన్. ఆ మరుసటి ఏడాది మా టాలెంట్ స్కాట్ టీమ్ మరో ఆటగాడిని తీసుకొచ్చింది. అతని బౌలింగ్‌ను చూసి ఎంపిక చేసామని చెప్పారు. బాడీ లాంగ్వేజ్ చాలా విభిన్నంగా ఉంది. అతని బౌలింగ్‌ను మేం చూశాం. అద్భుతంగా బౌలింగ్ చేశాడు. అతను ఎవరో కాదు జస్ప్రీత్ బుమ్రా. అతని గురించి నేను ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. గతేడాది మేం తిలక్ వర్మను జట్టులోకి తీసుకున్నాం. అతను ఇప్పుడు టీమిండియా కీలకమైన ప్లేయర్‌గా మారాడు. ముంబై ఇండియన్స్.. టీమిండియాకు ఓ నర్సరీలాంటిది. అద్భుతమైన ఆటగాళ్లను ఎప్పటికీ అందిస్తూ ఉంటుంది.'అని నీతా అంబానీ వెల్లడించారు.

# అభిమానులను తీవ్ర నిరాశ

## ఆర్‌సీబీ, ముంబై మధ్య ఒకే ఒక్క మ్యాచ్!

భారత అభిమానులు ఆతృతగా ఎదురు చూస్తున్న ఐపీఎల్ 2025 సీజన్‌కు కౌంట్ డౌన్ మొదలైంది. మరో నెల రోజుల్లో ఈ మెగా టోర్నీకి తెరలేవనుంది. మార్చి 22 నుంచి మే 25 వరకు ఈ ధనాధన్ లీగ్ జరగనుంది.



ఐపీఎల్ 2025 సీజన్‌కు సంబంధించిన షెడ్యూల్‌ను బీసీసీఐ శనివారం ప్రకటించింది. మొత్తం 65 రోజుల పాటు 74 మ్యాచ్‌లు.. అభిమానుల్ని అలరించనున్నాయి. ఐకానిక్ ఈడెన్ గార్డెన్ మైదానం వేదికగా డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్‌రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) మధ్య జరిగే తొలి మ్యాచ్‌తో ఈ సీజన్‌కు తెరలేవనుంది. అయితే ఈ షెడ్యూల్ ప్రకారం కొన్ని జట్ల మధ్య రెండేసి మ్యాచ్‌లు జరగనుండగా.. మరికొన్ని జట్ల మధ్య ఒక్కో లీగ్ మ్యాచ్ మాత్రమే జరగనుంది. ముఖ్యంగా అత్యంత అభిమాన గణాన్ని సొంతం చేసుకున్న ముంబై ఇండియన్స్, ఆర్‌సీబీ, కేకేఆర్ మధ్య ఒక్కో మ్యాచ్ మాత్రమే జరగనుండటం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో ఆర్‌సీబీ, సీఎస్‌కేలు కూడా ఒక్కోసారి మాత్రమే తలపడనున్నాయి. ఈ రెండు మ్యాచ్‌లు కూడా సన్‌రైజర్స్ హోమ్ గ్రౌండ్‌లో కాకుండా ప్రత్యర్థి టీమ్‌లో ఉండటం అభిమానులకు మింగుడు పడటం లేదు. తమ అభిమాన ఆటగాళ్లు అయిన ధోనీ, కోహ్లీలను చూడలేమా? అని హైదరాబాద్ ఫ్యాన్స్ ఆందోళనకు గురవుతున్నారు. అసలు ఎందుకు ఇలా కొన్ని జట్ల మధ్యే ఒక్కో మ్యాచ్.. మరికొన్ని జట్ల మధ్య రెండు మ్యాచ్‌లను షెడ్యూల్ చేశారనేది తెలుసుకుందాం. ఐపీఎల్ 2022 సీజన్‌లో కొత్తగా గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్ జెయింట్స్ వచ్చి చేరడంతో మ్యాచ్‌ల సంఖ్య పెరిగింది. ఈ 74 మ్యాచ్‌లను డబుల్ రౌండ్ రాబిన్ పద్ధతిలో బీసీసీఐ నిర్వహిస్తోంది. ఇందు కోసం 10 జట్లను బీసీసీఐ రెండు గ్రూపులుగా విభజించింది. ఐపీఎల్ టైటిళ్ల సంఖ్య, ఎన్నిసార్లు ఫైనల్‌కు చేరిందనే విషయం ఆధారంగా 10 జట్లకు సీడింగ్ ర్యాంకుల కేటాయించి రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్-ఏలో సీఎస్‌కే, కేకేఆర్, ఆర్‌సీబీ, రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్ ఉండగా.. గ్రూప్-బీలో ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ ఉన్నాయి. తమ గ్రూప్‌లో ఉన్న ప్రత్యర్థి జట్లతో రెండేసి మ్యాచ్‌లు ఆడనుండగా.. ప్రత్యర్థి గ్రూప్‌లోని టీమ్స్‌తో ఒక్కో మ్యాచ్ ఆడనున్నాయి. ఈ క్రమంలోనే గ్రూప్-ఏలో ఉన్న ఆర్‌సీబీ, సీఎస్‌కే.. ప్రత్యర్థి గ్రూప్‌లోని ముంబై ఇండియన్స్ ఒక్కో మ్యాచ్ మాత్రమే ఆడనున్నాయి.

# మజాకా' రావులమ్మ సాంగ్ షూటింగ్ ని లైవ్ ద్వారా ఆడియన్స్ చూపించడం ఫస్ట్ ఎవర్ ఎక్స్ పీరియన్స్

### ఫిబ్రవరి 26న పెద్ద హిట్ కొడుతున్నామనే కాన్ఫిడెన్స్ ఉంది
### ఫస్ట్ ఎవర్ లైవ్ షూటింగ్ ప్రెస్ మీట్ లో హీరో సందీప్ కిషన్



పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమా 'మజాకా'కి ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్ పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మాస్ ఎంటర్టైనర్లో రీతు వర్మ హీరోయిన్. మన్మధుడు ఫేమ్ అన్షు, రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్ , సాంగ్ కి ట్రెమెండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ హైలీ ఎంటర్ టైనింగ్ మూవీ శివరాత్రి కానుకగా ఫిబ్రవరి 26న థియేటర్లలో గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ క్రియేటివ్ ప్రమోషన్స్ తో ఆడియన్స్ ని అలరించారు. షూటింగ్ ని లైవ్ ద్వారా ప్రేక్షకులకు చూపించారు. షూటింగ్ ని లైవ్ లో ఇవ్వడం ఇదే తొలిసారి. లైవ్ షూటింగ్ ద్వారా సినీ ప్రేక్షకులు సరికొత్త అనుభూతిని అందించారు మజాకా మేకర్స్.ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్ మీట్ లో హీరో సందీప్ కిషన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఇంతదూరం వచ్చిన మీడియా మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు. మేము క్రియేటివ్ గా ప్రమోషన్స్ చేయాలని భావించాం. కానీ ఇంత ఎండలో చాలా దూరం ప్రయాణం చేసి ఇక్కడకి వచ్చి మాకు సపోర్ట్ చేసినందుకు చాలా థాంక్ యూ. ఇది ఫస్ట్ ఎవర్ లైవ్ షూట్ ప్రెస్ మీట్ అని చెబుతుంటే నాకు చాలా సర్ ప్రైజ్ గా అనిపించింది. చాలా కొత్త ఎక్స్ పీరియన్స్ ఇది. వన్ మంత్ గా డే అండ్ నైట్ షూటింగ్ చేస్తున్నాం. ఫెబ్రవరి 26న పెద్ద హిట్ కొడుతున్నామనే నమ్మకం వుంది. మీ అందరి సపోర్ట్ కావాలి'అన్నారు. హీరోయిన్ రీతువర్మ మాట్లాడుతూ...అందరికీ నమస్కారం. ఇంత దూరం ప్రయాణం చేసిన వచ్చిన మీడియాకి థాంక్ యూ. ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేశాం. మా డైరెక్టర్, ప్రొడ్యూసర్, రైటర్ గారు, టీం అంతా చాలా సపోర్ట్ చేశారు. సందీప్ లవ్లీ కో స్టార్. సాంగ్స్ ని ఆడియన్స్ థియేటర్స్ లో చాలాఎంజాయ్ చేస్తారు. మజాకాని థియేటర్స్ లో చూసి ఎంజాయ్ చేయాలని కోరుతున్నాను. థాంక్ యూ 'అన్నారు. దర్శకుడు త్రినాధరావు నక్కిన మాట్లాడుతూ.. మజాకాలో ఇది సెకండ్ మాస్ సాంగ్. మూడు రోజుల క్రితం భారీ సెట్ లో ఓ సాంగ్ చిత్రీకరించాం. సందీప్ కిషన్, రీతూ వర్మ ఇరగదీశారు. దాదాపు డెబ్బైమంది డ్యాన్సర్స్ తో భారీ సెట్స్ లో శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీలో సాంగ్ అద్భుతంగా షూట్ చేశాం. ఇప్పుడు కంప్లీట్ అవుట్ డోర్ లో చేస్తున్న రావులమ్మ ఇంకో మాస్ సాంగ్. ఫుల్ ఫోక్ సాంగ్. థియేటర్స్ లో దద్దరిల్లిపోతుంది. ఈసారి మళ్ళీ సీట్లు లేస్తాయి. ఇది ఫిక్స్. సినిమా రీరికార్డింగ్ చూసేశాను. ఎక్స్ లెంట్ గా వుంది. సందీప్ కిషన్ ఫ్యాన్స్ రెడీ అయిపోండి. మామూలుగా వుండదు 'అన్నారు. నిర్మాత అనిల్ సుంకర మాట్లాడుతూ.. ఇది ఫస్ట్ టైం ఎవర్ లైవ్ షూట్. సినిమా కోసం అందరూ కష్టపడ్డారు. గత 25 రోజులుగా డే అండ్ నైట్ కష్టపడ్డారు. ఎంతో ఉత్సాహంతో మమ్మల్ని సపోర్ట్ చేయడానికి వచ్చిన మీడియాకి ధన్యవాదాలు. మా సినిమాకి మీ సపోర్ట్ చాలా అవసరం. మా ప్రివియస్ మూవీకి చాలా సపోర్ట్ చేశారు. అన్ని ఎలిమెంట్స్ అద్భుతంగా కుదిరిన సినిమా మజాకా. ఈసారి మళ్ళీ బ్లాక్ బస్టర్ కొడుతున్నాం'అన్నారు. నిర్మాత రాజేష్ దండా మాట్లాడుతూ.. మీడియాకి థాంక్ యూ. న్యూ ఇయర్ నుంచి సంక్రాంతి దాక సినిమా కోసం టీం అంతా నాన్ స్టాప్ గా కష్టపడ్డారు. చాలా మంచి సినిమా తీశాం. మా బ్యానర్ లో బెస్ట్ సినిమా తీశామని నమ్ముతున్నాను. మా టీం అందరికీ పేరుపేరునా థాంక్ యూ' అన్నారు. రైటర్ ప్రసన్న కుమార్ బెజవాడ మాట్లాడుతూ..ఇంత ఎండలో జర్నీ చేసి కెమరాలతో కొండక్కి ఇక్కడి వరకూ వచ్చి లైవ్ ఇస్తున్న మీడియా స్పెషల్ థాంక్స్. చివరి రోజు లైవ్ ఇచ్చాం. మజాకా శివరాత్రికి వస్తుంది. ఈ శివరాత్రి మజాకాతో సెలబ్రేట్ చేసుకుంటారని నమ్ముతున్నాను'అన్నారు.



## చంద్రగిరి జల్లికట్టు వేడుకలో స్పెషల్ అట్రాక్షన్‌గా రాక్ స్టార్ మంచు మనోజ్

తిరుపతిలోని చంద్రగిరి నియోజకవర్గంలో జరిగిన జల్లికట్టు వేడుకలకు సినీ నటుడు, టాలీవుడ్ రాక్ స్టార్ మంచు మనోజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంచు మనోజ్‌కు టిడిపి, జనసేన, ఎన్టీఆర్ అభిమానులు గ్రాండ్ వెల్‌కమ్ పలికారు. అభిమానులు పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి గజమాలతో మంచు మనోజ్‌ను ఆహ్వానించారు. టిడిపి, జనసేన, ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో డప్పులతో, బాణసంచాలతో అంగరంగ వైభవంగా మొదలైన ఈ జల్లికట్టు వేడుకలలో పశువులను అందంగా అలంకరిస్తూ ఊరంతా ఊరేగింపుగా జరుపుకుంటారు. ఈ వేడుకలకు హీరో మంచు మనోజ్ ముఖ్య అతిథిగా హాజరవడంతో.. యూత్ అంతా ఎంతో ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గొని, గ్రాండ్‌గా సెలబ్రేట్ చేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరవడంపై హీరో మంచు మనోజ్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంచు మనోజ్ మాట్లాడుతూ.. ''బ్రిటీష్ కాలం నుండి 'జల్లికట్టు' పండుగ జరుగుతూనే ఉంది. సంస్కృతి, సాంప్రదాయాలకు గుర్తుగా చేసుకునే ఈ జల్లికట్టు వేడుకలను గత 20 సంవత్సరాలుగా ఈ చంద్రగిరి నియోజకవర్గంలో నిర్వహించడం చాలా గొప్ప విషయం. తమిళనాడు 'జల్లికట్టు'తో పోల్చుకుంటే ఇక్కడ అంత సివియర్‌గా ఉండదు. ఇక్కడ అంతా సాఫ్ట్‌గా ఉంటుంది. పశువుల పండగగా చాలా భక్తితో జరుపుకుంటాం. పశువులపై హింసాత్మకంగా ప్రవర్తించకుండా, ముందుగా ఆలోచించుకుని ఇక్కడ ఈ వేడుకను జరుపుతుంటారు. దీనిని ప్రజలంతా ఎంతో ఆనందకరంగా పార్టీలకు, కులాలకు అతీతంగా జరుపుకుంటారు. పోలీస్ వారు లా అండ్ అర్డర్ విషయంలో చాలా కేరింగ్‌గా ఉన్నారు. దీనిలో పాల్గొనే ఉత్సాహవంతులైన యువకులంతా పోలీసు వారికి సహకరిస్తూ, శాంతి భద్రతలను కాపాడుతూ జల్లికట్టులో పాల్గొనవలసిందిగా కోరుకుంటున్నాను.'' అని అన్నారు. తనకు గ్రాండ్ వెల్‌కమ్ పలికిన టిడిపి, జనసేన, ఎన్టీఆర్ ఫ్యాన్స్‌కు మంచు మనోజ్ ధన్యవాదాలు తెలిపారు.




## మరో ఘనతను దక్కించుకున్న అలియాభట్

బాలీవుడ్ క్యూట్ బ్యూటీ అలియాభట్‌కు మరో ఘనత సాధించింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రతిభావంతమైన హీరోయిన్ల జాబితాలో రెండో స్థానంలో నిలిచారు. ఇన్‌ఫ్లుయెన్సర్ మార్కెటింగ్ ప్లాట్‌ఫామ్ హైప్ ఆడిటర్ తాజాగా విడుదల చేసిన నివేదికలో అలియా సెకెండ్ ప్లేస్ సొంతం చేసుకుంది. జెన్నిఫర్ లోపెజ్ వంటి అంతర్జాతీయ నాయికలను వెనక్కినెట్టి అలియా టాప్‌లో ఉండడం ప్రత్యేకత సంతరించుకుంది. ఈ సందర్భంగా అభిమానులు ఆమెను విష్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో అలియాకు ఉన్న ఫాలోయింగ్ గురించి తెలిసిందే! ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమెను 8 కోట్ల మందికి పైగా ఫాలో అవుతున్నారు. ఎప్పుడూ తన సినిమా, వ్యక్తిగత విశేషాలను అలియా ఫ్యాన్స్‌తో పంచుకుంటుంటారు. ఫొటోషూట్‌లతో ఆకట్టుకుంటారు. గతేడాది కూడా టైమ్స్ మ్యాగజైన్ విడుదల చేసిన '100 మోస్ట్ ఇన్‌ఫ్లూయెన్షియల్ పీపుల్ ఆఫ్ 2024' జాబితాలోనూ చోటు దక్కించుకుంది అలియా. గత ఏడాది ఆమె 'జిగ్రా'తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఆ చిత్రం మిశ్రమ ఫలితాలకు పరిమితమైంది. తాజాగా అలియాకు సంబంధించిన వార్తలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ప్రభాస్, హనురాఘవపూడి కాంబినేషన్‌లో రానున్న ఫౌజీ సినిమాలో అలియా యువరాణి పాత్రలో కనిపించనున్నట్లు టాక్ నడుస్తోంది. నాగ్ అశ్విన్ సినిమాలోనూ ఆమె నటించనున్నట్లు వారలు వస్తున్నాయి. ఈ వార్తలో ఎంత వరకు నిజం ఉంది అనేది అధికారిక ప్రకటన వస్తే తప్ప తెలియదు.

## 'మదరాసి'నుండి పవర్ ఫుల్ టైటిల్ గ్లింప్స్ రిలీజ్

**శివకార్తికేయన్, ఎ.ఆర్. మురుగదాస్ కాంబినేషన్‌లో వస్తున్న హై-ఆక్టేన్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మదరాసి'. శివకార్తికేయన్ 'అమరన్'తో తన కెరీర్‌లో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌ను అందించారు. కెరీర్‌లో అత్యున్నత స్థాయిలో ఉన్న దర్శకుడు మురుగదాస్ ఈ సంవత్సరం రెండు మేజర్ ఫిలిమ్స్ అందించబోతున్నారు. శ్రీ లక్ష్మీ మూవీస్ నిర్మిస్తున్న ఈ చిత్రం విజువల్ వండర్ గా అద్భుత స్థాయిలో రూపొందుతోంది.**

శివకార్తికేయన్ పుట్టినరోజు సందర్భంగా, ఈ ఇంటెన్స్ యాక్షన్ ఎంటర్టైనర్ నుండి యాక్షన్-ప్యాక్డ్ గ్లింప్స్ తో ఈ చిత్రం టైటిల్ 'మదరాసి'ని రివిల్ చేశారు మేకర్స్. శివకార్తికేయన్ పూర్తిగా పవర్-ప్యాక్డ్ అవతార్‌లో కనిపించారు. ఈ గ్లింప్స్ సినిమాలోని ఇతర కీలక పాత్రలను కూడ పరిచయం చేస్తుంది. టైటిల్ గ్లింప్స్‌లో సినిమాటోగ్రాఫర్ సుదీప్ ఎలామోన్ హై-క్లాస్ విజువల్స్ ఆకట్టుకున్నాయి, రాక్‌స్టార్ కంపోజర్ అనిరుధ్ రవిచందర్ తన ఎలక్ట్రిఫైయింగ్ స్కోర్‌తో విజువల్స్‌ను ఎలివేట్ చేశాడు. తన ఇంటన్సీవ్ నెరేటివ్ గ్రిప్పింగ్ స్టోరీ టెల్లింగ్ తో ఆకట్టుకునే ఎఆర్ మురుగదాస్ మదరాసితో సరికొత్త ఎక్సయిటింగ్ యాక్షన్-ప్యాక్డ్ కథను చూపించబోతున్నారని గ్లింప్స్ ప్రామిస్ చేస్తోంది. హీరోయిన్ రుక్మిణి వసంత్‌కు ఇది మొదటి బిగ్గెస్ట్ ప్రాజెక్ట్, విద్యుత్ జామ్వాల్, బిజు మీనన్, షబీర్, విక్రాంత్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్, అరుణ్ వెంజరమూడు ఆర్ట్ డైరెక్టర్. యాక్షన్ కొరియోగ్రఫీని కెవిన్ మాస్టర్, దిలీప్ మాస్టర్ పర్యవేక్షిస్తారు. టైటిల్ రివీల్, గ్లింప్స్ ఈ హై-ప్రొఫైల్ ప్రాజెక్ట్ కోసం ఎక్సయిట్మెంట్ పెంచాయి.



## ముగ్గురు సూపర్ స్టార్స్ తో హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్స్ ఇచ్చిన నేషనల్ క్రష్



నేషనల్ క్రష్ రశ్మిక మందన్న పాన్ ఇండియా స్థాయిలో సాధిస్తున్న విజయాలు సర్ ప్రైజ్ చేస్తున్నాయి. ఈ విజయాలతో బాలీవుడ్ హీరోయిన్స్ ను మించిన క్రేజ్ సొంతం చేసుకుంటోంది రశ్మిక. ఇండియన్ బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్స్ అందుకుంటూ హీరోయిన్ గా నెంబర్ వన్ పొజిషన్ కు వెళ్లింది. ఆమె రీసెంట్ గా మూడు బిగ్గెస్ట్ హిట్స్ దక్కించుకుంది. రణ్ బీర్ కపూర్ సరసన నటించిన యానిమల్, అల్లు అర్జున్ కు జోడీగా చేసిన పుష్ప 2, వికీ కౌశల్ తో కలిసి నటించిన ఛావా ఘన విజయాలు సాధించాయి. ఈ మూడు చిత్రాలతో హ్యాట్రిక్ హిట్స్ అందుకుంది రశ్మిక మందన్న. ముగ్గురు స్టార్ హీరోలతో మూడు బ్లాక్ బస్టర్స్ ఇచ్చిన రశ్మికకు సోషల్ మీడియాలో అప్రిషియేషన్స్ దక్కుతున్నాయి. ఈ సక్సెస్ లు కొనసాగిస్తూ ప్రస్తుతం తన క్రేజీ లైనప్ కంటిన్యూ చేస్తోంది రశ్మిక. సల్మాన్ ఖాన్ సరసన సికిందర్, నాగార్జున, ధనుష్ హీరోలుగా దర్శకుడు శేఖర్ కమ్ముల రూపొందిస్తున్న కుబేర సినిమాలతో తో పాటు ది గర్ల్ ఫ్రెండ్ మూవీ లో నటిస్తోంది.

## అభినయంతోనూ ఆకట్టుకుంది

టాలీవుడ్ ను కొత్త అందాలు పలకరిస్తున్నాయి. అలా టాలీవుడ్‌కు పరిచయమైన భామే ప్రీతి ముకుందన్. ఈ చిన్నది ఇటీవలే టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలో నటిస్తుంది. ఇప్పుడు కన్నప్ప సినిమాతో మరోసారి ప్రేక్షకులను కవ్వించనుంది ప్రీతి ముకుందన్మంచు విష్ణు హీరోగా నటిస్తున్న కన్నప్ప సినిమా పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రానుంది. మొన్నామధ్య కన్నప్ప సినిమాలో నెమలి పాత్రలో ప్రీతి ముకుందన్ నటిస్తుందని అనౌన్స్ చేస్తూ ఓ అందమైన పోస్టర్ వదిలారు. ప్రీతి ముకుందన్ టీవీ షోలో నృత్య ప్రదర్శనలలో తన కెరీర్ ను ప్రారంభించింది. ప్రీతి ముకుందన్ మొదటి మ్యూజిక్ ఆల్బమ్ 'ముత్తు ము2' యూట్యూబ్ లో 4.2 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి పేరొందినది. ఆతర్వాత ఈ చిన్నదానికి సినిమా ఆఫర్స్ వచ్చాయి. శ్రీవిష్ణు సరసన 'ఓం భీమ్ బుష్' సినిమాతో హీరోయిన్ గా మారింది.'ఓం భీమ్ బుష్' చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమాలో ప్రీతి ముకుందన్ అందంతో పాటు అభినయంతోనూ ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు కన్నప్ప సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. సోషల్ మీడియాలో అందాల ఆరబోతతో కుర్రాళ్లకు నిద్రపట్టకుండా చేస్తుంది ఈ చిన్నది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోలు చుస్తే నోరెళ్లబెట్టాల్సిందే.. ఈ ఫొటోలకు కుర్రాళ్ళు రొమాంటిక్ కామెంట్స్ చేస్తున్నారు.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756